

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 224 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, నవంబర్, 17, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## రాజన్న ఆలయానికి..
# సీఎం రేవంత్

- జిల్లా సమగ్ర అభివృద్దే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రాష్ట్ర అధికారులతో కలిసి సీఎం పర్యటన ఏర్పాటును పరిశీలించిన ఆది శ్రీనివాస్
- నూలు డిపో ఏర్పాటు నేతన్నల చిరకాల కోరిక..
- సీఎం రాకతో నెరవేరనున్న నేతన్నల 30ఏండ్ల కల
- సీఎం పర్యటన సందర్భంగా వేములవాడలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- సీఎంతో పాటు మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు
- రాజన్న భక్తులకు సులువుగా శీఘ్రమైన దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: ఆది శ్రీనివాస్

**వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 16:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో గుడి చెరువు ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలన చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ, జౌళి శాఖ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్, టూరిజం శాఖ ఎండి హనుమంతు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్.హెలిపాడ్,సభ ప్రాంగణం,పార్కింగ్ ఏర్పాట్లును పరిశీలించారు. రాన్న క్షేత్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర అభివృద్దే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన. సీఎంతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులు రానున్నారు. నూలు డిపోఏర్పాటు నేతన్నల చిరకాల కోరిక.. సీఎం రాకతో నేతన్నల 30ఏండ్ల కల నెరవేరనుంది. శృంగేరి పీఠం వారి ఆదేశాల మేరకు బ్రాహ్మణుత్తమములచే రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నాం. రాజన్న భక్తులకు సులువుగా శీఘ్రమైన దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం ఆనాడు పి.సి.సి అధ్యక్షుడి హోదాలో వచ్చిన రేవంత్ రెడ్డి నేడు సీఎం హోదాలో ఆలయానికి వచ్చి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని స్వామివారిని వేడుకుంటారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల ప్రకటించిన బడ్జెట్లో రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 50 కోట్లు కేటాయించడం జరిగింది..సీఎం పర్యటనలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, యారన్ డిపోతో పాటు రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారు.



సీఎం పర్యటనతో ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్న ప్రాజెక్టు పనులతో పాటు శ్రీపాద ప్రాజెక్టు పనులకు అడుగులు పడనున్నాయి.సీఎం పర్యటనకు సంబంధించి సభ వేదిక, హెలిప్యాడ్ వంటి ఏర్పాట్లను పరిశీలించాం. పర్యటనకు సంబంధించి అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సీఎం పర్యటనకు సంబంధించి మినిట్ టూమినిట్ షెడ్యూల్ తయారవు తుంది ఈనెల20వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు రాజన్న ఆలయ గుడిచెరువు ప్రాంగణంలో సీఎంబహిరంగ సభ ఉంటుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగనున్న సీఎంసభకు జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజల తరలివచ్చి విజయవంతం చేయాలి.వారి వెంట దేవాదాయ శాఖస్థపతి వల్లి నాయగం, ఈవో వినోద్ రెడ్డి,ఇతర అధికారులు ఉన్నారు.



## చంద్రబాబు సోదరుడి మృతి పట్ల
# సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

- తీవ్ర అనారోగ్యంతో ఏఐజీ ఆసుపత్రిలో చేరిన రామ్మూర్తినాయుడు
- గుండెపోటుకు గురైన వైనం
- తాము చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్న ఏఐజీ ఆసుపత్రి వర్గాలు
- రామ్మూర్తినాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రేవంత్ రెడ్డి..

**హైదరాబాద్,నవంబర్,16, తెలంగాణ పత్రిక :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ఈ మధ్యాహ్నం కన్నుమూసిన సంగతి తెలిసిందే. తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గుండెపోటుకు గురయ్యారు. రామ్మూర్తినాయుడ్ని బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, ఆయన తుదిశ్వాస విడిచారని ఏఐజీ వర్గాలు ప్రకటన విడుదల చేశాయి. రామ్మూర్తినాయుడి మృతిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి మృతి దిగ్భ్రాంతికరం అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగా లని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

## మెడికల్ కాలేజీలో
# భారీ అగ్నిప్రమాదం...
## 10 మంది నవజాత శిశువులు మృతి

### యూపీలోని మహారాణ మెడికల్ కాలేజీలో ఘటన



ఝాన్సీ,నవంబర్16: బిజెపి పాలనలోని ఉత్తరప్రదేశ్లోని మరోఘోరం చోటుచేసుకుంది. రాష్ట్రంలోని ఝాన్సీ పట్టణంలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీలో శుక్రవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించి పది మంది నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రిలోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లోని (ఎస్ఎన్సీయూ) వార్డులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు చెలరేగిన వార్డులో 47 మంది నవజా త శిశువులు ఉన్నారు. ఘటన జరిగిన వెంటనే 31 మంది నవజాత శిశువులను సురక్షితంగా తరలించినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిశువుల మృతితో ఆస్పత్రి ఆవరణలో హృదయవిదారక వాతావరణం నెలకొంది. తమ బిడ్డలు సురక్షితంగా ఉన్నారా.. లేదా అని తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని అధికారులు భావిస్తున్నారు. మిగిలిన రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఉత్తరప్రదేశ్లోని ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజ్ హాస్పిటల్లో నవజాత శిశువుల మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# అభివృద్ధికే ప్రాధాన్యం
## ఉగ్రవాదాన్ని కఠినంగా అణచివేశాం

### దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థాయికి చేర్చడమే లక్ష్యం: ప్రధాని మోదీ
### విదేశీ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,నవంబర్ 16:** తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పాలసీలు తీసుకొచ్చాయని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని పేర్కొన్నారు. ఓమీడియా సంస్థలీడర్షిప్ సమ్మిట్ సందర్భంగా శనివారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లీడర్ షిప్సమ్మిట్లో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోదీ చూశారు. అనంతరం మాట్లాడుతూ.. 'ఈరోజునేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు.ప్రజలు సురక్షితంగాలేరని భావించారు.కానీ,కాలం మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు వారి సొంతగడ్డపైనేఅభద్రతా భావంతో ఉంటున్నారు. భయంభయంగా బ తుకుతున్నారు. ఇక,వారుమనల్ని భయపెట్టలేరు అనిమోదీ అన్నారు. ప్రజలకోసం,ప్రజలఅభివృద్ధి కోసం తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు వెళ్తోందని మోదీ అన్నారు. తాము ప్రజాప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని,దేశాన్ని సుసంపన్నమైన,అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. భారతీయులు తమనమ్మకాన్ని తమపై ఉంచారని, ఆనమ్మ కాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరు స్తున్నామని అన్నారు.



## గ్రూప్ 3 పరీక్షలకు
# సర్వం సిద్ధం..
### నేటినుంచి రెండు రోజుల పాటు ఎగ్జామ్స్

**హైదరాబాద్,నవంబర్,16, తెలంగాణ పత్రిక :** తెలంగాణ గ్రూప్-3 ఎగ్జామ్స్కు ప్రభుత్వం అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వ శాఖల్లోని పలు ఉద్యోగాల భర్తీకి నిర్వహించే గ్రూప్-3 పరీక్షలు ఆది, సోమవారాల్లో జరగనున్నాయి. మొత్తం 1388 పోస్ట్ లకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు.. ఈ పరీక్షలో సాధించిన మార్కులు ఆధారంగాఉద్యోగం లభించనుంది.. ఈపోస్ట్ లకు ఎటువంటి ఇంటర్వ్యూలు ఉండవు.. కాగా, తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5.36 లక్షమంది అభ్యర్థుల కోసం మొత్తం 1,401 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతను జిల్లా కలెక్టర్లు.. ఎస్పీలకు ప్రభుత్వం అప్పగిం చింది.

## ఛత్తీస్గఢ్ లో హెూరా హెూరీ...
# ఎన్కౌంటర్..
## ఐదుగురు నక్సల్స్ కాల్చివేత..!



రాయపూర్,నవంబర్ 16: ఛత్తీస్గఢ్లోని బస్తర్లో భారీ ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. కాంకెర్- నారాయణపూర్ సరిహద్దునున్న అబూజమర్హ్ అడవుల్లో నక్సల్స్కు, భద్రతా బలగాలకు మధ్య శనివారం ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో ఐదుగురు నక్సల్స్ను బలగాలు మట్టుబెట్టాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది కూడా గాయపడ్డారు. శుక్రవారం రాత్రి నుంచి బలగాల గాలింపు చర్యలు జరుపుతుండగా ఉదయం ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. నక్సల్స్కు గట్టిపట్టున్న దట్టమైన అటవీ ప్రాంతాల్లో సంయుక్త భద్రతా బలగాలు గాలింపు జరుపుతుండగా ఈ ఎన్కౌంటర్ చోటుచేసుకున్నట్టు ఛత్తీస్గఢ్ పోలీసులు తెలిపారు. ఇది చాలా కీలకమైన ఆపరేషన్ అని, కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గాయపడిన జవాన్లను వైద్యచికిత్స కోసం హెలికాప్టర్లో తరలించామని, ప్రస్తుతం వారి పరిస్థితి నిలకబడగా ఉందని చెప్పారు. కాగా,ఈవారం మొదట్లో భద్రతా బలగాలు కీలకమైన ఆపరేషన్ జరిపారు.

## బీఆర్ఎస్కు
# నూకలు చెల్లాయి..
### మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,నవంబర్,16, తెలంగాణ పత్రిక :** తెలంగాణలో బీఆర్ఎస్కు నూకలు చెల్లాయని అందువల్లే ఆ పార్టీ నే తలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధికి ఏడాది కాంగ్రెస్ పాలనలోని అభివృద్ధిపై మేం చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. రెండు దఫాలుగా నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ తెలంగాణ ప్రజ లను మోసగించారన్నారు. శనివారం హనుమకొండలో పర్యటించారు. 19న వరంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన విజయోత్సవ సభ నేపథ్యంలో సభపై సమన్వయ సమావేశం నిర్వహించగా ఈ మీటింగ్ కు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పీసీసీ చీఫ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫర్మార్మెన్స్ జీరో అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకే పాలన సాగు తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో 50వేల ఉద్యోగాలు మాత్రమే ఇస్తే మేము అధికారం లోకి వచ్చిన 10 నెలల్లోనే 50వేలఉద్యోగాలు ఇవ్వగలిగానమని మరో 8 వేల ఉద్యోగా లు ఇ వ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల లో బీఆర్ఎస్ చేసిన దానికంటేఈఏడాది కాంగ్రెస్ పాలనలో రైతులకు రుణమాఫీ చేసి చూపించా మన్నారు.

# సమాజానికి ఒక దిక్సూచి పాత్రికేయ రంగం..

### సమాజం బాగు కోసమే వారి జీవితం.. పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గంభీరావుపేట ఎస్సై జె శివకుమార్..

**.గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16.**.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎస్సై జై శివకుమార్ పత్రికా దినోత్సవ సందర్భంగా పాత్రికేయులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఎనుకట బతుక లేని వాడు బడిపంతులు అనే వారు..ఈ సామెత నేడు విలేఖరులకు అచ్చంగా సరిపోతుంది.. తులసి వనంలో గంజాయి మొక్కలు అక్కడక్కడ ఉండటం సహజమే..కానీ ఎక్కువమంది సమాజ హితం కోసమే..పనిచేస్తున్నారు.స్వంత కుటుంబం కన్నా..సమాజం కోసమే..ఎక్కువ జీవితాన్ని..కేటాయిస్తున్నారు...పత్రికా సంపాదకులకు,పాత్రికేయ మిత్రులకు జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు... అసువులు బాసిన సంపాదకులకు,విలేఖరులకు నివాళులర్పి%శీ%స్తున్నాను... భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 16 వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబరు 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేసారు, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబరు 16వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.ప్రభుత్వానికి ఉండే మూడు అంగాల (లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ) తో పాటు ప్రజాస్వామ్యవ్యవస్థ ఆరోగ్యానికి అత్యావశ్యకమైనది పత్రికాస్వేచ్ఛ. అందుకే దాన్ని నాల్గవ అంగంగా, నాలుగవ స్తంభంగా పేర్కొన్నారు. ఫోర్త్ ఎస్టేట్ అంటే పత్రికలులేదా ప్రసార మాధ్యమాలు. 1729-1797 సంవత్సరాల మధ్య జీవించిన ఆంగ్లోఐరిష్ పొలిటికల్ థియరి ఎడ్మండ్ బ్రూక్ మొదటిసారిగా పత్రికలను ఉద్దేశించి పౌరుష పదజాలంతో శక్తి అన్న పదాన్ని ప్రయోగించాడు. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించడంలోనూ, మలచడంలోనూ మీడియా నిర్వహించే పాత్ర కీలకమైంది. మీడియా శక్తిమంతమైందనడానికి దాని మీద జరిగే దాడులే నిదర్శనం. రాజకీయాలలోనూ, పరిపాలనలోనూ స్వచ్ఛత విలసిల్లడానికీ, పరుగెత్తేకాలంతో సమాంతరంగా ప్రజల ముంగిటికి వార్తలు అందించే విలేకరులు ప్రతీ దినం ఎన్నో దాడులను, బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. కొందరు జైళ్ల పాలవుతున్నారు, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంకొందరి వివరాలు తెల్యకుండా




పోతున్నాయి....సమాజానికి ఒక దిక్కుసూచి పాత్రికేయ రంగం.. సమాజ పునరిన్నర్మాణం లక్ష్యంగా ముందుకు వెళ్ళాలి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో తెలంగాణ పాత్రికేయుల కృషి. సంకల్పం మరవలేము అంటూ పత్రికా దినోత్సవ సందర్భంగా గుర్తు చేస్తూ పత్రికా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**వెంకటాపురం( తెలంగాణ పత్రిక) నవంబర్ 16** ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వచ్చినవారు వెంకటాపురం మండలం సురవీడు కాలనీ గ్రామానికి చెందిన రాజేష్ కు 60,000 రూపాయల చెక్కును వెంకటాపురం మండల కాంగ్రెస్ నాయకులు చిడెం మోహన్ రావు మండల అధ్యక్షులు,సయ్యద్ హుస్సేన్ మాజీ జెడ్పిటిసి పాయం రమణ ,మాజీ ఎంపీటీసీ రవి, గుండమల్ల కిరణ్ ,రమేష్, యలం సాయి కుక్క శీను, అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి..

### రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,

**నవంబర్ 16,(తెలంగాణ పత్రిక)** 38వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ క్యోరుజి మరియు 13వ పూమ్సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024 పోటీలను ప్రారంభించినహా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివ సేన రెడ్డి. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్‌హా గంగాధర్ రెడ్డి.శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలోహా తెలంగాణ తైక్వాండో అసోసియేషన్‌హా అధ్యక్షులు సతీష్ గౌడ్, మరియు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,ఆధ్వర్యంలో ఈనెల 16 నుండిహా 17వ తేదీ వరకు నిర్వహించనున్నహా 38వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ క్యోరుజి మరియు 13వ పూమ్సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాహా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివ సేన రెడ్డి. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగాహా మాట్లాడుతూ తైక్వాండో, కరాటే, కుంఫు,లాంటి క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని, అలాగే స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంచుతాయని అన్నారు.ముఖ్యంగా ఆడ పిల్లల తలిదండ్రులు ఇలాంటి క్రీడలు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు.పాల్గొన్న క్రీడాకారులను




ప్రోత్సహిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు..

## మండల పూజలో మూడవ రోజు మహా అన్నదానం కార్యక్రమం



**నర్సంపేట నవంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** నర్సంపేట పట్టణం యందు శనివారం16 నవంబర్ 2024 శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా నిర్వహణలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం మహా అన్నదానంలో దాతలుగా వచ్చిన భక్తులు ఓదెల సాంబయ్య సుభద్ర సందీప్, చెరుకూరి రాజమౌళి సునీత లక్ష్మీప్రసాద్, భైరి విఠల్ వసంత ప్రసన్నకుమార్ తేజస్విని ప్రశాంత్, గోడిశాల బిక్షపతి సరోజన కిరణ్ కుమార్ స్వాతి లు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో



జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహానదం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా,మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ శ్రీరాముల శంకరయ్య దొడ్డ వేణు మల్యాల రాజు తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము శ్రీధర్, మద్రి రాజు మాలదార స్వాములు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## జల సంరక్షణపై సాత్విక బుస్సా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలి

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్ 16(తెలంగాణ దినపత్రిక)** నర్సాపూర్, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ బాయ్స్-1, నర్సాపూర్‌లో బి.టెక్ . రెండవ సంవత్సరం విద్యార్థిని మరియు తన యూనిట్ ట్రెజరర్ అయిన సాత్విక బుస్సా జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.జల సంరక్షణపై జరుగుతున్న తన సర్వే మరియు అవగాహన సెషన్‌లలో భాగంగా, సాత్విక విద్యార్థులకు నీటి వనరుల పరిరక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు, ముఖ్యంగా తెలంగాణ క్రమంలో. ఈ కార్యక్రమంలో నీటిని సంరక్షించడానికి అనుసరించవలసిన పద్ధతులు, సమర్థవంతమైన మార్గాలు, అలాగే పర్యావరణం పరిరక్షణలో యువత పాత్రపై ప్రత్యేక దృష్టి సారించారు.కార్యక్రమం సందర్భంగా, ఈ ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన జల సమస్యలు, రోజువారీ జీవనంలో నీటిని ఆదా చేసే అలవాట్లు పాటించాల్సిన అవసరం గురించి విద్యార్థులను అవగాహన కల్పించారు. ఆమె యొక్క సమగ్ర సమాచారంతో కూడిన సమీక్ష మరియు ఆకర్షణీయమైన ప్రదర్శన విద్యార్థులను ఉ



త్సాహపరిచింది. జల సంరక్షణకు సంబంధించిన చర్చకు విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం తీసుకువచ్చారు.సంస్థ యాజమాన్యం సాత్విక చేసిన కృషిని అభినందించింది, యువతలో పర్యావరణంపై బాధ్యత మరియు అవగాహన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం అని పేర్కొంది.మొత్తం మీద, ఈ అవగాహన కార్యక్రమం జల సంరక్షణ అవసరంపై స్ఫూర్తిదాయకంగా నిలిచింది. సమాజంలో జల సంరక్షణ చర్యలను తీసుకోవడంలో విద్యార్థులను ప్రేరేపించింది.

## హమాలీ వర్కర్స్ యూనియన్ ఏరియా కమిటీ జనరల్ బాడీ సమావేశం

### -ముఖ్యఅతిథిగా(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం

**నర్సంపేట నవంబర్ 16( తెలంగాణ పత్రిక** ప్రతినిధి)నల్లబెల్లి మండలంలోని శనిగరం ఏరియా మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏరియా కమిటీ జనరల్ బాడీ నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతున్న.. (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం,కేంద్రంలోని బిజెపి సర్కార్ అనేక సంవత్సరములుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడులను తీసుకువచ్చినది. దీని ఫలితంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులు హరించబడతాయి. దీనితో బిజెపి సర్కార్ బహుళ జాతి కంపెనీలతో మిలాకతు ఐ దేశంలోని కార్మికుల శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికి కార్మిక చట్టాల సవరణకు పూనుకున్నది. అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కోట్లాదిమంది కార్మికుల శ్రమను దోచుకొనుటకు ఉపయోగపడుతుంది. వారికి కనీస వేతనాలు అందక, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగకపోవడంతో నిత్యం పేదరికంతో, దారిద్రంతో వారి కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయి. ఆ కార్మికులకు, వారి పిల్లలకు కనీస విద్య, వైద్యం పాలకులు



అందించలేకపోతున్నారు. కార్మికుల కోసం నియమించబడిన కార్మిక శాఖ ఈరోజు నామమాత్రముగా ఉంటున్నది. కార్మికుల హక్కులను కాపాడే విధముగా లేదు. కావున కార్మిక వర్గం ఇప్పటికైనా సంఘటితంగా, ఐక్యంగా నిలబడి కేంద్ర ప్రభుత్వం, బిజెపి సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు రద్దు అయ్యే వరకు పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈర్ల రాజు. మానగాని ప్రశాంత్, కోమండ్ల రమేష్, వైనాల రవి, జన్ను రవి, రమేష్ , మధుకర్, లింగన్న, బద్రు, పిట్టల దేవేందర్, తాళ్లపల్లి రవి, రాజు బిక్షపతి,అనిల్, రాజన్న, ఐలమ్మ ఉపేంద్ర మంజుల తదితరులు పాల్గొన్నారు.

## తాలు,తరుగు పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టద్దు

### - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
### రైతులను ఇబ్బందులను పెడితే సహించేది లేదు
### పంట పూర్తిగా పండిన తర్వాతనే వరి కోతలు
### చేయాలికొనుగోలు కేంద్రాలను అధికారులు
### ఎప్పటికప్పుడు పరిశీలించాలి

**నర్సంపేట నవంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై అధికారులు మిల్లర్లతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్షసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ... రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో అధికారులు పర్యవేక్షణ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని మిల్లర్లు, ఐకెపి సెంటర్లు రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సందర్భంలో మిల్లర్లకు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.

## పద్మశాలీల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం

### రాష్ట్ర కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 16, (తెలంగాణ పత్రిక)** పద్మశాలీల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన ముదిగొండ శ్రీనివాస్ అన్నారు.శనివారం సిద్దిపేట జిల్లాలోని ప్రజ్ఞాపూర్ లోని కళ్యాణి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్ అధ్యక్షతన వహించి మాట్లాడుతూ పద్మశాలీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని అన్నారు.

పద్మశాలీల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సిద్దిపేటకు చెందిన జోగి బిక్షపతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర



కార్యదర్శిలుగా ముదిగొండ శ్రీనివాస్, చేర్యాల మల్లికార్జున్, దుబ్బాక నుండి గాజుల తిరుపతిని నియమించి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ముదిగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో వార్డ్ మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసిలుగా పద్మశాలీలను అన్ని రాజకీయ పార్టీల నుంచి బరిలో దించి విజయాలు సాధించే విధంగా శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. వారి గెలుపుకు రాష్ట్ర పద్మశాలి సంఘం చేయూత అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించి టేస్కో చైర్మన్ నియమించాలని అన్నారు.

## గుడికందుల ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ డ్రెస్సు, ఐడి కార్డుల పంపిణీ

**తొగుట, నవంబర్ 16, (తెలంగాణ పత్రిక)**:తొగుట మండలం గుడికందుల ఉన్నత పాఠశాలలో శనివారం రోజున విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు ఐడి కార్డులను ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు అందజేశారు. వీఎంఆర్ ట్రస్ట్ అధినేత పిఆర్టియు బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి సౌజన్యంతో 116 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఐడి కార్డులను, 25 స్పోర్ట్స్ డ్రెస్సులను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గతం లో ఇచ్చిన హామీని మహేందర్‌రెడ్డి నిలబెట్టుకోవడం పట్ల ఉపాధ్యాయులు సోమగారి నాగిరెడ్డి, పాతిరెడ్డి హనుమారెడ్డి, పరపాటకం అంజిరెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ డ్రెస్సులు మరియు ఐడి కార్డుల పంపిణీ పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ




కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుమాధవ్, కనక రాములు, బిక్షపతి, రవీందర్ రెడ్డి, శివయ్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**వేములవాడ నవంబర్ 16 తెలంగాణ దినపత్రిక** వేములవాడలో ఈ నెల 20న సిఎం రేవంత్ రెడ్డి సందర్శించనున్న సందర్భంగా వేములవాడ పట్టణంలో గుడి చెరువు ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి పరిశిలించారు..



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

## నిప్పుల కొలిమిగా పశ్చిమాసియా...

హమాస్ దాడిని ఒకసాకుగా చూపించి ఇజ్రాయిల్ గాజాపై మానవ మారణహోమం ప్రారంభించింది. హమాస్‌ను నిర్మూలించేందుకే తాను గాజాపై దాడి చేస్తున్నానని చెప్పింది. ఆ లక్ష్యం సాధించడం అటుంచి ఇజ్రాయిల్ ఈ రోజుకు వచ్చేసరికి మొత్తం పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చింది. లెబనాన్, ఇరాన్, సిరియా, ఎమెన్, ఇరాక్‌లపై దాడికి ఒడిగడుతున్నది. ఇజ్రాయిల్ దురాక్రమణలో భాగంగా వేసే ప్రతి అడుగునూ బలపరుస్తూ అమెరికా గట్టిగా వత్తాసుదారుగా నిలిచింది. గత పక్షం రోజులలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న సైనిక దాడులు యుద్ధం స్వభావాన్నే మార్చేశాయి. ఒక పథకం ప్రకారం మొదలుపెట్టిన దాడిలో అది దక్షిణ లెబనాన్‌పై ముమ్మర వైమానిక దాడులకు దిగింది. పేజర్లు ఇతర సమాచార సాధనాలను ఉపయోగించి హిజ్బుల్లా నాయకుల హత్యలకు పాల్పడింది. సంస్థ కేంద్రంలో వున్న హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి హసన్ నస్రుల్లాను ఒక బంకర్ విధ్వంసక బాంబర్‌తో హత్య చేయడంతో యుద్ధం మరింత తీవ్రమైంది. దక్షిణ లెబనాన్‌పై ఒక పరిమిత స్థానిక లక్ష్య నిర్దేశిత భూతల యుద్ధం ప్రారంభిస్తున్నట్టు ఇజ్రాయిల్ అక్టోబర్ ఒకటిన ప్రకటించింది. అయితే వాస్తవంలో అది పూర్తి స్థాయి భూతల యుద్ధం కోసం లెబనాన్ సరిహద్దులలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో ఒక దుష్ట రాజ్యం. అన్ని అంతర్జాతీయ చట్టాలనూ, ఒప్పందాలనూ ఉల్లంఘించి అది దేశ దేశాలలో పథకం ప్రకారం హత్యలు, దాడులు సాగిస్తున్నది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఇరానియన్ భూభాగంపై వైమానిక దాడులకు పాల్పడ్డం ద్వారా హమాస్ ప్రధాన ప్రతినిధి ఇస్మాయిల్ హనియే ప్రాణాలు తీసింది. నూతనంగా ఎన్నికైన ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు వెళ్లిన హనియేను బలిగొన్న తర్వాత అది బీరుట్‌ను లక్ష్యంగా చేసుకుని నస్రుల్లాను హతమార్చింది. నస్రుల్లా హత్య తర్వాత హిజ్బుల్లా దాడావ్ తుడిచి పెట్టుకు పోయినట్లేనని ఇజ్రాయిల్ ప్రకటించింది. అలాంటి దారుణమైన హూంకరింపులు వాస్తవానికి చాలా దూరంగా వుంటాయి. 1992లో ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు, రెండవ కార్యదర్శి అబ్బాస్ అల్ ముసావీని హత్య చేసినట్లు ప్రకటించింది. ఆ స్థానంలో నస్రుల్లా వచ్చాడు. తను రెండు సార్లు ఇజ్రాయిల్ సైన్యం దురాక్రమణను ప్రతిఘటించాడు. హిజ్బుల్లా చేతుల్లో రెండుసార్లు పరాజయం పాలైన తర్వాత 2006లో ఇజ్రాయిల్ తను అనుకున్న లక్ష్యం సాధించలేక పోయినట్టు అంగీకరించాల్సి వచ్చింది. ఇదివరకటి తన దుస్సాహసాలకు ఏ గతి పట్టిందో ఇజ్రాయిల్ మరచి పోయినట్టు కనిపిస్తుంది. పశ్చిమాసియాలో అమెరికాకు బలమైన స్థావరంగా వున్న ఇజ్రాయిల్ అమెరికా భాషనే మాట్లాడుతున్నది. 'ఉద్రిక్తం నుంచి ఉపశమనం' అంటూ అది తన సైనిక వ్యూహాన్ని ప్రకటించింది. ఇదో లోపభూయిష్టమైన అవగాహన, విఫల వ్యూహం. ఉధృత సైనిక దాడితో శత్రువు లొంగిపోవలసి వస్తుందనేది ఈ వ్యూహంలో వుండే ఆలోచన. అయితే ఈ వ్యూహం ప్రకారమే విజయాలు దక్కుతాయనే గ్యారంటీ ఏమీ లేదని చెప్పడానికి చరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా లిబియాలలో అమెరికా దారుణంగా ఓడిపోవడం చూశాం, ఇప్పుడూ ఇజ్రాయిల్‌కు అదే గతి పట్టబోతున్నది. హిజ్బుల్లా దళాలు తమ దాడులతో నిస్సహాయ స్థితిలో పడిపోయాయని, కనుక ఇరాన్ కూడా ఆ ప్రభావానికి గురై బలహీనంగా మారిందని యుద్ధోన్మాద ఇజ్రాయిల్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై సైనిక దాడులు జరిగినా, ఆ దేశ అణు కేంద్రాలనూ లక్ష్యంగా చేసుకోవాలనీ చెబుతున్నారు. ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు తీసుకురావడం గురించీ, పశ్చిమాసియా రాజకీయ ముఖచిత్రం మార్పు గురించీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతున్నారు. ఈ విశృంఖల భావాలతో రెచ్చిపోయిన ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో తన ఆధిపత్యం నెలకొల్పుకోవాలని నిర్లక్ష్యపూరితంగా ప్రయత్నిస్తోంది. అది అమెరికా ప్రయోజనాలకూ ఉపయోగకరమవుతుంది. ఇజ్రాయిల్‌ను నిలవరించడానికి తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఇరాన్ ఇప్పుడు ఆ దేశంపై 180కి పైగా మిసైళ్లను ప్రయోగించింది. తమ గగనతలంపై ఇజ్రాయిల్ దాడి చేశాక ఇరాన్ ప్రతీకార దాడి చేయడం ఇది రెండోసారి. అమెరికా నుంచి, దాని మిత్ర దేశమైన బ్రిటన్ వంటి దేశాల నుంచి తిరుగులేని మద్దతు వల్లనే ఈ ప్రాంతంలో ఇజ్రాయిల్‌కు ధైర్యం వస్తున్నది. ఈ సంఘర్షణ ప్రతి దశలోనూ అమెరికా నుంచి ఇజ్రాయిల్‌కు మద్దతు లభిస్తూనే వుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మరే దేశానికీ ఇవ్వనంతగా 12,400 కోట్ల డాలర్ల సహాయం అందించింది. 2016 నుంచి చూస్తే దశాబ్ది సహాయం పథకంలో భాగంగా ఇజ్రాయిల్‌కు ఏటా మొత్తం 3800 కోట్ల డాలర్ల సహాయం అందుకున్నది. గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిన రోజున అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరింత సైనిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. పేలుడు పదార్థాలు, విధ్వంసక పరికరాలు అందించి ఇజ్రాయిల్ ఉక్కు చట్రాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇజ్రాయిల్ రక్షణ బలగాలు మానవ హక్కుల హననానికి పాల్పడుతున్నారని వస్తున్న నివేదికలను బొత్తిగా పెడచెవిన పెట్టి అమెరికా ఆగస్టులో ఇజ్రాయిల్‌కు తమ దేశ సైనిక పరికరాలను, ఆయుధాలను కొనుగోలు చేయడం కోసం 3500 కోట్ల డాలర్ల అదనపు సహాయం పంపించింది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఆయుధ పాటవం పెంపు కోసం 1400 కోట్ల డాలర్ల సాయం లభించింది. వీటన్నిటినీ మించి అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతుగాయుద్ధ విమానాలు, క్షిపణి విధ్వంసక ఆయుధాలు తరలించింది. ఇరాన్ మిసైళ్లను తిప్పికొట్టడంలో తమ సైన్యం కీలకమైన వ్యూహాత్మక పాత్ర పోషించిందని అమెరికా ప్రకటించింది. బ్రిటన్ కూడా అలాంటి ప్రకటనే చేసింది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఇన్ని విధాల ఆర్థిక, ఆయుధ సహాయం అందిస్తుంటే కాల్పుల విరమణకూ యుద్ధ ప్రజ్వలన చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నాని మాట్లాడటం కేవలం కంటి తుడుపు, పసలేని పల్లవి మాత్రమే. పాలస్తీనాతో సంఘీభావం అనే విధానం నుంచి వైదొలగిన భారత ప్రభుత్వం అమెరికాకు, ఇజ్రాయిల్‌కు కూడా వ్యూహాత్మక భాగస్వామిగా వుంది. 12 నెలల్లో అన్ని ఆక్రమిత ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయిల్‌ను ఆదేశిస్తూ ఐక్యరాజ్యసమితి ముందుకొచ్చిన తీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా వుండిపోయింది.

# దొంగల చేతికి తాళాలు ఇవ్వద్దు...?

### మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య

**కేసముద్రం (ప్రతినిధి, నవంబర్ 16( తెలంగాణ పత్రిక)**ఇంటి నుండి బయటకి వెళ్లేటప్పుడు కానీ ఊర్ల ప్రయాణం చేసేటప్పుడు తాళం చేతులు వెంట తీసుకువెళ్లాలని,ఇంటి దగ్గరే తాళం చెవిలు ఉంచడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు.కేసముద్రం మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై మురళీధర్ తో కలిసి రూరల్ సిఐ సర్వయ్య పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువైన ఆభరణాలు,నగదు, ముఖ్యమైన పత్రాలు ఇళ్లల్లో మరియు బీరువాలో భద్రపరచి ఇంటి నుండి బయటకు వెళ్లే సందర్భంలో తాళం వేసి అట్టి తాళం చెవిని ఇంటి గుమ్మం పై కానీ దుగుట్ల గాని, కరెంట్ మీటర్ బాక్స్ లోపల గాని సబ్బు పెట్టెలలో గోడ దుగుట్లలో గాని చుట్టూ ప్రక్కల ఇంటి ఆవరణలో పెట్టరాదని,తాళం చెవిలు వెంట తీసుకుని వెళ్లాలని సూచించారు.తాళం చెవులు ఇంటి ఆవరణంలో అందుబాటులో ఉండడం వల్ల దొంగలకు ఇళ్లలోకి చొరబడి దొంగతనాలు సులభంగా చేయడం వీలవుతుందని తెలిపారు.అలాగే బీరువాలో విలువైన వస్తువులు,బంగారం, నగదు, ఉంచి అట్టి బీరువా తాళం చెవిలు మంచం పరుపు క్రింద,తల దిండ్ల క్రింద, పెట్టడం సురక్షితం కాదని అందుబాటులో ఉంచవద్దని అలా




ఉంచిన యెడల దొంగలు ఇంట్లో జొరబడితే సులభంగా విలువైన వస్తువులు దోచుకే గురి అవుతాయని తెలిపారు. అట్టి ఇంటి తాళాలు, బీరువా తాళాలు తమ వెంట తీసుకువెళ్లడం వల్ల మీ ఇంటిని చోరీకి గురికాకుండా నివారించవచ్చని అన్నారు. ఇలాంటి విధానాలు పాటించడం వల్ల మీ ఇంటికి భద్రత ఇచ్చినవాళ్లు అవుతారని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే ప్రయాణంలో ఆభరణాలు సంచులలో బ్యాగులలో ఉంచవద్దని, విలువైన వస్తువులతో ప్రయాణం చేయరాదని తెలిపారు.సుదూర ప్రాంతాలకు , యాత్రలకు వెళ్లేటప్పుడు ఇంటి చుట్టుపక్కల వారిని అప్పుడప్పుడు ఇంటి వైపు గమనించాలని చెప్పి వెళ్లాలని ఈ సందర్భంగా సీఐ సర్వయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుల లైసెన్స్ లు రద్దు

### నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే ఇక సీజ్
### ఆటో,ట్యాక్సీ డ్రైవర్లకు అవగాహన సదస్సు
### పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహనా సదస్సు
### హాజరైన ఏసీపీ,ట్రాఫిక్ సీఐ,పట్టణ సీఐ,ఆర్టీవో,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్

**రంగారెడ్డి జిల్లా (తెలంగాణ పత్రిక, నవంబర్-16):**నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు డివిజన్ ఏసీపీ రంగస్వామి.శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డివిజన్ పరిధిలో స్థానిక పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ హాల్లో ఆటో,ట్యాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్,మోటార్ వాహనాల నూతన చట్టాలపై పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏసీపీ రంగస్వామి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ. రంగస్వామి మాట్లాడుతూ,,,ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రెస్ కోడ్





ధరించాలని... వాహన కండీషన్ రోజు పరిశీలించుకోవాలని సూచించారు.పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని,అలా తీసుకువెళ్తే చట్టపరంగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు .డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లు తమ ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా నిబంధనలు పాటించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు.తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్సులు తప్పకుండా తీసుకోవాలన్నారు.రాత్రి, పగలు ప్రజలకు సేవలు అందిస్తున్న ఆటో డ్రైవర్లు అభినందనీయులన్నారు.ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను తోలి అభివృద్ధి బాటలు వేసుకోవాలన్నారు.ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు.నూతన చట్టాలపై అవగాహన ఉండాలని తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,ఆర్టీవో.వాసు, ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,ఎస్సైలు,ఇతర పోలీస్ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా తూప్రాన్ జర్నలిస్ట్ లకు ఘన సన్మానం

### జర్నలిస్ట్ లను సన్మానించిన దుర్గా మాత రియల్ ఎస్టేట్ కైలాస్ రామచంద్రం గుప్తా
### హాజరైన ప్రముఖులు బుడ్డ భాగ్యరాజ్, డాక్టర్ అఫ్సర్

**చేగుంట నవంబర్ 16: తెలంగాణ పత్రిక** తూప్రాన్ జర్నలిస్ట్ లను జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా దుర్గా మాత రియల్ ఎస్టేట్ కైలాస్ రాంచంద్రం గుప్తా, బుడ్డ భాగ్యరాజ్,డాక్టర్ అఫ్సర్, కమ్మరి రమేష్, యాదగిరి, బల్ రాంరెడ్డి ల బృందం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కైలాస్ రాంచందర్ గుప్తా మాట్లాడుతూ. తూప్రాన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి అహర్నిశలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. అనంతరం బుడ్డ భాగ్య రాజ్ మాట్లాడుతూ పత్రికా రంగం సమాజానికి అద్దంగా నిలుస్తుంది. నిష్పక్షపాతంగా, ధైర్యంగా నిజాయితీతో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల కృషి ఎనలేనిది అని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను సమన్వయంతో ప్రజలకు అందించి, సమాజం చైతన్యవంతం కావడానికి సహాయపడుతున్న పాత్రికేయులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని జర్నలిస్టులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు డాక్టర్ జానకిరామ్, బుక్క అశోక్, ఐ.రవీందర్, శివ శంకర్ గౌడ్, పెద్ది గారి నరేష్, గ్రినిబైల భాస్కర్ గౌడ్, ఎస్. సందీప్, రాజ శేఖర్, జయ్ పాల్ రాథోడ్, గౌస్ భాయ్, అఖిల్ భాయ్, భూషణం చారి, గడ్డం ప్రశాంత్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,



హరి ప్రసాద్, పూర్ణ రాజు, డి.కృష్ణ, పి.అంజనేయులు గౌడ్ , కే.వేణుగోపాల్, చందూ, కే.మోజెస్, వి.దయానంద్ గౌడ్, హర్ష వర్ధన్ గౌడ్ తదితరులను జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి సత్కరించారు.

# గ్రూప్-3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశాం

### - 37 పరీక్ష కేంద్రాలు.. 13401 మంది అభ్యర్థులు
### - నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలి- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

**సిద్దిపేట జిల్లా (ప్రతినిధి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):** ఈనెల 17, 18 తేదీలలో నిర్వహించనున్న టీజీపిఎస్సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 13401 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షకు హాజరుకానున్నారని, సిద్దిపేట పట్టణంలో మొత్తం 37 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష నిర్వహణకు 37 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 10 మంది రూట్ అధికారులు, 5 గురు ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లను నియమించామన్నారు. 17న ఆదివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందనిఅన్నారు. అదేవిధంగా 2వ పేపర్ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని అభ్యర్థులను మధ్యాహ్నం 2:00 గంటల నుండి 2:30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి



అనుమతించడం జరుగుతుందని అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. సెల్ ఫోన్లు, వాచీలు తదితర ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం కుదరదు కాబట్టి అభ్యర్థులు ఎవరు ఎలక్ట్రానిక్ వస్తువులను వెంట తీసుకురావద్దని అన్నారు.18న సోమవారం 3వ పేపర్ ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని.. అభ్యర్థులను ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు హాజరై ప్రశాంతంగా పరీక్షలను రాయాలని అన్నారు.

## కథల పోటీలలో విద్యార్థిని ప్రణతి ప్రతిభ..



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16..**తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి కథల పోటీలలో గంభీరావుపేట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రణీత కు ప్రథమ స్థానంలో బహుమతి లభించింది. ఈ విద్యార్థిని హైదరాబాద్ లో మాజీ ఐఏఎస్ అధికారి, పూర్వ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి మరియు పరిషత్ చైర్మన్ చెన్నయ్య పద్మభూషణ్ అవార్డు గ్రహీత కే వరప్రసాద్ రెడ్డిలు మెమొంటో, సర్టిఫికెట్ ప్రధానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బుస లక్ష్మణ్ ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, అశోక్, వేణు, సంతోష్, కృష్ణ హరి శివకుమార్,వేణుగోపాల్, రాజశేఖర్,బ్రహ్మాచారి, జబీనా మంజుల, జ్యోతి. తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కేకే

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 16** తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామ శాఖఅధ్యక్షులు కోల శంకర్ మాతృ మూర్తి కోల పోచవ్వ మరియు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మిట్టపల్లి రాంరెడ్డి,మల్లారెడ్డి మాతృమూర్తి మిట్టపల్లి ప్రమీల గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులైనారు శనివారం వారి కుటుంబ సభ్యులను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కెకె మహేందర్ రెడ్డి కలిసి పరామర్శించారు.
వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోనీ), వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ నర్సింగం గౌడ్,బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు,మండల నాయకులు కలకం రాజశేఖర్,
శ్రీకాంత్ గౌడ్, బైరినేని రాము,భీమవరం శ్రీనివాస్, డైరెక్టర్లు కళ్లపల్లి తిరుపతిరెడ్డి, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ళ రాములు, ఆనంద్ గ్రామ శాఖ అధ్యక్షుడు చందు, లక్ష్మీపతి గౌడ్ ప్రశాంత్,మధు, అల్లం సాయి గంభీరావుపేట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





### ఆరోబిందో కాన్వెంట్ స్కూల్ ఆధ్వర్యంలో
### నేరెళ్ల సాంబ శివ ఆలయం లో ప్రత్యేక పూజలు



ధర్మపురి 16ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో స్వయంభూగా వెలసినశ్రీ సాంబశివ ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్కూల్ విద్యార్థులు మరియు స్కూల్ యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సాంబశివాలయ చైర్మన్ కాసారపు రాజాగౌడ్ గారితో ఆలయం పరిసరాల్లో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అరబిందో స్కూల్ అధినేత జాజాల రవీందర్ హెడ్ మాస్టర్ పురం శెట్టి హరీష్ మరియు టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

## నిర్మాణ పరంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేద్దాం.ఎం ఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)**అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా, సంగెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షతగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల రమేష్ మాదిగ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎం ఎస్ పి జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న మున్నూరు కాపు, ఎమ్మార్పీఎస్ జాతీయ పొల్యూట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ " సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ ను నిలబెడతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టిచర్ పోస్టుల్లో 80% పైగా మాలలకే చెందాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెడుతున్నాడని అన్నారు. తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదు అని ప్రశ్నించారు. కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి. అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 21 న లక్షలాది మందితో హైదరాబాద్ లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. అట్టి కార్య క్రమాన్ని జయప్రదం చేయడానికి నాయకులు కార్యకర్తలు శ్రమించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ నీ ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా దామెర కిషోర్ మాదిగ ఉపాధ్యక్షులు గా కలకోట్ల యాకాంబ్రం మాదిగ, బాష్పాక రాములు మాదిగ, కట్ల అశోక్ మాదిగ, పరికి ఏశోబు మాదిగ, ప్రధాన కార్యదర్శి గా కోడూరి రాజు మాదిగ కార్యదర్శి గా




సధిరం అశోక్ మాదిగ, బర్ల మహేష్ మాదిగప్రచార కార్య దర్శి గా కొలకనూరి రవీందర్ మాదిగ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో…సంగెం గ్రామ సర్పంచ్ గుండేటి బాబు, మెట్టుపల్లి ఏలియా, సదిరం రవి మాదిగ,ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు బో నారాయణ జాంభవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిర్ర సునీల్ మాదిగ,పరికీ విజయ్ మాదిగ ,యువసేన జిల్లా నాయకులు బాష్పాక కృష్ణ ప్రసాద్ మరియు వేల్పుల సూరయ్య, చాతల్ల మురళి,పరికి యాకయ్య, ఇటికాల రాం నారాయణ కలోకోట్ల కార్తీక్, పరీకి స్వామి, పరికి ప్రభాకర్, దామెర నవీన్, దామెర మనోహర్, చిన్న పెల్లి రాజు, చింత చింటూ, చిర్ర ప్రశాంత్, పరికి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**దుబ్బాక ప్రతినిధి, నవంబర్16(తెలంగాణ పత్రిక):**అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని అక్బర్ పేట గ్రామంలో కుల గణన సర్వేలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలు అందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఏన్యూమరేటర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

## సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్

**మందమర్రి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):-**ఏరియాలోని క్రీడాకారులు మరింత ప్రతిభ కనబరిచి కోల్ ఇండియా, సింగరేణి స్థాయిలో ఏరియాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ ఆకాంక్షించారు. శనివారం ఏరియాలోని ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు క్రీడా పోటీల్లో బహుమతులు సాధించిన ఏరియా క్రీడాకారులను సన్మానించగా, ఆ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఏరియా జీఎం జి దేవేందర్ శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం జీఎం దేవేందర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ మాసంలో ఒడిస్సాలోని సంబల్ పూర్ లో జరిగిన కోలిండియా స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటిలో ఏరియా వర్క్ షాప్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ ఎం వెంకటేశ్వర్లు గోల్డ్ మెడల్ సాధించగా, కాసీపేట 2 గనికి చెందిన జూనియర్ అసిస్టెంట్ భాగ్యశ్రీ కాంస్య పతకం, కాసీపేట 1 గనికి చెందిన జనరల్ మజ్దూర్ మనోహర్ కాంస్య పతకం సాధించారని తెలిపారు. అదేవిధంగా ఆర్జి 1, ఆర్జీ 2



ఏరియాలలో నిర్వహించిన కంపెనీ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో మందమర్రి, బెల్లంపల్లి జట్లు విజేతలుగా నిలవగా, కొత్తగూడంలో నిర్వహించిన కంపెనీ స్థాయి కల్చరల్ కార్యక్రమంలో ఏరియాకు చెందిన ఆర్కెస్ట్రా టీం విజేతగా నిలిచి, కోలిండియాకు ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఇదే ఒరవడితో ముందు ముందు మంచి విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# "మిషనరీల వలనే విద్య వైద్యం సేవలు మిషనరీ చర్చిల మీదపన్ను కట్టమని సుప్రీంకోర్టు తీర్పు విచారకరం

## సుప్రీంకోర్టు తీర్పు పునం పరిశీలించాలి"



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 16):-**దళిత క్రైస్తవ హక్కుల పోరాట సమితి ఐక్యత ఆందోళన జాతీయ అధ్యక్షులుపేరం మల్లయ్య డిమాండ్ నవంబర్ 15 ఖమ్మం నగరం దళిత క్రైస్తవుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ పాస్టర్లు ఆదాయపు పన్ను కట్టాల్సిందే కట్టకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోండనీ సుప్రీంకోర్టు షాక్ ఇవ్వడం విచారకరం ఈ పాఠశాలల్లో సేవలు అందించే పాస్టర్లు క్రైస్తవ నన్ ల జీతాలను సేవగా పరిగణించాలని ఎలాంటి పన్నులు వసూలు చేయకూడదని చట్టం చేయాలి అయితే స్వాతంత్రం తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఈ చట్టం జోలికి పోలేదు మిగిలిన ఉద్యోగుల నుంచి ముక్కు పిండి ఆదాయపు పన్ను కట్టించుకొనే ప్రభుత్వ ఇప్పుడు చర్చిల మిషనరీల జోలికి ఏమాత్రం పోలేదు కానీ 2014 లో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం పాస్టర్లు, నన్ లు కూడా ఇతర ఉద్యోగుల మాదిరిగా ఆదాయపు పన్ను కట్టాలని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య దీంతో క్రైస్తవ చర్చీలు ఏకమైన ఫలించక పోవటంతో కోర్టులలో న్యాయపోరాటాలు మొదలుపెట్టాయి కింది కోర్టులు ఆపై జిల్లా కోర్టులు తర్వాత హైకోర్టులు చివరకు సుప్రీంకోర్టు దాకా న్యాయపోరాటం చేశాయిమిషనరీ స్కూల్స్ లో పాస్టర్ లు, నన్ లు చేస్తున్నది సేవ మాత్రమే అని అది ఆధాయం కిందకు రాదంటూ వాదనలు వినిపించాయి చివరగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం అన్యాయం. ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ వైవీ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా తో కూడిన ధర్మాసనం పూనం పరిశీలించాలిదేశంలోని కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను క్రైస్తవ చర్చిలకు ఆదాయపు పన్ను చెల్లించాలని అనడం కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీ పాత్ర ఎంతైనా ఉందని చెప్పారు దీనిని పునం పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టుకు తెలియజేశారు

# గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తొర్రూరు డిఎస్పీ క్రిష్ణ కిషోర్, సిఐ. జగదీష్

## మొత్తం 8 సెంటర్లు...3364 అభ్యర్థులు

**పాలకుర్తి/తొర్రూరు : (తెలంగాణ పత్రిక)**బీఈ నెల 17,18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా అందించే విధంగా ఏర్పాట్లను తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్ ,సిఐ జగదీష్ ఎస్సై ఉపేందర్ పర్యవేక్షించారు.శనివారం తొర్రూరు సర్కిల్ లో ఉన్న 8 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ సంధర్భంగా డిఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ%ొ% గ్రూప్-3 పరీక్షలు జాగ్రతగా నిర్వహించాలన్నారు.తొర్రూరు సర్కిల్ లో 8 పరీక్ష కేంద్రాల్లో 3364 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారు.అదేవిధంగా చీఫ్ సూపరింటెండెంట్లు ప్రతి సెంటర్ ను విజిట్ చేసి పరీక్ష సెంటర్ లలో సీసీ కెమెరాలు, అవసరమైన పర్నిచర్, లైట్స్, టైయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ఏర్పాట్లతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.రేపు 17న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఆ మరుసటి రోజైన 18వ తేదీన మధ్యాహ్నం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు.బయోమెట్రిక్ విధానం



ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రంలోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయులకు సన్మానం..

## .మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో..

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16..**రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో గంభీరావుపేట ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సాక్షి విలేఖరి ఎర్ర శ్రీనివాస్ ఎస్ఎస్ కేబుల్ విలేఖరి అబ్దుల్ రహీం ను జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సన్మానించారు నిజాన్ని నిర్భయంగా నిస్వార్థంగా తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ.. ప్రజలను చైతన్య పరచడంలోనూ, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేయడంలో "మీడియా" ఎంతో కీలకమైనది బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం ఎన్ని ఒడిదోడుకులు ఎదురైనా కత్తి మీది సాములాంటి వృత్తిని ఎంచుకొని ప్రజల కోసం స్నేహభావంతో మెదులుతూ సమాజంలో అందరిని కలుపుకొని పోతు ప్రజల సమస్యలు తన సమస్యలుగా మలుచుకుని అనుక్షణం తన కర్తవ్యాన్ని




సక్రమంగా నడుచుకుంటూ సమాజంలో ప్రజల మన్ననలు పొందుతూ సమాజంలో ప్రతి ఒక్కరితో స్నేహభావంతో మెదులుతూ ఉన్న మన విలేకరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ అధికారులతో స్నేహ భావంతో ఉంటూ ఉన్నటువంటి పాత్రికేయులకు ప్రభుత్వాలు అండగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ మండల నాయకులు దోసల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## -విద్యాశాఖ మంత్రినీ వెంటనే నియమించాలి

## జేరిపోతుల వంశీ కృష్ణ టి ఎస్ ఆఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు.

**నర్సంపేట నవంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** టి ఎస్ ఆఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జరిపోతుల వంశీ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్ మెంట్,మరియు స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని గత మూడేళ్లుగా 6,500 కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్ మరియు గత ఆరేళ్లుగా సుమారు 8 వేల కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,గత ప్రభుత్వం వలే ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యా రంగాన్ని పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు. రుణ మాఫీ బకాయిలు చెల్లించిన ప్రభుత్వం విద్యార్థుల బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదన్నారు. పది నెలలుగా విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. హైడ్రా కోసం వందల కోట్లు కేటాయించే ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎందుకు కేటాయించడం



లేదని నిలదీశారు. ఫీజు రియింబర్స్ మెంట్ రాకపోవడం వల్ల యాజమాన్యం విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయాల్సి వస్తుందని,దాని వల్ల పేద విద్యార్థుల చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి,విద్యాశాఖ మంత్రిని నియమించపోతే టిఎస్ఆఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిరాష్ట్ర వ్యాప్తంగాఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ,టిఎస్ఎఫ్ నాయకులు కోట రమేష్,ఎద్దు రాహుల్,శివ , మహేష్ , నిఖిల్ , చరణ్ ముకేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిప్పనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

# ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి..





**చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 16**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ శివారు వద్దశనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు ఘటన స్థలంలోనే మృతిచెందారు… గ్రామస్తులు పోలీసులు వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పురోహితులుగా విధులు నిర్వహిస్తున్న చిలుమూరి సతీష్ కుమార్ శర్మ అతని భార్య లక్ష్మీ హిమబిందు, అలాగే 10 సంవత్సరాలు వయసు గల కుమారుడుతో కొత్తగూడెం నుంచి వివిఎం బంజర వైపు వెళుతుండగా తిప్పనపల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోని తీవ్ర గాయాలతో సతీష్ కుమార్ శర్మ అతని కుమారుడు చనిపోయారు. తీవ్ర గాయాలైన ఆమె భార్యను వెంటనే స్థానికులు కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న, చేరుకొని ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి. విచారణ చేపట్టారు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

**( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు నవంబర్16:**పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దుర్గాభవాని తండా శివారు రామోజీ తండకు చెందిన గుగులోతు దేవేందర్(40)తన తమ్మునికి తనకు బ్యాంకు లోన్ సమానంగా పంచి ఇవ్వలేదని మనస్థాపానికి గురై క్షణికావేశంలో ఈనెల 14న,పురుగుల మందు తాగాడు.గమనించిన కుటుంబ సభ్యులు అదే రోజు వరంగల్ ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 15 రాత్రి మృతి చెందాడు. మృతిని భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## మహ్మద్ గౌస్ పల్లి గ్రామానికి చెందిన తోట శ్రీధర్ ని పరామర్శించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రంధాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,

**తెలంగాణ పత్రిక నవంబర్ 17,(ములుగు జిల్లా ప్రతినిధి)** బిఆర్ఎస్ పార్టీములుగు మండల అధ్యక్షుడు పాలేపు శ్రీనివాస్,మహమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి చెందిన తోట శ్రీధర్ పై వేడి నీళ్లు పడి చర్మం కాలిపోవడం వల్లన ములుగు ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు వారిని కలిసి విషయం తెలుసుకొని డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు అనంతరం శ్రీధర్ ని దైర్యం గా ఉండాలని సూచించారు.



# ఈనెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుంటాం

## తాజా మాజీ సర్పంచుల జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 16)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల తాజా మాజీ సర్పంచులుఅందరూ కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న, సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిన నేటికి సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం, శాంతియుతంగా చేస్తున్నటువంటి మా సర్పంచుల ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చులకన గా చూస్తూ, సర్పంచులపై కక్ష్య సాధింపు చేస్తుంది. కాబట్టి ఉమ్మడి కరీంనగర్ సర్పంచులు అందరూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,ఈనెల 25వ తారీకు సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించడం జరిగింది.సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరాష్ట్రంలో పర్యటించాలని, లేనిపక్షంలో 20వ తారీకు సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాజా మాజీ జేఏసీ సర్పంచులు అక్కెనపెల్లి కరుణాకర్, దుమ్మ అంజయ్య, పంజాల జగన్మోహన్ గౌడ్, శ్రీ మల్ల మేఘరాజ్, జోగు సాగర్, శ్రీనివాస్, గంప వెంకన్న, కే దామోదర్ రెడ్డి, గుంటుకు లచ్చన్న, లింగంపల్లి కరుణాకర్, మొగిలి సమ్మయ్య, లేచినేని నవీన్ రావు, రెడ్ల శ్రీనివాస్, వేముల దామోదర్, శ్రీనివాస్, గౌతం, ధర్మ రెడ్డి, మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తదితర సర్పంచులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-16 (తెలంగాణ పత్రిక):** అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 17 న నిర్వహించబడుతుంది. ఇది విద్యార్థుల హక్కులు, విద్యలో ప్రాధాన్యత, విద్యార్థుల జీవితాల్లో సమానత్వాన్ని ప్రోత్సహించడానికి రూపొందించబడిన రోజు. చరిత్ర:1939లో చెకోస్లోవాకియాలోని ప్రాగ్ నగరంలో నాజీలు ఆక్రమణకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ ఉద్యమం ప్రభావంతో చాలా మంది విద్యార్థులను అరెస్టు చేసి కొంతమందిని చంపేశారు. అలాగే చెకోస్లోవాకియా విశ్వవిద్యాలయాలను మూసివేశారు. ఈ సంఘటనలను స్మరించుకోడానికి అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంగా ఈ దినాన్ని గుర్తించారు.ముఖ్య లక్ష్యాలు:1. విద్యలో సమానత్వం %-% విద్య అందరికీ అందుబాటులో ఉండాలని ప్రోత్సహించటం.2. విద్యార్థుల హక్కులు %-% విద్యార్థుల అభివృద్ధి కోసం సరైన న్యాయాలను, అవకాశాలను నిర్ధారించటం.3. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకు మద్దతు %-% విద్యార్థుల ఉద్యమాలు సామాజిక న్యాయం కోసం ఎంతో ముఖ్యమైనవి.అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా విద్యా సంస్థలు, విద్యార్థి సంఘాలు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తాయి. డిబేట్లు, సెమినార్లు, ప్రదర్శనల ద్వారా విద్యలో సమానత్వం, సమస్యలపై చర్చించబడుతుంది.విద్యార్థుల ఆత్మస్థైర్యం, నిబద్ధత, సమాజంలో మార్పు తేవడంలో వారి పాత్రను గుర్తించడానికి అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం ఒక ప్రేరణగా నిలుస్తుంది.- పోరెడ్డి సౌజన్య రెడ్డి రచయిత్రిజి

# పల్లె కిషోర్ కుమార్ కు పాన్ ఇండియన్ నేషనల్ అవార్డు



**తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 16 :** సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలోఏ ఆర్ ఎస్ ఐ విధులు నిర్వహిస్తున్న పల్లె కిషోర్ కుమార్ కు పాన్ ఇండియన్ జాతీయ అవార్డు వరించింది. శనివారం హైదరాబాదులో శాసనమండలి సభ్యులు కోదండరాం, శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రాలు అందుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాము మాట్లాడుతూ తబలా కళాకారుడిగా ,సింగర్ గా సమాజ సేవకులుగా వివిధ రంగాల్లో కనబరిచిన ప్రతిభను గుర్తించి పాన్ ఇండియన్ జాతీయ అవార్డు 2024 అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అవార్డులతో బాధ్యతలను మరింత పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో త్రిబుల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత గజల్ శ్రీనివాస్, పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు చిలుమల బాల్ రెడ్డి, సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకులు పద్మ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యూరు శేష సాయి ,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ ,తెలంగాణ యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కున వేణుగోపాలకృష్ణ, టీజేఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వర్దే బోయిన బాబు ,తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వ బోర్డు మెంబర్ ధరావత్ బాల్ సన్ నాయక్, బొజ్జ ప్రతిభా భారతి కళాకారులు పాల్గొన్నారు

# బాసర ట్రిపుల్ ఐటీ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతి కుటుంబానికి న్యాయం చేయాలి

## -ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరి వంగ సంజీవ రెడ్డి ముందస్తు అరెస్టు -విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**యాచారం నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):**-బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ ఈ నెల 12 న హాస్టల్ గదిలో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా,న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అక్కడున్నా యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని,సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడం ఎంతో బాధకరం అని ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరి వంగ సంజీవ రెడ్డి అన్నారు.ఇలానే గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారు.ఇలా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలు వారానికి ఒకటి పోయినా కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్,బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యతవహించి,విద్యార్థి ని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఎ బి వి పి డిమాండ్ చేస్తుంది అన్నారు.అలాగే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని,లేదంటే బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఎ బి వి పి పోరాటం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడి వద్దకు వెళ్తున్నారు అనే సమాచారంతో గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరి వంగ సంజీవ రెడ్డి ని ముందస్తుగా అదుపులోకి తీసుకునీ యాచారం పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లడం జరిగింది.విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు అన్నారు.

# రహదారి పైనా ప్రమాదకరమైన గుంతలను పూడ్చిన ఎస్ఐ సందీప్ కుమార్







**కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 16. (తెలంగాణ దినపత్రిక)**తేది: 16-11-2024 వ రోజున 10 గంటల ప్రాంతములో ఎస్. ఐ, సందీప్. కొడిమ్యాల మరియు సిబ్బంది కలిసి పెట్రోలి%శీ%గ్ చేయుచుండగా దొంగలమర్రి చెక్ పోస్ట్ రోడ్ నుండి వేములవాడ వైపు వేల్లె దారిలో, ఎన్ హెచ్.563 రహదారి పైనా ప్రమాదకరమైన గుంతలను గమనించి వాటి వలన భవిష్యత్తు లో ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రహించి వెంటనే అట్టి గుంతను కాంక్రీట్ తో నింపి అట్టి దారిని బాగు చేయడం జరిగింది. అలాగే కొడిమ్యాల మండల ప్రజలు ఇటువంటి ప్రమాదకరమైన గుంతలు, విరిగిన చెట్లు ఎక్కడ ఉన్న, వాటిని గమనించి మనకి సంబంద%శీ% లేదు అని వొదిలేయకుండా కొంచెం చోరువా తీసుకొని పరిష్కరించాలని దీని వలన ఒక పెను ప్రమాదంని తప్పించిన వారు అవుతారు అని ముఖ్యంగా ఆ గ్రామానికి సంబంధించిన యువత వారానికి ఒకసారి శ్రమదానం లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఏదైనా ప్రమాద కరమైన సమస్యలు ఉంటే పరిష్కారం చేసుకోవాలని మండల ప్రజలను, యువతకి కొడిమ్యాల ఎస్సై. సందీప్ కుమార్ తెలిపినారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం ఎమర్జెన్సీ ల్యాండ్



**శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 16,తెలంగాణ పత్రిక..** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానంలో బాంబు పెట్టారంటూ కాల్ రావడంతో అధికారులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు వెళ్తున్న విమానంలో బాంబు ఉందంటూ సిబ్బందికి సమాచారం రావడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విమానాన్ని ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు.సీఐఎస్ఎఫ్ అధికారులతో పాటు మిగిలిన అధికారులు పూర్తిస్థాయిలో విమానాన్ని తనిఖీలు చేశారు. అత్యవసరంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దాదాపు గంటకు పైగా అధికారులు విమానాన్ని పూర్తిస్థాయిలో సోదాలు చేశారు. అయితే విమానంలో ఎలాంటి బాంబు లేదని ఆ కాల్ ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. మరోవైపు ఓ ప్రయాణికుడు కూడా విమానంలో బాంబు పెట్టారని చెప్పడంతో అతడిని కూడా ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే గత రెండు వారులుగా శంషాబాద్ విమానాశ్రయానికి ఐదోసారి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అలాగే దేశవ్యాప్తంగా కూడా వరుసగా ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. అందులో భాగంగానే శంషాబాద్ విమానాశ్రయానికి దాదాపు ఐదు సార్లు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో సీఐఎస్ఎఫ్ అధికారులు ఆందోళన చెందుతున్న పరిస్థితి. ఈరోజు కూడా బాంబు బెదిరింపు కాల్ రావడంతో ప్రయాణికులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని చెబుతూ వారిని విమానంలో నుంచి దింపేసిన తర్వాత పూర్తిస్థాయిలో తనిఖీలు చేశారు.అయితే బాంబు లేకపోవడంతో పాటు ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. అలాగే కాల్ చేసిన వ్యక్తితో పాటు సదరు ప్రయాణికుడిని కూడా అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు..

# పైలెట్ ప్రాజక్ట్ లోఎలాంటి తప్పులు లేకుండా పక్కాగాసర్వే చేయాలి

## భూములను పరిశీలించిన కలెక్టర్ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 16:**నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన ధరణి పైలట్ ప్రాజెక్టు పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్లతో తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వే కి సంబంధించిన పలు అంశాలపై, అలాగే దరఖాస్తుల ప్రస్తుత పరిస్థితి పై ఆమె పరిశీలించారు.పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఈ సర్వే తో పాటు, పైలెట్ ప్రాజక్ట్ కు సంబంధించి అన్ని విషయాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా చేయాలని ఆమె సూచించారు. తునికినూతల తండా నుండి అటవీ భూమి పై వచ్చిన దరఖాస్తు పై ఆమె తునికి నూతల తండాకు వెళ్లి భూమిని పరిశీలించారు.అటవీ భూమి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉందని అన్నారు.తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ అనిల్ తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## రైతుల పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.సమగ్ర కుటుంబ కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలి





**వెల్దుర్తి నవంబర్ 16 తెలంగాణ పత్రిక**వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పట్టణంలోని రాఘవేంద్ర రైస్ మిల్ ను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వచ్చిన దాన్యం వెనువెంటనే దిగుమతి చేసుకొని లారీలను తిరిగి రైస్ మిల్లులకు తరలించాలని యజమానులకు జిల్లా కలెక్టర్ సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగడిపేట లో నిర్వహిస్తున్న ఆర్థిక సామాజిక రాజకీయ విద్య సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ గణన సర్వేను పకడ్బందీగా కులగణన సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా కుటుంబ కుల గణన సమగ్ర సర్వేలో ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి వ్యవసాయ అధికారి జావేద్ ఏపీవో రాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు కోసం ధర్మయుద్ధం




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16:**తెలంగాణలో అనగారిన, పేద ప్రజలైన బిసి, ఎస్సి, ఎస్టీలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం పేదలకి భూమి ఇల్లు,కోసం ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేయబోతుందని జిల్లా కన్వినర్ ఉగ్రవాయి బోలెశ్వర్ అన్నారు.శనివారం నిర్వహించిన కామారెడ్డి జిల్లా ధర్మసమాజ్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ ఐదు గ్యారంటీలను ప్రజలకు అందించే వరకు ప్రభుత్వంపైకొట్లాడుతామన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ మెంబెర్ లక్ష్మణ్ జిల్లా నాయకులు గంగరాజు, రాజశేఖర్, కవిన్, రామకృష్ణ, సత్యం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం

## లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కార్మికునికి 50 ప్లస్ రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలు ముప్పిరితోట నిర్వహించబడును




**ఎలిగేడు, నవంబర్16, (తెలంగాణ పత్రిక)-** ఎలిగేడు మండల్, ముప్పిరి తోట గ్రామంలో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సి ఎస్ సి ఆరోగ్య సంరక్షణ నిర్వహించు, బోర్డు ద్వారా లేబర్ కార్డు పొందిన కార్మికునికి 50o రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలు మన ముప్పిరితోట గ్రామ పంచాయతీలో అనగా 17-11-2024 ఉదయం నుండి ఒంటిగంట వరకు వరకు వైద్య పరీక్షలు చేయబడును. కావున దీనిని ప్రతి ఒక్క కార్మికుడు సద్వినియోగం చేసుకోగలరు. లేబర్ కార్డు ఉన్నవారికి మాత్రమే ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయబడును. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ మెడికల్ క్యాంప్ ని సద్వినియోగం చేసుకోగలరు కావున లేబర్ కార్డు లేని కార్మికులు త్వరగా లేబర్ కార్డు తీసుకోగలరు లేబర్ కార్డు ఉన్న కార్మికులు ఐదు సంవత్సరములు దాటినచో తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోగలరని గ్రామ కార్యదర్శి శిరీష తెలిపారు.

# అభివృద్ధి కార్యక్రమాల మరియు ప్రజా పాలన విజయోత్సవ సభ పై సమావేశం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ నయింనగర్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి. 11 నెలల ప్రజా ప్రభుత్వ పనితీరు పై ఈ నెల 19 తేదీన హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ స్టేడియంలో నిర్వహించే ఇందిరా శక్తి సభ ఏర్పాట్లు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న కాళోజి కళక్షేత్ర కార్య క్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...ఇందిరా మహిళా శక్తి సభలో ప్రజలను, పార్టీ కార్య కర్తలను సమలీకృతం చేయాలనేది ముఖ్య ఉద్దేశ్యం. రాణి రుద్రమదేవి ఏలిన ఖిల్లా ఓరుగల్లులో జిల్లాలో మొట్ట మొదటి విజయోత్సవ సభ నిర్వహించుకోవాలని ప్రభుత్వ నిర్ణయించుకుంది. గడిచిన 11 నెలలుగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధి కార్య క్రమాలు అనేకం నిర్వహిస్తున్నాం. క్షేత్ర స్థాయిలో మన పనీతిరు ప్రజలు గమనిస్తున్నారు. ప్రతిపక్షం సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నప్పటికి నిజమైన లబ్ధి దారులకు ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం చేరుతుంది. ప్రజా స్వామిక పద్దతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముంధుకు వెళుతుంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో వరంగల్ నగరానికి అభివృద్ధి వరాలు వస్తున్నాయని, మహా నగర అభివృద్ధికి కీలక ప్రకటనలు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఏమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగారాజు, గండ్ర సత్యనారాయణ రావు, డాక్టర్ మురళి నాయక్, మేయర్ గుండు సుధారాణి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పైడాకుల అశోక్, ప్రకాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర గ్రంధాలయం సంస్థ చైర్మన్ రియాజ్ మరియు టీపీసీసీ నాయకులు, రాష్ట్ర నాయకులు తదితరులు ఉన్నారు.

## జూలూరుపాడు మండలంలో పర్యటించిన వైరా ఎమ్మెల్యే మాళోతు రామదాసు నాయక్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక** నవంబర్ 16. జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలోని భద్రాద్రి కొత్తగూడెం ఓ బి సి జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు ఇంటికి వచ్చిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాకర్ల గ్రామ అభివృద్ధి మరియు అనేక సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేళ్ల వెంకట రెడ్డి , నాగ సీతారాములు, ఏనుగుల అర్జున్ రావు , మండల అధ్యక్షులు మంగీలా నాయక్ , మధు, ఓ బి సి మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు , గ్రామ పెద్దలు ముత్తినేని రామయ్య , లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# మాల మాల ఉపకులాల ఆత్మీయ సమ్మేలాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 16):**-మాల మాల ఉప కులాల ఉద్యోగులు ఔట్సోర్సింగ్ రిటైర్ కాంట్రాక్టింగ్ లాయర్స్ డాక్టర్స్ బైక్ ర్యాలీలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఖమ్మం జిల్లా ఉద్యమ అభినందనలు తెలుపుతున్నది. ఖమ్మం జిల్లా ఖమ్మం నగరంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఈరోజు జరిగిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ శుక్రవారం నాడు జరిగిన మాల మాల ఉప కులాల ఉద్యోగుల ఆత్మీయ ఈ సమ్మేళనానికి వచ్చిన తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్స్. కో -చైర్మన్స్ మరియు శాసనసభ్యులకు ఉద్యమ అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ఖమ్మం జిల్లా యావత్ మాలమహానాడు ఉద్యమకారులకు నాయకులకు కార్యకర్తలకు మరియు వీవిధ గ్రామాల నుండి వచ్చినటువంటి ప్రతి ఒక్క మాల కుటుంబ సభ్యులకు మండల కమిటీల నాయకులకు ఈ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన ఉద్యోగస్తులకు లాయర్లకు డాక్టర్లకు రిటైర్యంప్లాయిస్ కి మీడియా మిత్రులకు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉద్యమ అభినందనలు తెలియజేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా సలహాదారులు లింగాల రవికుమార్ మోటాపోతుల బాబురావు ముదుసు జాకోబ్ ప్రతాప్ దామల సత్యం ఉమ్మడి జిల్లా కో -కన్వీనర్స్ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజు కర్లపూడి చిరంజీవి తురక నాగేశ్వరరావు పేరం మల్లయ్య చింతల రవి గుర్రం మనోజ్ బిందె రమేష్ మెట్టు వెంకటేశ్వర్లు ఎజ్జు ఏలియా కామా ప్రభాకర్ కరాటే వేణు నామ ఏసురత్నం ఎర్ర గంగాధర్ రోడ శివయ్య సుదర్శన్ ఉ ఒడేటి కృష్ణ కొట్టే నాగేందర్ రెడ్యా జెట్టి నవీన్ నాగటి గోపాల్ తొగరా రమేష్ మీడియా ఇన్చార్జి పాగా యోనలతోపాటు తదితరులు పాల్గొన్నారు




## క్రిమి సంహార మందు తాగి వ్యక్తి మృతి

**వెల్గటూర్ నవంబర్ 16(తెలంగాణ దిన పత్రిక )**వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామానికి చెందిన జక్కుల మహేందర్ (35 ) వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడూ,అతనికి ఇంకా వివాహం కాలేదు,గత కొన్ని సంవత్సరాలుగా వివాహ ప్రయత్నాలు చేస్తున్న వివాహం కాలేదు. దీనితో మనస్తాపం చెందిన మహేందర్ తన చావుకు ఎవరు కారణం కాదు,వివాహం కాకపోవడం వలనే జీవితం పై విరక్తి తో చనిపోతున్నాను అని సూసైడ్ లెటర్ రాసి ఏదో గుర్తు తెలియని క్రిమి సంహర మందు త్రాగినాడు, గమనించిన కుటుంబసభ్యులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వం హాస్పిటల్ తీసుకెళ్లగా మార్గమధ్యలో చనిపోయినడు. మృతుడి సోదరుడు జక్కుల రాజేందర్ పిర్యాదు మేరకు శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేయడం జరిగింది.



## విదేశాలో ఉన్నత చదువుల కోసం మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జెమ్లా నాయక్

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16: తెలంగాణ పత్రిక** విదేశాలలో ఉన్నత చదువుల కొరకు అర్హులైన అభ్యర్థులు ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జెమ్లా నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విదేశాలలో ఉన్నత చదువులు అభ్యసించేందుకు విద్యార్థులు ఈ నెల 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఐ.ఈ.ఎల్.టి.ఎస్. జి.ఆర్.ఈ.టి.ఓ.ఈ.ఎఫ్.ఎల్. పరీక్షలకు మైనరిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్ ఉచిత కోచింగ్ అందిస్తున్నందున జిల్లాలోని అర్హత కలిగిన మైనారిటీ ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సీ అభ్యర్థులు విద్యాపత్రాల జిరాక్స్ కాపీలు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డ్ లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు .తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, 3వ అంతస్తు, జామియా నిజామియా కాంప్లెక్స్, గుంఫౌండరీ, అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లను చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాల కొరకు 040-23236112 సెల్ నెంబర్ కానీ, ఈ మెయిల్ %ఽఱతీవష్ శీతీఎంఏ ఎవ్వశ్రీఖఅ స్త్రుఖు ఏస్త్రఎఖఅశ్రీ.షశీఎ% ద్వారా సంప్రదించ వచ్చునని తెలిపారు. అర్హులైన ఆసక్తి కలిగిన ముస్లీం మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.



# దొంగలమర్రి చెక్ పోస్ట్ రోడ్ నుండి వేములవాడ వైపు వేల్లె దారిలో,

## రోడ్డు గుంతలు పూర్చిన.ఎస్.ఐ సందీప్ కుమార్

**కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 16.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంలో తేది: 16-11-2024 వ రోజున 10 గంటల ప్రాంతములో ఎస్. ఐ, కొడిమ్యాల మరియు అతని సిబ్బంది కలిసి పెట్రోలి%శీ%గ్ చేయుచుండగా దొంగలమర్రి చెక్ పోస్ట్ రోడ్ నుండి వేములవాడ వైపు వేల్లె దారిలో, ఎన్ హెచ్.563 రహదారి పైనా ప్రమాదకరమైన గుంతలను గమనించి వాటి వలన భవిష్యత్తు లో ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రహించి వెంటనే అట్టి గుంతను కాంక్రీట్ తో నింపి అట్టి దారిని బాగు చేయడం జరిగింది. అలాగే కొడిమ్యాల మండల ప్రజలు ఇటువంటి ప్రమాదకరమైన గుంతలు, విరిగిన చెట్లు ఎక్కడ ఉన్న, వాటిని గమనించి మనకి సంబంద%శీ% లేదు అని వొదిలేయకుండా కొంచెం చోరువా తీసుకొని పరిష్కరించాలని దీని వలన ఒక పెను ప్రమాదని తప్పించిన వారు అవుతారు అని ముఖ్యంగా ఆ గ్రామానికి సంబంధించిన యువత వారానికి ఒకసారి శ్రమదానం లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఏదైనా ప్రమాద కరమైన సమస్యలు ఉంటే పరిష్కారం చేసుకోవాలని మండల ప్రజలను, యువతకి కొడిమ్యాల ఎస్సై. సందీప్ కుమార్ తెలిపినారు.



# కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించిన ప్రముఖ పారిశ్రామిక వ్యక్తి సుభాష్ రెడ్డి






**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16.**కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండల కేంద్రంలో తిమ్మయ్య గారి నారాయణరెడ్డి సుశీల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం కంప్యూటర్ లాబ్ ను మండలంలోని జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలను నూతన హంగులతో కార్పొరేట్ విధానంతో నిర్మించడం జరిగిందని, అందులో చదువుకుంటున్న విద్యార్థులకు అదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల చింతకింది కళాకర్ కెనరా బ్యాంక్ ( సి ఎస్ ఆర్ ఫండ్స్ ) తో ఏర్పాటు చేసిన 12 కంప్యూటర్స్ ల్యాబ్ ను పాఠశాలలో ప్రారంభించుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కెనరా బ్యాంక్ చింతకింది కళాకర్ ,రీజినల్ మేనేజర్ నిజామాబాద్ , దోమకొండ కెనరా బ్యాంక్ శాఖ మేనేజర్ రాజేష్ , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, ఏ ఏ పీ సి చైర్మన్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల నూతన భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 16:**నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె ఎస్ ఎల్ బి సి కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాన్ని తనిఖీ చేశారు. టీజీ ఎస్ ఎం ఐ డీ సీ చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్ వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల పరిస్థితిని వివరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 నాటికి పనులను పూర్తి చేయాలని, డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభానికి సిద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు. కళాశాలకు సంబంధించిన ఫర్నిచర్,ఇతర సామాగ్రిని తరలించేందుకు అవసరమైతే రవాణా సౌకర్యాన్ని కల్పిస్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కళాశాల భవనం మొత్తం తిరిగి పరిశీలించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్స్ రామచందర్, రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.



# ఇండ్లు ఇచ్చారు సౌకర్యాలు మరిచారు

**రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక నవంబర్ 16 .** రాజన్న సిరిసిల్ల పెద్దూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న సమస్యలు ఇంత అంత కాదు శానిటేషన్ ఊసే లేదు, చెత్త ట్రాక్టర్ 10 రోజులకు కానీ రాదు , డ్రైనేజీ ని పట్టించుకునే నాధుడే లేడు ,ఇగ నీటి కష్టాలు ఆ దేవుడికే తెలియాలి మిషన్ భగీరథ నీరు ట్యాప్ లో ఎప్పుడు వస్తాయో కూడా తెలీదు భవనాల్లో ఉండే నిరుపేద వికలాంగులు , పక్షవాతం వచ్చిన వారికి తోటి వారు వారి బాధ చూడలేక ఒక్కొక్కరిగా తలో కొన్ని నీరు మోసి పైకి చేరవేస్తున్నారు ఇండ్లు వచ్చాయి అని సంతోషం లో బ్రతకాల లేదా సమస్యలలో బ్రతకలోతెలియని పరిస్థితి లో అక్కడి ప్రజలు వారి వారి బాధలు చెప్పుకుంటూ ఇప్పటికైనా అధికారులు స్పంది ంచి తమ సమస్యలను పరిస్కరించాలని కోరుతున్నారు.









# జిల్లా అడిషనల్ కలెక్టర్ లను కలిసిన టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16:**టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు శనివారం అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్ ) శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ( రెవెన్యూ ) కలెక్టర్ విక్టర్ లను కలిసి కుల గణనకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి చర్చించరు. ముఖ్యంగా ఏన్యూమారేటర్ల సంఖ్యను పెంచడం, సర్వే గడువును పొడిగించడం పై వారి దృష్టికి టిపిటిఎఫ్ జిల్లా శాఖ తీసుకువెళ్లడం జరిగిందనీ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏన్యూమారేటర్ల సంఖ్య పెంపుకై అడిషనల్ కలెక్టర్ కిందిస్థాయి సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది అన్నారు. సర్వే గడువు పెంపుపై ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగం, జిల్లా ఉపాధ్యక్షురాలు కే నలనీ దేవి, జిల్లా కార్యదర్శి కె నరేందర్, సిహెచ్ లక్ష్మి, విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# పెబ్బేరు నుంచి శబరిమలైకు మహాపాదయాత్ర

**పెబ్బేరు,నవంబర్ 16 ( తెలంగాణ పత్రిక)**
కార్తీక మాసం పురస్కరించుకొని అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ వేసుకుని అయ్యప్ప స్వామి దర్శనం కోసం వివిధ మార్గాలలో ఆ స్వామిని దర్శించుకుంటారు అలాగే ఈ సంవత్సరం పెబ్బేరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి ఏడు మంది స్వాములు పెబ్బేరు నుంచి శబరిమలై కి మహాపాదయాత్రగా బయలుదేరారు వీరి యాత్ర పెబ్బేరు నుంచి శబరిమలై కి వెళ్లడానికి 30 రోజులు కాళ్లకు చెప్పులు లేకుండా అయ్యప్ప స్వామి నామస్మరణంతో శరణు ఘోషలతో జపిస్తూ శబరిమలై వెళ్తారని పాదయాత్ర స్వాములు తెలియజేశారు.



# నిరు పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

మందమర్రి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):-ఆపదలో ఉన్న నిరుపేదలకు వైద్య సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన నిరుపేదలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ తెలిపారు.
శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నివాసంలో లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉండి, వారి కష్టకాలంలో ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, పుల్లూరు లక్ష్మణ్, నెరువట్ల శ్రీనివాస్, కడారి జీవన్ కుమార్, ఎండి ఆఫీస్, మంకు రమేష్, బూడిద శంకర్, మహంత్ అర్జున్ కుమార్, బుర్ర ఆంజనేయులు గౌడ్, రాయబారపు కిరణ్ లు పాల్గొన్నారు.



# జిల్లాలో గ్రూప్-3 పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్త్: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
## పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు
## ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదు
## జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16: తెలంగాణ పత్రిక** ఈ నెల17,18 వ తేదీలలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లాలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.గ్రూప్-%×××% సర్వీసెస్ పరీక్షల కోసం జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయి. మొత్తం జిల్లాలో 5867 మంది పరీక్షకు హాజరుకానున్నారు. అందుకు గాను పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు,భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144సెక్షన్) అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దు. జిరాక్స్ సెంటర్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. జిల్లాలో మొత్తం 200 మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారు అని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ( 144 సెక్షన్ ) 163 %దీఛీా% సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. గ్రూప్-%×××% సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.అభ్యర్థులకు సూచనలు:-పరీక్ష కేంద్రం వద్దకు అభ్యర్థులు ఉదయం 08.30 నుండి 09:30 గంటల నుండి ఉదయం సెషన్‌కు మధ్యాహ్నం 01.30 నుండి 02:30 వరకు మధ్యాహ్నం సెషన్‌కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని, ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ ఉద్యోగి గుర్తింపు కార్డ్ ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. అని అన్నారు. ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్)



బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, ఎలాంటి వాచ్ లు, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు. ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు.

# అంగన్వాడి టీచర్ వద్ద డబ్బులు డిమాండ్ చేసిన యూట్యూబ్ చానెల్ రిపోర్టర్ పై కేసు నమోదు, రిమాండుకు తరలింపు



**ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 16:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో అంగన్ వాడి టీచర్ పని చేస్తున్న నీరటి భవాని, భర్త భూమ రాజం, వయసు 46 సంవత్సరాలు కులం ఎస్సీ మాల అను ఆమె పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇచ్చిన విషయం ఏమనగా తన గ్రామానికి చెందిన యూ ట్యూబ్ చానెల్ రిపోర్టర్ అయిన బెస్త నరేష్ ,తండ్రి నరసయ్య, వయసు 35 సంవత్సరాలు, కులం ఎస్సీ మాల, అను అతను రోజున ఉదయం 10 గంటలకు నీరటి భవాని అంగన్వాడి సెంటర్ లో ఉండగా అక్కడికి వచ్చి, ఆమెను అంగన్వాడి పిల్లలకు వచ్చే గుడ్లు, బియ్యం వాటితో పాటుగా కొన్ని డబ్బులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లేకపోతే నీరటి భవానిపై న్యూస్ రాసి ఉద్యోగం నుంచి తీసివేపిస్తానని బెదిరించినాడని ఫిర్యాదు చేయగా ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన ఎల్లారెడ్డిపేట ఎస్సై ఈరోజు తనకు వచ్చిన సమాచారం పై ఉదయం బొప్పాపూర్ గ్రామంలో బెస్త నరేష్ ను తన ఇంటి వద్ద అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగింది. దీనిపై నరేష్ కు 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ పంపనైనది.

# తోడు నీడ లేని వృద్ధునికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ



మందమర్రి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):-పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో కేకే5 గనికి వెళ్లే దారిలోని సంత ప్రాంతంలో తోడు నీడ లేకుండా ఒంటరిగా ఉంటున్న నిరుపేద వృద్దుడు తిరుపతి రెడ్డికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ అండగా నిలిచింది. పాలచెట్టు ప్రాంతంలో గత నెల రోజులుగా వృద్దుడు ఒంటరిగా చలికి వణుకుతూ అవస్థలు పడుతున్న వృద్ధుని దీనస్థితిని తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకొని, వృద్ధుడికి సపర్యలు అందించి, మంచిర్యాల లోని సఖి కేంద్రం అధికారులకు సమాచారం అందించి, అనాధ ఆశ్రమానికి తరలించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ, నిరుపేదలు, అభాగ్యులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అటువంటి వారి సమాచారం తమకు అందిస్తే వారికి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, సభ్యులు జావిద్ పాషా, దిలీప్, చందు లు పాల్గొన్నారు.

# నల్గొండపై మరిన్ని పరిశోదనలు రావాలి... మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

## ఘనంగా నల్గొండ సమగ్ర స్వరూపం ఆవిష్కరణ



**తెలంగాణ పత్రిక,నల్గొండ నవంబర్ 16:** తెలంగాణ సారస్వత పరిషత్తు నల్గొండ జిల్లా సర్వస్వాన్ని రూపొందించి విడుదల చేస్తున్నదని, గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాలలో సారస్వాలు వచ్చినప్పటికీ తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన నల్గొండ జిల్లా సారస్వము సమగ్రంతో కూడుకొని ఉందని ,తెలంగాణ సారస్వత పరిషత్తు తీసుకువచ్చిన ఈ గ్రంథంలో అన్ని అంశాలను పొందుపరిచారని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సారస్వంత పరిషత్తు ను అభినందించారు.నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధావిష్కరణ సభలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య సూర్య ధనుంజయ్, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఆచార్య సాగి కమలాకర్ శర్మ, సంయుక్త సంచాలకులు సమాచార ప్రజా సంబంధాల శాఖ కన్నెకంటి వెంకట రమణ, కార్యదర్శి జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, పర్యాటక ప్రదేశాలు, జాతరలు, పండుగలు, వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో ఇది 20వ జిల్లా అని అన్నారు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగిన ఈరోజు కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైఎస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్లండి శ్రీధర్,, ప్రముఖ సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య, డా. తండు కృష్ణ చైతన్య, డా. బండారు సుజాత శేఖర్, పున్న అంజయ్య, డా. భిన్నూరి మనోహరి, డా.సాగర్ల సత్తయ్య లు అతిధులుగా హాజరయ్యారు.సార్వత్రక పరిషద్ 19 జిల్లాల సమగ్ర స్వరూప గ్రంథాలను అందుబాటులోకి తెచ్చింది. నల్గొండ జిల్లా 20 వ ప్రచురణ. మరి కొన్ని జిల్లాల సమగ్ర స్వరూపం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సంపుటాలు పూర్తయితే వివిధ రంగాల్లో



తెలంగాణ విశ్వరూపం ప్రదర్శితమయ్యే అక్షర సంపద అందుబాటులోకి వస్తుందని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య తెలిపారు.దాదాపు 435 పేజీలకు పైగా ఉన్న ఈ గ్రంథంలో నల్లగొండ జిల్లాకు సంబందించిన దాదాపు పలు చారిత్రక, సాహిత్య, నైసర్గిక స్వరూపం, విద్య, కళా, సాహితీ, రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలపై 45 మంది ప్రముఖులు రాసిన వివిధ వ్యాసాలున్నాయి. శాసనాల శాస్త్రి గా పేరొందిన బీ.ఎన్ శాస్త్రి రచించిన నల్లగొండ జిల్లా సర్వస్వం అనంతరం సమగ్ర రూపంలో తిరిగి తెలంగాణా సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం వెలువడిందాని వెంకటరమణ అన్నారు.సారస్వత పరిషత్తు ఇప్పటివరకు జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూలు, రాజన్న సిరిసిల్ల, వనపర్తి, నిజామాబాద్, సిద్దిపేట, ఆదిలాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, కరీంనగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య వృత్తిలో ప్రతిభ కనబరిచిన డాక్టర్లకు 16,000 రూ....పారితోషం

## వైద్యాధికారులకు రూపొందించిన కరదీపికను విడుదల... కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 16:**వైద్య వృత్తిలో పనిచేయడం చాలా గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు ఉద్దేశించి ఇమ్యునైజేషన్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.అంతేకాక రాష్ట్ర కుటుంబ, వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులకు ఉద్దేశించి రూపొందించిన కరదీపికను విడుదల చేశారు.అనంతరం ఆమె శిక్షణ కార్యక్రమానికి హాజరైన వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వైద్యవృత్తి అత్యంత పవిత్రమైందని, అలాంటి వృత్తిలో పనిచేయడం గొప్ప విషయం అని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం ఉదయం 9 నుండి 4 గంటల వరకు




ప్రభుత్వ వైద్యులు తప్పనిసరిగా ఆసుపత్రిలో ఉండి పనిచేయాలన్నారు .ఇకపై బాగా పనిచేసిన వైద్యాధికారులకు వారి పనితీరు ఆధారంగా ప్రతినెల ఒకరికి 16 వేల రూపాయల చొప్పున పారితోషకం అందజేస్తామని ప్రకటించారు.ఇందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామని, కమిటీ నిర్ణయించిన వారికి ఈ పారితోషకాన్ని ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. డాక్టర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని, వైద్యులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.కాగా ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యాక్సినేషన్ లో వచ్చిన కొత్త విషయాలు, వైద్యులు పాటించాల్సిన ప్రోటోకాల్ తదిత అంశాలపై పొందుపరచడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ ఓలు, ప్రోగ్రాం అధికారులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 16 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రములో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి - సాయిబాబా దేవాలయము యంత్ర - విగ్రహ - ప్రతిష్ట మరియు మహకుంభాబిషేక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు గణపతి పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి 18



నవంబర్ సోమవారం ఉదయం నుండి యంత్ర స్థాపన - విగ్రహ ప్రతిష్ట - ప్రాణ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరుగుతుంది

కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ స్వామి వారి కృప,కటాక్షాలు అందరిపై ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటగిరి మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,శ్రీ సాయి అయ్యప్ప చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనం ప్రారంభోత్సవంలో



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 16 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండలం ఘనపూర్ గ్రామంలో ఫ్.డి.ఎస్ మరియు ఎస్.డి.ఫ్ నిధులు 15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మత్స్య పారిశ్రామిక సహకార



సంఘంభవనం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సు వాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి.ఈ కార్యక్రమంలో చందూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికా రులు మత్స్యశాఖ అధికారులు,ప్రజలు పాల్గొన్నారు

# దెగ్లూర్ నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 16 తెలంగాణ పత్రిక**దెగ్లూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బిలోని తాలూకా సావళి,ఆర్,చిన్న ఆర్లి,డౌర్,కొండల్ వాడి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అసెంబ్లీ అభ్యర్థి నివర్తి రావు కు మద్దతుగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని ప్రజలు ఒకసారి ఆలోచించి ప్రభుత్వ



ఏర్పాటు కొరకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సిద్దిరాం పటేల్,మౌల సాబ్,అహ్మద్,సలీం,శ్రవణ్ ,నరహరి,మోహన్ ,రవి,ఫారూఖీ,సలీం,ఇమ్రాన్ ,షకీల్,నాయకులు, ఖలేఖ్,మనోహర్,వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా,లక్ష్మణ్,పవన్,అరున్,శంకర్,తోట రాజు,యమా రాములు,మధు సుధన్,గంగాధర్,మారుతీ భారి,సాయి లు,రాజు,ఆరిఫ్ ధన్రాజ్,షాహబ్ ,అజీమ్,రాయిన్ ,మన్నన్,ఖంరోద్దిన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

**మునగాల - ప్రతినిధి, నవంబర్ 16, (తెలంగాణ పత్రిక)**మునగాల మండలంలోని మొద్దుల చెరువు స్టేజ్ దగ్గర గల పిఎసిఎస్ ఆధ్వర్యంలోని సన్న వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులందరూ ప్రభుత్వం సూచించిన సన్న రకాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని క్వింటాకి రు. 2320 మద్దతు ధరతో పాటుగా ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ ని కూడా పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దీన దయాల్, మండల వ్యవసాయ అధికారి రాజు, సహకార సంఘం సిబ్బంది కోటయ్య రైతులు పాల్గొన్నారు.



# జాతీయ హైవే 161పై రోడ్డు ప్రమాదం

# అక్కడికక్కడే మహిళా మృతి

## సత్యమ్మ అక్కడికక్కడే మృతి 161 హైవేపై మృతురాలి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన-జాతీయ 161 హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్





టేక్మాల్ నవంబర్ 16: తెలంగాణ పత్రిక :టేక్మాల్ మండల పరిధిలోని బోడ్మట్ పల్లి 161 జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిందిన సంఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని బోడ్మట్ పల్లి గ్రామానికి చెందిన భవాని సత్యమ్మ 38 అనే మహిళ వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి పనులు ముగించుకొని తిరిగి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న టేక్మాల్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని సంఘటన స్థలాన్ని సందర్శించారు. నేషనల్ 161 హైవే అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి తిరిగి వచ్చేందుకుగాను నేషనల్ హైవే పై బోడ్మట్ పల్లి గ్రామ వద్ద వ్యవసాయ రైతులకు రోడ్డు దాటడానికి అండర్పాస్ బ్రిడ్జి లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం హైవే పైన ఐమాస్ట్ లైట్లు నేషనల్ 161 హైవే అధికారులు నిర్మించకపోవడం వల్ల పూర్తిగా చీకటిగా ఉండి రోడ్డుపై వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు పోతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నేషనల్ 161 హైవే పై రోడ్డుపై మృతదేహంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులందరూ బైఠాయించి ధర్నా చేపట్టారు. నేషనల్ హైవే పై భారీగా ట్రాఫిక్ జామ్. టేక్మాల్ ఎస్సై రాజేష్ మాట్లాడుతూ నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి మీ సమస్యకు పరిష్కారం చూపెడతానని హామీ ఇచ్చిన వినకుండా రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో నేషనల్ హైవేపై సుమారు గంటకు పైగా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గ్రామస్తుల సమస్యకు పరిష్కారం చూపెడతామని గ్రామస్తులకు చెప్పి ఆందోళనను విరమింప చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆళ్లపల్లి మండలంలో ఎస్టి గిరిజన మహిళ మిస్సింగ్



తెలంగాణ పత్రిక:నవంబర్:16:. ఆళ్లపల్లి: మండలం పాతూరు గ్రామ పంచాయతీలోని చెలగట్ట గ్రామానికి చెందిన ఎస్టీ కోయ గిరిజన మహిళ ఈసం.బిందు, (24)తండ్రి లక్ష్మయ్య, ఈనెల 15వ తారీకున మిస్సింగ్. వివరాల్లోకి వెళితే తండ్రి లక్ష్మయ్య ఆవేదన చెంది మాట్లాడుతు నిన్నటి రోజు15వతారీకు రోజున మా కూతురు మా వెంట తీసుకొని వెళ్లగా ఇప్పుడే వస్తానని చెప్పి బయ టకు వెళ్ళింది మరలా తిరిగి రాలేదు మా గ్రామ పంచాయతీలో ఆళ్లపల్లి మండలంలో మొత్తం వెతకగా ఎక్కడా కూడా జాడ రాలేదని ఆవేదన చెందుతూ తల్లిదండ్రులు.ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్లో మా కూతురు ఈసంబిందు, కనబడుటలేదని పిటిషన్ ఇవ్వగా ,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై రతీష్ కుమార్ తెలిపారు.

## ఆలయాల వద్ద రాజకీయాలు మానుకోండి:ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సూచన



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 16: వాస్తవానికి రథోత్సవనికి భక్తులు అధికంగా రావడం,కొంత మంది భక్తులు రథోత్సవాన్ని చూడాలనే తొందరలో వాహనాలను రోడ్డుకి ఇరువైపులా నిలపడం ద్వారా,మరో ముగ్గురు వ్రాంగ్ రూట్లో రావడం ద్వారా రద్దీకి కారణమైంది. రథోస్తవ సమయంలో పోలీసులు ఎక్కువ మంది పైకి వెళ్లడం వల్ల కింద ఈ సమస్య సంబవించదని భావిస్తున్నాం,కానీ కాంగ్రెస్ నాయకులను పంపి ప్రశాంత్ రెడ్డిని మాత్రమే అపరు అని భగవంతుని దగ్గర వుంది మాట్లాడటం తగదు.వాస్తవానికి టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్,నేను,ముత్యాల సునీల్ మేము కూడా దాదాపు 2 కిలోమీటర్లు నడిచి వెళ్ళమని ప్రశాంత్ రెడ్డి తెల్సుకుంటే బాగుంటుంది. దేవుని కోసం మనం వెళ్ళాలి కానీ మన కోసం దేవుడు ఆగదని ప్రశాంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని,కానీ ప్రశాంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలో పస లేదు. బహుశా అధికారం కోల్పోయిన తర్వాత వచ్చిన మొదటి జాతర కావున ప్రశాంత్ రెడ్డికి దర్పం లేకపోవడంతో ఇబ్బంది పడ్డరేమో.భవిష్యత్తులో కూడా మీకు ఇదే ఇబ్బంది వుంటుంది రాబోయే 4సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం వుంటుంది ఈ సమస్య తప్పదు.ఆలయాల వద్ద రాజకీయాలు మాట్లాడు ప్రశాంత్ రెడ్డి తన విలువలు తగ్గించుకోవద్దని, భవిష్యత్తులో ఆలయాల వద్ద వాస్తవాలు మాట్లాడాలని సూచిస్తున్నమనీ అన్నారు.

## కాంగ్రెస్ కూటమి మాటలు నమ్మొద్దు : ధన్‌పాల్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 16:కాంగ్రెస్ కూటమి మాయమాటలు నమ్మి మోసపోవద్దని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. భారతీయ మహాయుత కూటమి ఆధ్వర్యంలో బోకర్ తాలూకా పాలజ్‌లో బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌రావు చౌహాన్‌తో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటక, తెలంగాణలో అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తోందన్నారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్నెళ్లలోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. మోదీ పాలనలో ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలు అట్టడుగు ప్రజలకు అందుతున్నాయన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### -ఆదిబట్ల ఏఈ జనయ్యా

ఆదిబట్ల,నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):- ఆదివారం రోజున టిఎస్ ఐఐసి నాదర్గుల్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆదిబట్ల సెజ్ ఫీడర్ మీద 11కెవి లైన్ కు తాకే చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపడుతున్నందున స్వల్ప వ్యవధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ జనయ్యా శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమ్మలను ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు తొలగించడం జరుగుతుంది అన్నారు.దీనికి సంబంధించి ఆదిబట్ల సెజ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును అన్నారు.చెట్ల కొమ్మల తొలగింపు తోపాటు,మైనర్ మెయింటెనెన్స్ పనుల కార్యక్రమం చేపడుతున్నందున చేపడుతున్నందున విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని సూచించారు.ఈ విద్యుత్ అంతరాయమునకు వ్యాపారస్తులు,వ్యవసాయదారులు, ప్రజలు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



## లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును అధిగమించిన నల్గొండ జిల్లా ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో ఇప్పటివరకు 109 కోట్ల రూపాయల జమ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 16:ఈ వానకాలం ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యంతో పాటు, 4900 క్వింటాళ్ల సన్న ధాన్యం సైతం కొనుగోలు చేశామని ,ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 109 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేసినట్లు ఆమె వెల్లడించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను, ప్రతిరోజు తనతో పాటు ,అదనపు కలెక్టర్, పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీ చేస్తున్నారని, అంతేగాక ప్రత్యేక అధికారి సైతం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే అమ్ముకునేందుకు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందవచ్చని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలని ఉన్నాయని,ఇప్పుడు ఎలాంటి వర్షాలు లేనందున ధాన్యం కొనుగోలు ఊపందుకుందని ఆమె వెల్లడించారు .కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వర త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాల్సిందిగా ఆమె పునరుద్ఘాటించారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



హుజురాబాద్ నవంబరు 16 (తెలంగాణ పత్రిక): జమ్మికుంట పట్టణంలోని జమ్మికుంట ప్రెస్ క్లబ్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పాత్రికేయుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పత్రిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే .రాజేంద్రప్రసాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్ లు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాల్లో ప్రభుత్వాలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ పథకాలను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా ఉంటున్న జర్నలిస్టులు అనేకమంది కుటుంబాలను వదిలేసి వార్త సేకరణ ధ్యేయంగా అనేక ఒడిదొడుకులు, కష్టాలు ఉన్నా కానీ పేద ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో పత్రిక రంగాన్ని ఎంచుకున్న అనేకమంది సీనియర్ పాత్రికేయులు సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టి జర్న లిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలను కోరారు. రాష్ట్ర నాయకులు భూపతి సంతోష్ జిల్లా నాయకులు అరికిల్ల భానుచందర్, ఎండి ఖాజా ఖాన్, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, కండెం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందే పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలి

### జిల్లాలో 88 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు-పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు:కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 16: గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం గ్రూప్ -3 పరీక్షలపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె అభ్యర్థులకు పలు సూచనలు చేశారు ఈనెల 17, 18 రెండు రోజులు గ్రూప్-3 పరీక్షలు ఉంటాయి.నల్గొండ, మిర్యాలగూడ పట్టణాలలో గ్రూప్-3 పరీక్షలు నల్గొండలో 60, మిర్యాలగూడలో 28 ,మొత్తం 88 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు 17 న ఉదయం పేపర్ -1 10 గంటలకు ప్రారంభమై 12-30కు ముగుస్తుంది, మధ్యాహ్నం పేపర్-2 మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 5.30 గంటలకు ముగుస్తుంది.18వ తేదీ ఉదయం మాత్రమే పరీక్షలు ఉంటాయి.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష ఉంటుంది అభ్యర్థులు ఉదయం 8:30 గంటల కు ముందే పరీక్ష కేంద్రానికి రావాలి అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చిన తర్వాత బయోమెట్రిక్ ఇవ్వవలసి ఉంటుంది దీనికి కూడా సమయం పడుతుంది,అందువల్ల అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు రావాలి ప్రభుత్వం తరఫున గ్రూప్ -3 పరీక్షలకు ఎక్కువ బస్సులు ఏర్పాటు అభ్యర్థులు గంట ముందే పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలి అభ్యర్థులు వారి హాల్ టికెట్ తో పాటు, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్పోర్టు ,లేదా ఇతర ఫోటో కలిగిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా గుర్తింపు కోసం తీసుకురావాలి పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, లాగర్థమ్స్, వాలెట్లు,లూజ్ సీట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదు పరీక్షలు నిర్వహించే రెండు రోజులు నల్గొండ, మిర్యాలగూడ పరీక్ష కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు జిరాక్స్ కేంద్రాలను మూసి వేయడం జరుగుతుంది పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధిస్తామని వెల్లడించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్ ఈ టెలి కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## గిరిజనుల పై కేసులు ఎత్తివేయాలి.. బిఆర్ఎస్ యూత్-రవి నాయక్.



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 16:లగచర్ల ఘటనలో లంబాడీల పై పెట్టిన కేసులను ఎత్తివేసి జైలు నుంచి తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గుగులోతు రవి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫార్మా కంపెనీల పేరుతో ప్రభుత్వం అన్యాయంగా లంబాడీల భూములను గుంచుకొని ఎదిరిస్తే నిర్బంధించడం దారుణమన్నారు. గిరిజనుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడీలపై అణచివేత ధోరణి ప్రదర్శించడం తగదన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ సందర్శించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



మందమర్రి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):- పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా స్థానిక సోలార్ పవర్ ప్లాంట్ ను గైడ్ టీచర్ భీమ్ పుత్ర శ్రీనివాస్ నేతృత్వంలో సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ ప్లాంట్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్ రాజేష్ విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన సౌర విద్యుత్ ఉత్పత్తి విధానం, పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కాలుష్యం లేకుండా , తరుగులేని శక్తిగా సౌరశక్తి ఉపయోగంలోకి వస్తుందని, భవిష్యత్ పౌరులుగా ప్రకృతి వనరుల పట్ల అవగాహన పొందాల్సిన అవసరం ప్రతీ చిన్నారి బాధ్యతని తెలిపారు. గైడ్ టీచర్ భీమ్ పుత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ, తరగతి నాలుగు గోడలే కాదు అని, ప్రకృతి నుండి అపారజ్ఞానం పొందవచ్చునని, అందుకోసమే ప్రత్యక్ష పద్ధతిలో పాఠ్యాంశాల ద్వారానే నిజమైన జ్ఞానాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి ఉపాధ్యాయులు రవి, ఉమ, ఇన్నారెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన రైల్వే ఉద్యోగి కుటుంబానికి అండగా మజ్దూర్ యూనియన్...



హుజురాబాద్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):ఉప్పల్ ఎల్ సి గేట్ నం.13 దగ్గర విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన టి.ఆర్.డి ఉద్యోగి, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సభ్యుడు రంపీస శివ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎస్ సి ఆర్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సి.హెచ్. శంకర్ రావు ఆదేశాల మేరకు జమ్మికుంట బ్రాంచ్ నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని, బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, ఈరోజు. రూ.50 వేలు అందిచడం జరిగింది. అంత్యక్రియల నిమిత్తం సీసీఎస్ యాజమాన్యం రూ. 10 వేలు అందజేశారు. సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్, శివ కుమార్ కుటుంబానికి, మజ్దూర్ యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ బ్రాంచ్ కాజీపేట సెక్రెటరీ ఇల్లెందుల రాజేందర్ జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ ఉప్పల రాజయ్య, కార్యదర్శి బచ్చలి.శ్రీనివాస్ బ్రాంచ్ ట్రెజరర్ ఎ.సాంబరాజు వైస్ చైర్మన్ జి క్రాంతి కుమార్ అసిస్టెంట్ సెక్రటరీ బి మొండయ్య బ్రాంచి కోకన్వీనర్ ఎస్ ప్రవీణ్ నాయకులు ఎన్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలి

మందమర్రి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను మండలంలో పకడ్బందీగా నిర్వహించాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. శనివారం ఆయన మండలంలోని అందుగుల పేట, బొక్కల గుట్ట, పులి మడుగు గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి సర్వే నిర్వహిస్తారన్నారు. గ్రామస్థులు తమ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ,ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలందరూ సర్వేకి సహకరించాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాలలోని నర్సరీలను ఆయన సందర్శించారు. నర్సరీలో మొక్కల పెంపకం పటిష్టంగా చేపట్టి, వాటిని సంరక్షించాలని, మొక్కలకు నీరు సమృద్ధిగా పట్టించాలని వన సేవక్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## - పెబ్బేరు మండల గౌడ సంఘం, ప్రభుత్వానికి విజ్ఞప్తి

పెబ్బేరు, నవంబర్ 16( తెలంగాణ పత్రిక):కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన,టాడి కార్పొరేషన్ కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని,పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. టాడి కార్పొరేషన్ ఉద్దేశం వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకురావడం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం. కానీ నిధుల కేటాయింపు సరిగా లేకపోవడంతో ఆ పని చేయడం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాదులోని నెక్లెస్ రోడ్‌లో నీరా కేఫ్ నిర్మించారని అన్నారు. ఇది రాష్ట్ర గీత కార్మికులందరి ఆస్తి అన్నారు. ఇది టూరిజం శాఖ ఆధీనంలో ఉండడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే టాడీ కార్పొరేషన్ కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన యంత్రాలు, కట్టిన భవనం, నిరుపయోగంగా ఉంటుందన్నారు. దీనిని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు పెట్టి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వృత్తి చేసే వారందరికీ



ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టులు త్వరగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు కల్లుగీత కార్మిక సంఘం కృషి చేస్తుందన్నారు.ఈ తొమ్మిది నెలల కాలంలోవృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు 8 కోట్లు వెంటనే ఇవ్వాలని,560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదుఎకరాల భూమి ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోగౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు వజగౌని ఉమేష్ గౌడ్, కోశాధికారి రంగ స్వామి గౌడ్,, బాలరాజ్ గౌడ్ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, దళితులు, గిరిజనుల పై మీరు చేసింది అరాచకం కాదా.?

## - కేటీర్ వైఖరి చూస్తే నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదు.- షాడో ముఖ్యమంత్రిగా 10సం “రాలు నువ్వు చేసింది అరాచకం కాదా...?- నేరెళ్ల ఘటన దేశాన్ని కూదిపేసినా, కేటీర్ కుటుంబాన్ని కుదిపేయలేదు.- మిమ్ములను చూసి ప్రజాస్వామ్యమే సిగ్గు పడుతుంది.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 16: రాజ్యలక్ష్మి జిల్లా సిరిసిల్ల పట్టణంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ షాడో ముఖ్యమంత్రిగా 10సం “రాలు నువ్వు రైతులు, దళితులు, గిరిజనుల పై చేసింది అరాచకం కాదా.? అని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కె. కె మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. సెగచర్ల ఘటన పై సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీర్ వ్యాఖ్యలు, తీరును నిరసిస్తూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కే కే మాట్లాడుతూ,కేటీర్ తీరును చూస్తే నవ్వాలో, ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు.మీ ఇసుక ధన దాహానికి నేరెళ్ల ఘటన నిలువెత్తు సాక్షం కాదా..?అప్పుడు ప్రాథమిక హక్కులు, పౌరహక్కులు గుర్తుకు రాలేదా.? అని ప్రశ్నించారు.మీ ఇసుక ధన దాహం కోసం, ఇసుక లారీల కింద ఎంత మంది ప్రాణాలు బలైయ్యాయో మరిచి పోయావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మీ ఇసుక వ్యాపారాన్ని ప్రశ్నించిన దళితులను మీ పోలీస్ లతో చిత్రహింసలు పెడితే, నేటికి వారి పరిస్థితి దయనియంగా ఉందన్నారు.ఖమ్మంలో మిర్చి రైతులను, గిరిజన మహిళలను జైల్లో పెట్టినప్పుడు, సిరిసిల్ల హాస్టల్లో గిరిజన విద్యార్థి త్రి అనుచరుడు చేసిన అకృత్యానికిప్డడప్పుడు పౌరహక్కులు, ప్రాథమికపెట్టినప్పుడు, సిరిసిల్ల హాస్టల్లో గిరిజన విద్యార్థి పై ని అనుచరుడు



చేసిన అకృత్యానికి పాల్పడ్డప్పుడు పౌరహక్కులు,ప్రాథమిక హక్కులు గుర్తుకు రాలేవా ? ప్రభుత్వాన్ని కూల్చాలే నేను అధికారంలో కూర్చోవాలె ఇదే నీ యావ తప్ప, ప్రజల గురుంచి ఆలోచనే లేదని దుయ్యబట్టారు.మిమ్ములను చూసి ప్రజాస్వామ్యమే సిగ్గు పడుతుందని, కుట్రలు చేయడం మానుకోవాలని లేకుంటే ప్రజలే బుద్ధి చెప్పుతారని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ వేల్మల స్వరూప,పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,గ్రంధాలయ ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ, గడ్డం నర్సయ్య, నేరెళ్ల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండపేట శివయ్య స్వామి క్షమించు

## - విగ్రహం దగ్గరలోనే చెత్త డంపింగ్- కార్తీక పౌర్ణమి రోజు భక్తుల అసహనం -పట్టించుకోని ఆలయ ఈ.వో., పాలకవర్గం సభ్యులు-అభయ ఆంజనేయ ఆలయం చుట్టు అపరిశుభ్రత





ఆమనగల్లు నవంబర్ 16 (తెలంగాణ పత్రిక) భక్తులకు ఇలవేల్పు దైవంగా విరాజిల్లుతూ, కొలిచి మొక్కుతే కొంగుబంగారంగా నిలుస్తోంది. ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం. ఈ ఈ హనుమాన్ దేవాలయానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు శని ,మంగళ, శుక్ర వారాల్లో పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని, రాత్రిపూట ఇక్కడే నిద్ర చేస్తారు. దీంతో వారి శరీరక ,మానసిక రుగ్మతలు నశించడంతో పాటు వారు కోరుకున్న కోరికలు నెరవేరుతాయనేదినేది ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇంత పెద్ద చరిత్ర గలిగిన ఈ ఆలయం కార్యనిర్వహణ అధికారి నిర్లక్ష్యం, ఇటు ఆలయ పాలక వర్గం పట్టించుకోకపోవడంతో అపరిశుభ్ర వాతావరణం చోటు చేసుకుంటుంది. ఈ ఆలయ పరిధిలో అత్యంత శక్తివంతమైన హనుమాన్ విగ్రహం, పక్కనే శివుని విగ్రహం, అతి సమీపంలోనే కొలువైన నిలువెత్తు 21 అడు గుల శివుని విగ్రహం, వెంకటేశ్వర స్వామి ,పులి పై కొలువుదీరిన మహాలక్ష్మి అమ్మవారు దర్శనమిస్తుంటారు. దర్శనం కోసం వచ్చిన భక్తులు మనస్ఫూర్తిగా దేవుళ్ళని మొక్కుకొని కోరికలు తీర్చమని కోరుకుంటారు. అలాంటిది ఆలయ సమీపంలోనే ముఖ్యంగా శివుని ,వెంకటేశ్వర స్వామి అమ్మవారి ఆలయం ముందే చెత్త డంపింగ్ చేయడంతో దర్శనం కోసం వచ్చిన భక్తులు తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆలయం చుట్టూ డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని చెత్తను అక్కడినుండి నేరుగా సుదూర ప్రాంతాన్ని తరలించి అక్కడ వేస్తే బాగుంటుందని భక్తులు అంటున్నారు. ఎంతో పరమ పవిత్రంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ముందు చెత్త దర్శనం కావడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అలాగే ఆలయ ముందు చెత్త వేయడమేంటని భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఆలయ ఈవో , పాలకమండలి సభ్యులు పట్టించుకోని చెత్తను స్వామివారి ముందు వేయకుండా సిబ్బందికి సూచించాలని వారు కోరుతున్నారు. ఇలాగే కొనసాగితే భక్తుల విశ్వాసం సన్నగిల్లడంతో పాటు భక్తుల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు అంటున్నారు. పాలకమండలి ఏర్పాటు పై ఉన్న శ్రద్ధ ఆలయ పరిశుభ్రత లేకపోవడం కోసమెరుపు.

# అర్హులైన ప్రతి గీత కార్మికుడికి మోపెడ్‌లు ప్రభుత్వం పంపిణీ చేయాలి

## - తాడిచెట్టుపై నుండి పడి మృతి చెందిన కుటుంబాలకు 10లక్షలు ఇవ్వాలి..
## - కాటమయ్య రక్షణ కవచం కిట్లను జాగ్రత్తగా వాడాలి..
## - విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ గౌడ్..

చిగురుమామిడి,నవంబర్ 16(తెలంగాణ పత్రిక): అర్హులైన ప్రతి గీత కార్మికుడికి మోపెడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో పడాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క కల్లుగీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కవచంకిట్లు అందజేయాలని కోరారు.అన్ని గ్రామాల్లోని కల్లుగీత కార్మికులను గుర్తించి కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీలో జాప్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన అందజేయాలని వారు కోరారు. అన్ని గ్రామాల్లో కాటమయ్య రక్షణ కవచం వాడే పద్ధతి పై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనిపేర్కొన్నారు.తాడిచెట్టు పై నుండి పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన కల్లుగీత కార్మికులకు 10లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో చాలామంది భాదిత కుటుంబా లకు ఎక్స్గ్రేషియా అందలేదని వెంటనే పాత బకాయిలను విడుదల చేయాలనిమంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి తాటి ఈత వనాలను ఏర్పాటు చేయాలని, అందుకు బోర్లు వేసేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని శ్రీనివాస్ కోరారు. కాటమయ్య రక్షణ కవచాల కిట్లను తీసుకున్న కల్లుగీత కార్మికులు అందరూ వినియోగించాలని ఎవరు నిర్లక్ష్యంగా వదిలివేయవద్దని శ్రీనివాస్ చెప్పారు.



# గ్రూప్-3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్ -3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్మాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 15 వేల 38 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారి, పోలీస్ నోడల్ అధికారి, దీజియన్ కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్స్ జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:80 గంటలు, మధ్యాహ్నం 2 గంటల లోపు పరీక్ష కేంద్రానికి రావాలని, ఉదయం 9:80 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్/ డిజిటల్ గడియారాలు, బ్లూటూత్‌లు లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్ టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓ.ఎం.ఆర్. విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 8 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 18వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3 పరీక్షలు ఉంటాయని, ప్రతి పేపర్ 150 ప్రశ్నలు కలిగి 150 మార్కులకు ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:80 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓ.ఎం.ఆర్. షీట్‌లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.



# వలిగొండమండల పరిధిలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి

వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 16. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పలు గ్రామాలలో 9 కోట్ల 21 లక్ష రూపాయలు నిధులతో బీటీ రోడ్లు శంకుస్థాపన చేసిన బోనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి. మొదటగా వలిగొండ మండలం కంచన పెల్లి. ఎర్రంబెల్లి. వయా ఏడుమొట్ల భాయ్ ఐదు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు మూడు కోట్ల ముప్పై ఆరు లక్షల రూపాయలు నిధులు కేటాయించి కాంచనపల్లి వద్ద శంకుస్థాపన చేసినారు. కెర్చుపెల్లి నుండి మొగిలి పాకకు రెండు కిలోమీటర్ల రెండు పాయింట్లు బీటీ రోడ్డుకు ఒక కోటి 88 లక్షల రూపాయలు నిధులతో కెర్చుపెళ్ళి వద్ద శంకుస్థాపన చేసినారు. వలిగొండ నుండి తొర్రూరు రోడ్డుకు అనుకోని దగ్గర ముద్దాపురం కు వెళ్లే రోడ్డు రెండు కిలోమీటర్ల ఐదు పాయింట్లు బీటీ రోడ్డు కు రెండు కోట్ల 35 లక్షల రూపాయలు కేటాయించి ముద్దాపురం వద్ద శంకుస్థాపన చేసినారు. లోతుకుంట నుండి తొర్రూరు మెయిన్ రోడ్డు వరకు ఒక కిలోమీటర్లు బ్యాటీ రోడ్డుకు ఒక కోఠి 62 లక్షల రూపాయలు నిధులు కేటాయించి లోతుకుంట దగ్గర స్థాపన చేసినారు .



ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. మండల నాయకులు. అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో గ్రామ శాఖ ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామానికి ప్రతి గల్లీలో సిసి రోడ్లు బిటి రోడ్లు ఏర్పాటు చేసుకుందామని ఇంకా ఏమైనా మౌలిక వసతులు కావలసి ఉంటే మాకు సమాచారం ఇవ్వాలని పార్టీలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధిలో పాల్పంచుకుందామని మాట్లాడినారు.

# పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో అంతర్భాగం

## రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 16: పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యం లో అంతర్భాగమని రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాలలో తెలంగాణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన “నల్గొండ జిల్లా సర్వస్వం” ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన నవంబర్ 16 ను జాతీయ పత్రికా దినోత్సవం గా పరిగణిస్తూ దేశవ్యాప్తంగా పత్రిక దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులు, సంస్థలు, ప్రజలకు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పత్రికా స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని, దేశంలో ప్రజాస్వామ్యం పొందుతున్న వారందరికీ, కోరుకుంటున్న వారందరికీ ప్రజాస్వామ్యం ఇంకా ఫరిఢవిల్లాలనుకునే వారందరికీ పత్రికా స్వేచ్ఛ అవసరమని అన్నారు. పత్రిక వృత్తిలో ఉన్నావారందరూ పత్రికా దినోత్సవాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, పత్రికలకు స్వేచ్ఛ లేనప్పుడు అది ప్రజాస్వామ్యం కానేరదని, నిరంకుశ పాలన అవుతుందని చెప్పారు.పత్రికా రంగానికి సంబంధించి భారతదేశంలో నేడు పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని,ఇందుకు ఉదాహరణ ఇటీవల మధ్యప్రదేశ్,ఉత్తర ప్రదేశ్ లలో ఒక్కొక్క జర్నలిస్ట్ చనిపోవడం అని తెలిపారు.దీనిని బట్టి పత్రికా స్వేచ్ఛ మనగడ ప్రశ్నార్థకమైందని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై అనేక ఆటంకాలు వస్తున్నాయని, దీనిని ఎదిరించి కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.పత్రికా రంగానికి ప్రజల అండదండలు కొనసాగితే తప్ప పత్రికా రంగానికి మనుగడ లేదని చెప్పారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు నల్గొండ జిల్లా సర్వస్వాన్ని రూపొందించి విడుదల చేస్తున్నదని,గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాలలో సారస్వాలు వచ్చినప్పటికీ తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన నల్గొండ జిల్లా సారస్వము సమగ్రంతో కూడుకొని ఉందని ,తెలంగాణ సారస్వత పరిషత్తు తీసుకువచ్చిన ఈ గ్రంథంలో అన్ని అంశాలను పొందుపరిచారని భావిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సారస్వంత పరి షత్తు ను అభినందించారు.





# డీసీసీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు కుటుంబాలకు వెలిచాల పరామర్శ

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక) :కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు కే. హనుమంతరావు అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శనివారం పరామర్శించారు. కరీంనగర్ లోని హనుమంతరావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. హనుమంతరావు మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హనుమంతరావు డీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎంతో మంచి పేరు సంపాదించారని కొనియాడారు. నాయకులు, కార్యకర్తలు పట్ల ఆయన ఎంతో అభిమానం చూపించేవారని గుర్తు చేశారు. అలాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ లో సీనియర్ జర్నలిస్టు, వీ6 వెలుగు నెట్వర్క్ ఇన్చార్జి, బ్యూరో చీఫ్ చిల్ల మల్లేశంను వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. మల్లేశం తండ్రి లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాజేందర్ రావు అల్గునూర్ లోని వారి నివాసానికి వెళ్లి చిల్ల మల్లేశంను పరామర్శించారు. లక్ష్మయ్య మృతి గల కారణాలను మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మయ్య మృతదేహం వద్ద వెలిచాల రాజేందర్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు నివాళులర్పించారు. రాజేందర్ రావ్ వెంట కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గోపు మల్లారెడ్డి, కాల్వ మల్లేశం, కంది లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



# రూ.500 బోనస్ తో నిజమైన రైతుకు లబ్ధి

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం-బోనస్ వల్ల రైతుకు ఒక ఎకరాకు దాదాపు పదివేల రూపాయల లబ్ధి**

**రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు-- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**



కేసముద్రం (ప్రతినిధి, నవంబర్ 16(తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని,వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని,500 రూపాయల బోనస్ తో నిజమైన రైతుకు ఒక ఎకరాకు దాదాపు పదివేల రూపాయల వరకు లబ్ధి చేకూరుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఉన్నారు.ప్రాథమిక వ్యవసాయ సంఘం ధనసరి ఆధ్వర్యంలో ధనసరి ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు మర్రి రంగారావు అధ్యక్షతన పెనుగొండలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం,కేసముద్రం మండలంలో 10 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టుగా వారు తెలిపారు.సాధారణ పరిధాన్యానికి క్వింటాల్కు కనీసం మద్దతు ధర రూపాయలు 2300 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని అదేవిధంగా సన్నవ రకం వరి ధాన్యానికి 2,320 తో పాటుగా 500 బోనస్ తో కలుపుకొని,రూపాయలు 2,820 చేసినందున ప్రతి రైతు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని వారు తెలిపారు.కావున రైతు సోదరులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల మాత్రమే ధాన్యం విక్రయించాలని వారు కోరారు.అదేవిధంగా రైతు సోదరులు ధాన్యం కొనుగోలు సెంటర్కు ధాన్యం తీసుకొచ్చేముందు, వారి ధాన్యానికి వారి పంట క్షేత్రాల వద్దనే ఆరబోసుకొని మట్టి పెళ్లలు, చెత్తా చెదారం లేకుండా 17%లోపు తేమ వచ్చేటట్టుగా చూసుకొని,కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని వారు సూచించారు. ఈ వాన కాలంలో దాదాపు 95% రైతులు సన్న ధాన్యాన్ని సాగు చేశారని,తద్వారా ఎక్కువ మంది రైతులకు 500 రూపాయల బోనస్ పొందడం ఆనందంగా ఉ ందని తెలిపారు.రైతులు వర్షాకాలం సీజన్ కాబట్టి,ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ సీట్లు, గన్ని బ్యాగులు తగినన్ని అందుబాటులో ఉంచాలని వారు కోరారు.ప్రతిరోజు సెంటర్ ఇంచార్జి,ఆర్రైవల్ రిజిస్టర్ ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని,ప్రతిరోజు తేమశాతాన్ని చెక్ చేసి,రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కార్యక్రమాన్ని చేపట్టాలని వారు కోరారు.ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలగ కుండా, ట్రాన్స్పోర్టేషన్



చేయాలని వారు తెలిపారు.కేసముద్రం మండలంలో ఈ సంవత్సరం వారాకాలం సీజన్లో 11,914 ఎకరాల వరి సాగు విస్తీర్ణం జరిగిందని,సన్న రకం 11,474 ఎకరాలు 440 ఎకరాలలో సాగు అయినట్లుగా తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ, మరినాణ్యత ప్రమాణాల మీద,రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా,రైతులను ఉద్దేశించి,ధనసరి సొసైటీ అధ్యక్షులు మర్రి రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కేసముద్రం గంటా సంజీవరెడ్డి మరియు,పి ఎస్ ధన్యవైస్ ప్రెసిడెంట్ అల్లం నాగేశ్వరరావు,కే సముద్రం సహకార సంఘం ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి , పలుసలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో, కేసము ద్రం డిప్యూటీ తాసిల్దార్ ఎర్రయ్య,మండల వ్యవసాయ బి.వెంకన్న,జిల్లా సహకార సంఘం అధికారి అజయ్,పిఎసిఎస్ సీఈవో మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు వెంకన్న, బండారు దయాకర్,మదిగిరి సాంబయ్య, దస్రు నాయక్, డైరెక్టర్లు అయూబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,తాళ్లపల్లి అశోక్,సొసైటీ డైరెక్టర్లు,ఆయా గ్రామాల రైతు సోదరులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాంశెట్టి నరేందర్



మందమర్రి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): -ఐఎన్టియుసి అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గా ఏరియాలోని కేకే 5గనిలో చైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న రాంశెట్టి నరేందర్ మరోమారు నియమితులయ్యారు. ఈ మేరకు యూనియన్ జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి, సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ లు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మరోసారి యూనియన్ కేంద్ర కమిటీలు బాధ్యతలు అప్పగించారని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఆహార్నిశలు కార్మికుల సమస్యలపై పోరాడుతూ, వారి న్యాయమైన హక్కుల సాధనకు కృషి చేస్తూ, యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు రెండవ సారి అవకాశం ఇచ్చినందుకు యూనియన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సెక్రెటరీ జనరల్, రాష్ట్ర ఇంధన వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మికుంట నగరం లో అట్రాసిటీ కేసు పై ఏసిపి విచారణ

### హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్



హుజురాబాద్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మరియు నగరం గ్రామాలలో కులం పేరుతో దూషించినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి శనివారం విచారణ చేపట్టారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని పద్మశాలి వాడలో నివాసం ఉంటున్న ఈర్ల రజిత ను తన ఇంటి పక్కన నివాసముంటున్న మడిపల్లి అనిల్ అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేయగా శనివారం ఏసిపి విచారణ చేపట్టారు. అలాగే మండలంలోని నగరం గ్రామంలో కప్పంపల్లి లలిత అనే మహిళ తనను కులం పేరుతో దూషించిందని అదే గ్రామానికి చెందిన పాశికంటి రాణి తిరుపతి ల పై ఫిర్యాదు చేయగా శనివారం ఏసీపీ గ్రామంలో విచారణ చేపట్టారు.

## ఆఫీసర్స్ ఎరువుల దుకాణాలు తనిఖీ..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 16: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం కేంద్రంతో పాటు హనుమాన్ నగర్ తండాలో ని చెరువులు పురుగుమందుల దుకాణాలను ఎడిఎ శ్రీనివాస్, ఎంఎఒ తో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. ఎరువులను పిఒఎస్ యంత్రంతో నే విక్రయించాలని ఫెర్టిలైజర్స్-పెస్టిసైడ్ షాపుల నిర్వాహకులకు సూచించారు. స్టాక్ రిజిస్టర్లను బిల్ బుక్ లను 0 ఫామ్ లను పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమాలలో ఆయా షాపుల నిర్వాహకులు వేముల బాబ్జి తదితరులు ఉన్నారు.

## ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా గాజుల రవి నియామకం



చిగురుమామిడి,నవంబర్16(తెలంగాణ పత్రిక):కరీంనగర్ ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా గాజుల రవి నియామకమైనట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ తెలిపారు.శనివారం చిగురుమామిడి మండల కేంద్రం లో సమీక్షా సమావేశం నిర్వహించి,రవి ని ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.మహాత్మ జ్యోతిరావు ఫూలే అంబేద్కర్ కాన్షిరాముల మార్గంలో నడుస్తానని తెలిపారు.జిల్లావ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## కామారెడ్డిలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16: మహిళా పిల్లల,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం లో భాగంగా వికలాంగులకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్(రెవిన్యూ) వి.విక్టర్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికలాంగులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, కార్యాలయ సిబ్బంది వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల సాధనకై 20వ తేదీన జరిగే సమ్మె విజయవంతం చేయండి

ధర్మసాగర్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధనకై తెలంగాణ కార్మికులందరు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన బీహార్ మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ ఒరిస్సా వారిని తరిమికొట్టుటకు మన తెలంగాణ కార్మికులకు పని కల్పించడం కోసం మన రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు దరిపెల్లి చేంద్రం రాష్ట్ర కమిటీ నాయకులు జిల్లాల అధ్యక్షులు జిల్లా నాయకులు మండలాల నాయకులు గ్రామ కమిటీల నాయకులు కార్మిక సోదరులందరు కలసి తేదీ నవంబర్ 20 వ తేదీ బుధవారం రోజున 10 గంటలకు కరుణాపురంబస్టాండ్ నందు సమ్మె నిర్వహించడం జరుగుతుందని 10 రంగాల కార్మికులు అందరూ ఈ సమ్మెలో పాల్గొనాలని పొరుగు రాష్ట్ర వలస కార్మికులను తరిమికొట్టాలని వెల్ఫేర్ ప్రవేటు పరం చెయ్యద్దని ప్రమాద ప్రమాదంలో మరణించిన వారికి 10లక్షలు ప్రమాద బీమా ఇవ్వాలనీ భవన నిర్మాణ కార్మికుడిని వెల్ఫేర్ బోర్డు కు చైర్మన్ గా నియమించాలనీ సంక్షేమ పథకాలు ప్రతీ కార్మికునికి అందాలంటే ఈఎస్ఐ



హాస్పిటల్ సౌకర్యం కల్పించాలనీ కార్మికునికి జీవితకాలం లేబర్ కార్డు కొనసాగించాలనీ లక్షలాది కార్మికులు వచ్చి సమ్మెలో పాల్గొని కార్మికుల సత్తా ఏమిటో తెలియాచెయ్యాలనీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలు మండల కమిటీలు గ్రామ కమిటీలు 10 రంగాల కార్మికులు అందరూ మన హక్కులను సాధించుకోవడానికి ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## జాతీయ పత్రికా దినో త్సవం సందర్భంగా సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరకులు పంపిణీ

### సిర్పూర్(టి)ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్

సిర్పూర్ టౌన్ కాగజనగర్ నవంబర్ 16,తెలంగాణ పత్రిక :సిర్పూర్ టి మండలంలో శనివారం రోజున జాతీయ పత్రిక దినోత్సవం సంద ర్భంగా సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లాఖాన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పం పిణీ,ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు రాజశేఖర్,నిరటి శ్రీధర్,శంకర్,తులసిదాస్,మొహ మ్మద్ కబీర్అహ్మద్,డోంగ్రే రవీందర్, జాడే అనిల్ లతో కలిసి మేదర్ వాడ లోని శనిగరపు పోసక్క(60)గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందడంతో శనిగరపు పోసక్క కుమారులు వెంకటేష్,మల్లేష్ లకు25 కేజీల బియ్యం బస్తాతో పాటు (కిరాణం)ఒక నెలకు సరి పడా నిత్యవసర సరుకులు అందజేసిన అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లాఖాన్ మాట్లాడుతూ సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ నుండి



నిరుపేదలకు ఏదో చిన్నసహాయచేస్తున్నామని,రానున్న రోజుల్లోనిరు పేదల నుగుర్తించిఏదో ఒకరకంగాసహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని అన్నారు, రాజశేఖర్,నిరటి శ్రీధర్,శంకర్తులసి దాసు,మొ హమ్మద్ కబీర్ అహ్మద్, రవీందర్,జడే అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదన్మోహన్ జయంతి వేడుకలు

**- సిద్దిపేటలో మదన్మోహన్ విగ్రహం ఏర్పాటు చేస్తాం**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మార్గ సతీష్ కుమార్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(తెలంగాణ పత్రిక): మాజీ మంత్రి, స్వర్గీయ అనంతుల మదన్మోహన్ 93వ జయంతి వేడుకలను సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ అనంతుల మదన్మోహన్ తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమానికి నాయకత్వం వహించి.. 1969లో తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన గొప్ప మహనీయుడు అని చెప్పారు. సిద్దిపేట ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా 20 సంవత్సరాలు సుధీర్ఘమైన సేవ అందించారని, సిద్దిపేట ప్రాంతానికి చేసిన అపూర్వమైన సేవలు కొనియాడారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందిఅంటే.. కేవలం మదన్మోహన్ కృషి ఫలితమే అని చెప్పక తప్పదని అన్నారు. ఆయన సుమారు 15000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన గొప్ప మహా నాయకుడన్నారు. ఆయన మన రాష్ట్రానికే కాదు దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆయన చేసినటువంటి సేవలు, కృషి, పట్టుదల ఆయన లేని లోటు నేటికీ కాంగ్రెస్ పార్టీలో కనబడుతుంది. సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి మదన్మోహన్ మాత్రమే అని చెప్పాలి.. ఆనాడు చేసిన అభివృద్ధి నేటికీ మన కళ్లకు కనబడుతుందని చెప్పారు. సిద్దిపేటలో 100 పడకల ఆసుపత్రి, ప్రతి మండలానికి పశు వైద్యశాలలో కరెంటు, రోడ్లు వేయించిన మహా నాయకుడని కొనియాడారు. మదన్మోహన్ చేసినటువంటి సేవలు అభివృద్ధి సంక్షేమం కూడా ఇలాంటి నాయకుడిగా చూడలేమని.. అలాంటి గొప్ప వ్యక్తి మదన్మోహన్ అని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కాంగ్రెస్ అంటేనే మదన్మోహన్... సిద్దిపేట అంటే మదన్మోహన్ అడ్డా అని... మదన్మోహన్ అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆయన చేసినటువంటి కార్యక్రమాలు ప్రజా సంక్షేమానికి, రైతుల కోసం ఎంతో కృషిచేసిన గొప్ప నాయకుడని కొనియాడినారు. ఆయనఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేసిసిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి చేపడుతుందని ఈ సందర్భంగా చెప్పారు. సిద్దిపేటలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసి.. వచ్చే జన్మదిన వేడుకల అక్కడే జరుపుతామని చెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పసుపునూరి కిరణ్ కుమార్, దాస అంజయ్య, నాయిని నరసింహారెడ్డి, రామచందర్ గౌడ్, నర్సింగ్ యాదవ్, బింగి యాదగిరి, మల్లేశం,జిగురి మారుతి, వెంగళ సుధీర్, అశోక్, లడ్డు, వర్ధన్, పుల్లూరు మాజీ ఎంపీటీసీ సంతోషి, స్నేహ, స్రవంతి, పిడిశెట్టి నర్సింలు, వెంగళ సుధీర్లు ఆయన గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం నిరంతరం ఆదుకునే విధంగా చర్యలను చేపడుతుందన్నారు రుణమాఫీలో డిసెంబర్ నెలలో రెండు లక్షలపై జిల్ కు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీని చేస్తుందని అన్నారు సాంకేతికపరంగా ఆగిపోయిన కొంతమంది రైతుల రుణమాఫీని ప్రభుత్వం పరిశీలించి వారికి రుణమాఫీ అయ్యే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు రైతు భరోసా కూడా ప్రభుత్వం రైతులకు డిసెంబర్ లోనే ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఐకెపి సహకార సొసైటీ కేంద్రాలలో వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు సన్నబడ్లకు బోనస్ కూడా వెంటవెంటనే చెల్లించడం జరుగుతుందన్నారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతుల పట్ల ముసలి కన్నీరు కార్చుతూ తిరుగుతున్నారని వారిని నమ్మవద్దన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల సానుకూల దృక్పథంతో



ఉన్నారన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డిడైరెక్టర్లు గంటచిన్న లక్ష్మి శెట్టిపల్లి బాలయ్య సూడిద రాజేందర్గణపతి మిండేటి శ్రీనివాస్లక్ష్మారెడ్డి జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి నాయకులు రోడ్డ రామచంద్రం కొత్తపల్లి దేవయ్య చెన్ని బాబు బాలు యాదవ్ వెంకటేష్ మూర్తి సతీష్ రాములు ఎండి ఇమామ్ రాజయ్య భాస్కర్ రాథోడ్ పాల్గొన్నారు

## తుంగతుర్తి నియోజకవర్గ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఎన్నికైన షేక్ జానీ



తుంగతుర్తి : నవంబర్ 16. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి నియోజకవర్గ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా నూతనంగా ఎంపికైన షేక్ జానీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తమ ఎంపిక పట్లహర్షం వ్యక్తం చేశారు. తన ఎన్నిక పట్ల కృషిచేసిన గౌరవ నీయులైనటువంటి జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్, మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెంటాల. కరుణ కుమార్, రాష్ట్ర కార్యదర్శి డి. ఎస్. యాదవ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, మీడియా న్యూస్ చానల్స్ మిత్రులకు మరియు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే యూట్యూబ్ మీడియా చానల్స్ మిత్రులను ఎవరైనా అవమాన పరిచిన.

కించ పరిచే విధంగా మాట్లాడిన మరియు ఎవరైనా దాడులకు, బెదిరింపులకు. పాలు పడినావారి పట్ల కఠిన చర్యలు తీసు కుంటానని తెలియజేశారు. మరియు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను నిర్భయంగా ఛానల్ ద్వారా వార్తలను పెట్టి ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తానని వారు ఈ సందర్భంగా తెలియ జేశారు.

## డి ఏ పి ధరలు పెంచడం దారుణం తాటికొండ సీతయ్య



తుంగతుర్తి : నవంబర్ 16.( తెలంగాణ పత్రిక) ప్రతినిధి: తుంగ తుర్తి నియోజకవర్గ షేక్ జానీ.డిఏపి ధరలు పెంచడం దారుణం తాటి కొండ సీతయ్య ఎక్స్ ఎం పీపీ బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు కేంద్రం డి ఎపి ఎరువుల ధరలు బస్తా కు 300 రూపాయలు పెం చడం వలన రైతాంగం పై మూలిగే నక్క పై తాటి పండు పడ్డ చందంగా ఉందని అన్నారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతు కు వ్యవసాయం పెను భారంగా మారిందన్నారు. తుంగతుర్తి బి ఆర్ ఎస్. పార్టీ కార్యాలయం నందు మాట్లాడుతూ పంట పెట్టుబడి సాయం అందక. రుణ మాఫీ కాక పోవడం. విద్యుత్ సరఫరా సరిగా లేక పోవడం వలన సాయం కరువైన వ్యవసాయం అనే తీరుగా రైతాంగం అప్పుల భాధ తో క్రుంగి పోతు తప్పని సరి పరిస్థితుల్లో వ్యవసాయం చేస్తున్నారని. గత కెసిఆర్ ప్రభుత్వం లో వ్యవసాయం పండుగ లాగ సాగిందని ఈ సంవత్సరం కాలంగా భారంగా మారిందని ఇలాంటి తరుణం లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం డిఏపి ఎరువుల పై ధరలు పెంచడం వలన ఇంకింత భారమైతదని. అందుకే పెంచిన డి ఏ పి ధరలను తగ్గించి రైతు పై భారం పడ కుండ చూడాలని అన్నారు.

## ఇండియన్ స్పోర్ట్స్ వింగ్ తెలంగాణ అధ్యక్షులుగా మంకాల అశోక్ కుమార్



ఇబ్రహీంపట్నం నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): ఇండియన్ స్పోర్ట్స్ వింగ్ తెలంగాణ అధ్యక్షులుగా మంకాల అశోక్ కుమార్ ఎన్నికయ్యారు. చిన్నారులకు,మహిళలకు కరాటేలో మెలకువలు నేర్పుతూ,మహిళల్లో సైతం ఆత్మస్థైర్యాన్ని నీ కరాటే లో గత కొన్నేళ్లుగా శిక్షణ ఇస్తున్న అంకాల అశోక్ కుమార్ ను ఇండియన్స్ స్పోర్ట్స్ వింగ్ తెలంగాణ అధ్యక్షులు ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## 108 అంబులెన్స్ కార్యాలయానికి స్థలం కేటాయింపు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 16(తెలంగాణ పత్రిక): అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకట్ చొరవతో అత్యవసర సమయంలో సేవలందిస్తున్నటువంటి 108 (సంజీవని) అంబులెన్స్ కు శాశ్వతంగా అన్నపురెడ్డిపల్లి లో గల ట్రైబల్ హాస్టల్ దారిలో ఉన్న ఖాళీ స్థలాన్ని స్థానిక ఎమ్మార్వో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సమక్షంలో కేటాయించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు 108 సిబ్బంది కనపర్తి కళాధర్,పరాంకుశం రాజా అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల లో రిజర్వేషన్ల దామాషా పేర్కొనే విషయంపై జిల్లాలలో కుల సంఘాలు తో సమీక్ష సమావేశం

## - డెడికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు- డెడికేషన్ కమిషన్ చైర్మన్ కు పూల మొక్కలతో ఘన స్వాగతం:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 16: స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో అనే ముఖ్య ఉద్దేశంతో హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక డెడికేషన్ కమిషన్ ఏర్పాటైనట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమిషన్ చైర్మన్ ,విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు తెలిపారు.శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలకు సంబంధించి బిసి కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో స్థానిక సంస్థల లో రిజర్వేషన్ల దామాషా పేర్కొనే విషయంపై ఆర్జీలను ,విజ్ఞాపన పత్రాలు స్వీకరించి ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రెండు వారాల క్రితమే రాష్ట్ర డెడికేషన్ కమిషన్ ఏర్పాటు అయ్యిందని, స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు ఎంత ఉండాలో పేర్కొనే విషయమై ఈ కమిషన్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం అని ,ప్రత్యేకించి ఏ గ్రామపంచాయతీలో,వార్డులో, జిల్లా,మండల పరిషత్ లలో ఎంత శాతం రిజర్వేషన్ ఉండాలో పేర్కొనే విషయమై కమిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందులో భాగంగా వివిధ జిల్లాలలో కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేయడం జరిగిందని ,శనివారం నల్గొండ జిల్లాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు పెద్ద ఎత్తున బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, వ్యక్తులు వచ్చి వారి అభిప్రాయాలను రాతపూర్వకంగా విజ్ఞాపనలు, అభ్యర్ధనల రూపంలో అందజేశారని తెలిపారు. త్వరలోనే ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాలలో సైతం ఈ అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో జనాభాలో బీసీల శాతం ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఉండాలనే అంశంపై ఎక్కువ మంది వారి విజ్ఞాపనలు అందించారని ,అదేవిధంగా పని కులాలను ఏబిసిడి విభజిస్తే బాగుంటుందని సూచించారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని కులాలకు అవకాశాలు కల్పించాలని, సమగ్ర సర్వే తదితర అంశాలకు సంబంధించి విజ్ఞాపనలు సమర్పించినట్లు ఆయన చెప్పారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న డెడికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ తదితరులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో డెడికేషన్ కమిషన్ స్థానిక సంస్థల లో రిజర్వేషన్ల దామాషా పేర్కొనే విషయంపై ఆర్జీలను, విజ్ఞాపన పత్రాలను, దరఖాస్తులను స్వీకరించారు.విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ ,సమాచార హక్కు పరిరక్షణ కమిటీ చైర్మన్ కేశవులు, నాయి బ్రాహ్మణ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంక్షేమ సంఘం నల్గొండ, ముదిరాజ్ సంఘం ,పూసల సంఘం, వడ్డెర సంఘం ,చేతివృత్తుల, కుల సంఘాలు ,కుమ్మరి, యాదవ, ముదిరాజ్ రజక సంఘాలు, విశ్వబ్రాహ్మణ సంఘం వారి విజ్ఞాపనలను సమర్పించారు.ఈ విజ్ఞాపనలలో బీసీ కార్పొరేషన్, బీసీ సంక్షేమ శాఖలను బలోపేతం చేయాలని,వృత్తులు చేసుకునే వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని విశ్వబ్రాహ్మణ సంఘం కోరగా, బీసీలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, ఇప్పటివరకు స్థానిక సంస్థలలో స్థానం లేని కులాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించే విషయం ఆలోచించాలని, ప్రత్యేకించి నాయి బ్రాహ్మణవృత్తికి పేటెంట్



హక్కులు కల్పించాలని, 42 శాతం ఉన్న ముదిరాజులకు దామాషాపరంగా రిజర్వేషన్ ఇవ్వాలని ,పూసల జాతిని రాష్ట్రప్రభుత్వం ఎంబీసీ జాబితాలో చేర్చి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని, చేతివృత్తుల కుల సంఘాలను ఏ బి సి డి వర్గీకరణ చేస్తే మేలు జరుగుతుందని, బీసీలకు ఇచ్చిన 27% రిజర్వేషన్ సైతం పూర్తిగా అమలు కావటం లేదని ,అందువల్ల రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని, ఈ బి సి10% పై వచ్చిన 108 సవరణను రద్దు చేయాలని, మహిళల్లో అత్యంత పేదవారికి మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని, మేదర కులస్తులను ఎస్టీలలో చేర్చాలని, సంచారజాతుల పేరున బీసీఏ లో ఉన్న అర్హత లేని కులాలను తొలగించాలని ,ఎంబిసి కార్పొరేషన్ పేరును మార్చి తెలంగాణ సంచార జాతుల కార్పొరేషన్ గా పెట్టాలని ఆయా సంఘాల ప్రతినిధులు కమిషన్ కు విజ్ఞాపనలు అందజేశారు.డేడికేషన్ కమిషన్ కార్యదర్శి బి. సైదులు ఐ ఎఫ్ ఎస్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,అదనపు ఎస్పి రాములు నాయక్, డిఆర్ఓ అమరేందర్, ఆర్ డిఓ అశోక్ రెడ్డి, నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నజీమ్ అలీ,యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, సూర్యపేట బీసీసంక్షేమ అధికారి అనసూయ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారి రమేష్ తదితరులు ఉన్నారు

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలి




ఎద్దపల్లి జిల్లా ప్రతినిధి,నవంబర్–16 (తెలంగాణ పత్రిక): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల మోడల్ స్కూల్లో 010 సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్ల కార్డు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.సమితి సభ్యులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు వెంటనే చెల్లించాలని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో 010 సాధించే ఉపాధ్యాయ సంఘాలకు మాత్రమే మా మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారా యణ, పోశయ్య, పిఆర్టియు సంఘం సభ్యులు పిఆర్ టి యు సంఘం సభ్యులు రమేష్, రాజాలక్ష్మి, రాధాకృష్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..




తెలంగాణపత్రిక కామరెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్16: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులుగా తరగతి గదిలో జరిగిన తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణతో పాటు చక్కని విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని సూచించారు, అనంతరం ఉపాధ్యాయులుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ గంగాకిషన్ 37వవార్డుకౌన్సిలర్ పాతశివకృష్ణమూర్తి,ఉపాధ్యాయులు భవాని, సుష్మ, జంగం శ్రీశైలం, శ్రీనివాస్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం...

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



హుజురాబాద్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్నూతన వైస్ చైర్మన్ డైరెక్టర్లను శాలువాతో సన్మానం చేసి స్వీట్స్ తినిపించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గం కూడా రామారావు ను శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను రైతులకు అందేలా కృషి చేయాలని నూతన కమిటీకి ఆయన సూచించారు. రైతులకు వ్యాపారులకు హమాలీలకు వారధిలా పనిచేస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం మీరంతా అందుబాటు లో ఉండాలని అన్నారు. పార్టీ కష్ట కాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుంది అనడానికి మార్కెట్ కమిటీ నిదర్శనమని అన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ మరియు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ నాయకత్వంలో మనమంతా పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్లు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి ,సునీల్ ,సూర్య, శ్రీపతి రెడ్డి, రాజేశ్వరరావు, శ్రీనివాస్,సదానందం, రషీద్,శ్యాంకుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### టి.ఎస్.పి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్




బాన్సువాడ ఆర్ సి నవంబర్ 16 తెలంగాణ పత్రిక: కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యా సంస్థల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వం ఉచితంగా అందజేసే ఆహార నాణ్యత లోపంతో విద్యార్థులు తినేందుకు అనువుగా లేదన్న ఆరోపణలు, సమయపాల పాటించినటువంటి అధ్యాపకులు పనితీరు,దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు ఇలాంటి ప్రస్తుత సంఘటనలను ఉద్దేశించి తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ బాన్సువాడ నసురుల్లాబాద్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం రోజున మార్నింగ్ టిఫిన్ జీరా రైస్ రాగిజావా ను విద్యార్థులతో కలిసి భోజనాన్ని పరిశీలించా రు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్యలు ఉన్న అన్ని రకాలుగా విద్యార్థి సంఘం నాయకులుగా మేము మీ వెంటే ఉంటామని నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం లేకుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు అలాగే వచ్చే విద్యా సంవత్సరంకు గాను మంచి ప్రోగ్రెస్ తో పదవ తరగతి విద్యార్థులు మంచి విజయాన్ని సాధించాలని ఓ పత్రిక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## రేణుకది హత్యే.. ఆత్మహత్య కాదు.!

### - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 16, (తెలంగాణ పత్రిక): కులాంతర వివాహం చేసుకున్న దళిత యువతి మైసని రేణుకది ఆత్మహత్య కాదని హత్య చేశారనే అనుమానం వున్నందున హత్య కేసుగా మార్చాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామిలు డిమాండ్ చేశారు. రేణుక మరణించిన సంఘటనపై డిబిఎఫ్ బృందం బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, పోలీసులను కలిసి శనివారం వివరాలను తెలుసుకుంది. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు పి శంకర్ఏగొండ స్వామిలు మాట్లాడుతూ వర్గల్ మండలం మాదారం గ్రామానికి చెందిన దళితులైన మైసని శంకరయ్య, శంకరవ్వల మొదటి కూతురు మైసని రేణుక (22) ఇంటర్మీడియట్ పూర్తి చేసి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నిషయన్ గా పని చెస్తుందన్నారు.

తన అమ్మమ్మ గ్రామం మైలారంకు చెందిన దళితేతరుడైన బానును ప్రేమించి కులాంతర వివాహం చెసుకున్నదని, వివాహం చేసుకున్న నాటి నుండి అత్తగారి ఇంట్లోకి రానివ్వనియ్యకుండా కుల వివక్షకు గురిచేసి విడదీసెం దుకు నాటి గౌరారం ఎస్ఐతో కలిసి విఫలయత్నం చేయగా పోలీస్ ఉన్నతాధికారులు మైలారం గ్రామస్తులపై ఎస్సీఎస్టీ అట్రాసిటి



కేసు నమోదు చెసి నాటి గౌరారం ఎస్ఐని సస్పెండ్ సైతం చేశారన్నారు. అత్తగారింటికి రానియ్యకపోవడంతో గజ్వేల్లో ఇల్లు అద్దెకు తీసుకొని నివసిస్తున్నారు. ఇటీవల కాలంలో భర్త బాను వారి తల్లిదండ్రులు తరుచు కులం పేరుతో అవమానిస్తూనే వున్నారని తెలిపారు.

ఈ నెల 13వ తేదిన మైలారంలో తన కులస్తుడు మరణించడంతో మృతురాలురేణుక తనఅత్తగారి ఇంటికి వెళ్ళి సుషి పాటిస్తానని అత్త, మామ, గ్రామ పెద్దలతో చర్చించగా అత్త మామ నిరాకరించడంతో మరొకసారి వివాదం జరిగిందన్నారు. ఇదే అదునుగా బావించి బార్యను వదులు కోవడానికి నిందితుడు బాను తన బార్యపై తప్పుడు ఆరోపణలతో వీడియో రికార్డింగ్ చేసి చనిపోతానని వాట్సప్ స్టేటస్ పెట్టుకొని బెదిరింపులకు పాల్పడి ప్రజ్ఞాపూర్కు రమ్మని బార్యకు కలవకుండానే పారిపోయాడని ఇటువంటి పరిస్థితుల్లో రేణుక అనుమానస్పద స్థితిలో మరణించిందని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నందున రేణుక మరణాన్ని గజ్వేల్ పోలీసులు నమోదు చేసిన ఆత్మహత్య, ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసును హత్య కేసుగా మార్చి సమగ్రంగా విచారణ చేయాలని, నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి చట్టం ప్రకారం న్యాయం చేయాలని కోరారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యా వైద్యం అందించాలి

### డిఎస్పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్



సిద్దిపేట,నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్ హాజరైయ్యారు.ఈ సంధర్భంగా సదన్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణలో 90% ఉన్నబీసీ ఎస్సీ ఎస్టీ కులాల ప్రజలు వందల ఏళ్లుగా 10%ఉన్న భూస్వాముల, పెట్టుబడిదారి అగ్రకుల రాజకీయలకు బలై బానిసత్వానికి గురై అనేక రంగాల్లో విఫలం అయ్యారన్నారు.ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడుస్తున్న కేవలం 10% లేని అగ్రకులాలు సామాజికంగా, ఆర్థికంగా,సాంస్కృతి పరంగా మిగతా కులాలను అణగదొక్కరు.ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్య,వైద్యం ఉచితంగా అందించాలి యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించి ఉపాధి కల్పించాలని.పేదలైన అర్హులందిరికీ 4 గదుల ఇళ్ళు నిర్మించాలని ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నరు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు చందు, కోశాధికారి డి.బి. రాజు, జిల్లా నాయకులు ప్రసన్న, ఎల్లన్న, అంజిబాబు, సురేష్, బిక్షు తదితరులు పాల్గొన్నారు.

## కారు కిరాయికి వెళ్లి సూరయ్య కన్నుమూత



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 16:మండల కేంద్రం ఇనుగుర్తికి చెందిన ఓరుగంటి సూరయ్య (55)వేములవాడకు తన కారు కిరాయి కోసం వెళ్లి కన్నుమూశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు సూరయ్య తనకున్న కారును కిరాయికి నడుపుతాడు.ఈ క్రమంలో శుక్రవారం వేములవా డకు కిరాయికి వెళ్ళాడు. రాత్రిభోజనం చేసి కారులోనే పడుకున్నాడు. కిరాయికి తీసుకువెళ్లిన సంబంధిత వ్యక్తులు రమ్మందామని సూరయ్యకు పలుమార్లు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయడం లేదు. కారు వద్దకు వచ్చి చూడగా మృతి చెంది ఉన్నాడు. మృతునికి భార్య భారతమ్మ తో పాటు కుమారుడు రంజిత్ కూతురు రూప ఉన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలను సమయానికి చెల్లించాలి

### - మరమ్మత్తులు సమయానికి చేయాలి - విద్యార్థుల సంఖ్య దృష్టిలో పెట్టుకోవాలి
### - కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి
### - వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిశీలనకు వస్తాను



తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం (నవంబర్16): ఆర్డబ్ల్యూఎస్ (రూరల్ వాటర్ సప్లై) ఇంజనీర్లతో ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ శనివారం రివ్యూ చేశారు. ఎస్ఈ రఘువీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు(ఈఈ) విజయ లక్ష్మి, నాగభూషణం, సంపత్, పాషా, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలకు వెంటనే వాటర్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ విద్యా సంస్థలో ప్రస్తుతం ఉన్న వాటర్ కనెక్షన్స్ సరిపోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని తక్షణమే అదనపు కనెక్షన్స్ ఇవ్వాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ పనితీరుపై మంత్రి ఆరా తీశారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్, వాటర్ సప్లై చేయిన్కు సంబంధించి రిపేర్లను, ఎప్పటికప్పుడు చేయించాలన్నారు.

వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రణాళిక ప్రకారం నడుచుకోవాలన్నారు.

ఆర్డబ్ల్యూఎస్కు సంబంధించిన పెండింగ్ బిల్స్ సమస్యను అధికారులు మంత్రి దృష్టికి రావడంతో, మంత్రి ఈ విషయంపై కలెక్టర్తో ఫోన్లో మాట్లాడి బిల్లులు వెంటనే విడుదల చేయాలని సూచించారు.

మిషన్ భగీరథలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను ప్రతి నెలా చెల్లించాలని, వారిని ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు మంత్రి సూచించారు. సంబంధిత మ్యాన్ పవర్ ఏజెన్సీలతో సమావేశంనిర్వహిం చాలని, రెగ్యులర్గా వేతనాలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలాఖరులో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పరిశీలనకు వస్తానని అధికారులకు మంత్రి తెలిపారు.

## బాన్సువాడ మండలాల పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరైన బిల్లులు అందజేసిన పోచారం



బాన్సువాడ ఆర్సి నవంబర్ 16 తెలంగాణ పత్రిక: బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి,రుద్రూర్,వర్ని, చందూర్,నసురుల్లాబాద్, బీర్కూర్,బాన్సువాడ మండలాల పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరైన బిల్లులు రూ.7.51 కోట్ల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద లబ్ధిదారులకు పోచారం గారు చేక్కులను పంపిణీ చేసారు.

కోటగిరి,రుద్రూ ర్,వర్ని,చందూర్ మండలాల లబ్ధిదారులకు రూ. 3కోట్ల 99లక్షల రూపాయలు బాన్సువాడ,నసురుల్లాబాద్,బీర్కూర్ మండలాల లబ్ధిదారులకు రూ. 3కోట్ల 52 లక్షల రూపాయలు మొత్తం:7కోట్ల 51 లక్షల రూపాయలు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ,నసురుల్లాబాద్, బీర్కూర్,కోటగిరి, రుద్రూర్, వర్ని,చందూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికా రులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## రా రైస్ మిల్లర్ల

# సమస్యలు పరిష్కరించండి...

**– మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన నిర్మల్ జిల్లా రా రైస్ మిల్లర్ల అసోసియేషన్. – సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): రా రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం నిర్మల్ జిల్లా రా అసోసియేషన్ ఆధ్వర్యంలో సమాచార రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కోస్లీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 27 లో ప్రభుత్వం విధించిన సమయంలోపు సీఎంఆర్ డెలివరీ చేయని రైస్ మిల్లర్లకు మిల్లింగ్ చార్జెస్ ఇవ్వడం జరగదని తెలపడం జరిగిందని కానీ ఏ కారణం చేతనైనా ఎఫ్ సి ఐ, సి ఎస్ సీ వారి గోడౌన్ల యందు స్థలాభావం వల్ల కానీ, గన్నీ సంచుల సమస్యల వలన గానీ సీఎంఆర్ డెలివరీ ఆలస్యం జరిగే అవకాశం ఉంది కావున జీవో 27లో టైం పీరియాడ్ లోపే అడిషనల్ మిల్లింగ్ చార్జెస్ చెల్లిస్తాం అన్న అంశాన్ని తొలగించగలరని కోరారు. అలాగే వెనుకబడిన రైస్ మిల్లర్స్ కి మరియు డిఫాల్ట్ రైస్ మిల్లర్స్ కి సీఎంఆర్ డెలివరి చేయడానికి అసోసియేషన్ తరపున అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందిస్తాము కానీ రైస్ మిల్లర్స్ యొక్క చట్ట పరమైన విషయాలలో అసోసియేషన్ ఎలాంటి బాధ్యత వహించదు అని తెలిపారు. అదేవిధంగా 100 కిలోల వడ్లకు 67 కిలోల బియ్యం ఇవ్వాల్సి వస్తుందని కానీ నిజానికి 58 నుంచి 60 కేజీల బియ్యం మాత్రమే వస్తున్నాయని రైస్ మిల్లర్లు సుమారు 7 నుంచి 9 కిలోల బియ్యాన్ని భర్తీ చేయాల్సి వస్తుందని మంత్రి కి విన్నవించారు. కావున దయచేసి మా ఈ సమస్యలన్నింటినీ పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించ తలపెట్టిన సన్న బియ్యం సరఫరా కార్యక్రమం కంటే ముందే ఈ సమస్యలని పరిష్కరించి రైస్ మిల్ ఇండస్ట్రీని నష్టాలనుండి కాపాడుతారని తాము ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి జిల్లా రా రైస్ మిల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని చిన్నయ్య, అట్ల రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ హనుమంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నాంపల్లి రాము,గడ్డం భోజారెడ్డి, అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## చెన్నారావుపేట సహకార సంఘంలో

# ఏం జరుగుతుంది..?

## సామాన్య రైతులు రుణాలు పొందే నా..?

**అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల కీచులాట – ఆందోళనలో రైతులు.!**







నర్సంపేట నవంబర్ 15( తెలంగాణ పత్రిక ప్రతినిధి): చెన్నారావుపేట మండల కేంద్రంలోని సహకార సంఘంలో దాదాపు 5వేలకు పైగా రైతులు రుణాలు మాఫీ అయిన రైతులకు మళ్లీ రుణాలు ఇచ్చి ప్రస్తుతం కొత్త రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో సహకార సంఘంలో ఏం జరుగుతుందో ?అంతు పట్టని విషయంగా మారింది. గత కొంతకాలంగా కొత్త రైతులకు రుణాలు మంజూరు చేసే విషయంలో పాలకవర్గంలోని కొందరు డైరెక్టర్లు టిఆర్ఎస్ అనుకూలంగా కొందరు డైరెక్టర్లు కాంగ్రెస్ కు అనుకూలంగా రైతులను వేరు వేరు చేస్తూ రుణాలు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని ఈరోజు అనగా శనివారం నాడు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన డైరెక్టర్ మరియు వైస్ చైర్మన్ చింత క్రింది వంశీ సహకార సంఘం పరిధిలో కొందరు రైతులను కూర్చోబెట్టుకొని మాట్లాడుతుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన భూక్య సురేష్ చైర్మన్ ఛాంబర్ లోకి వచ్చి కొందరు రైతులతో మాట్లాడుతుండగా సహకార సంఘం పరిధిలో డైరెక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మాట్లాడగా దానికి సమాధానం చెబుతూ వైస్ చైర్మన్ మీరు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని ఎమ్మెల్యేను బదనాం చేస్తున్నారని అనగా దానికి స్పందించిన సురేష్ ఎమ్మెల్యే ని బదనాం చేస్తున్నాం.. అనడానికి నీవు ఎవ్వడివిరా!అంటూ వాదనకు దిగగా ఇరువర్గాలు మాటకు మాట అనుకుంటూ వాదనకు దిగారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ మమ్మల్ని ఎమ్మెల్యే పోయి ఇక్కడ విషయాన్ని గమనించమని చెప్తేనే వచ్చామని దానికి కొందరు డైరెక్టర్లు ఓర్వలేకపోతున్నారని వైస్ చైర్మన్ తో వాదనకు దిగగా పార్టీ నాయకులయితే నాయకుల్లాగా వ్యవహరించాలి కానీ రౌడి లాగా వ్యవహరించవద్దని వైస్ చైర్మన్ అన్నాడని కాంగ్రెస్ వర్గీయులు వాదనకు దిగుతూ ఉండగా అక్కడే ఉన్న కొందరు టీఆర్ఎస్ కార్యకర్తలు కూడా వాదనకు దిగారు. ఈ విషయం చిలిపి చిలిపి గాలి వానల తయారై పెద్ద గొడవ లాగా తయారయ్యే అవకాశం ఉన్నదని కొందరు రైతులు నర్సంపేట ఏసీపి కి ఫోన్ చేయగా చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణ మూర్తి హెడ్ కానిస్టేబుల్ ఇఫ్తార్ లు రాగా గొడవ సద్దుమనగకపోవడంతో నెక్కొండ ఎస్సై మరియు నర్సంపేట సీఐలు వచ్చి బి ఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను పిలిచి మాట్లాడి రైతులందరిని పంపించి వేయడం జరిగింది. అనంతరం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సమావేశం జరిగింది. రైతు రుణాలు సోమవారం నుండి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించేందుకు

# కుల గణన సమగ్ర కుటుంబ సర్వే

**50 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





వెల్దుర్తి నవంబర్ 16: తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై ప్రజలుఎలాంటిఅపోలు పడవదని కొందరు చేస్తున్న దుష్ప్రచారని నమ్మవద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు. శనివారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సమగ్ర సర్వేను,దాన్యం కొనుగోలు కేంద్రాలు,దాన్యం సేకరిస్తున్న రైస్ మిల్లులును పరిశీలించారు.రైస్ మిలర్లు తీసుకుంటున్న ధాన్యం కొనుగోలు ట్రక్కుసీట్ల లతోపాటు నిలువలను తనిఖీ చేశారు. స్థానిక అంగడిపేట వీధిలో ఎలిమినేటర్లుచేస్తున్న సర్వేలో పాల్గొని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల ఇరవై వేల కుటుంబాలను సర్వే చేసేందుకు 16 వందలమంది సిబ్బందిని నియమించామని ఇప్పటికే లక్ష మంది కుటుంబాలను తమసిబ్బంది సర్వే పూర్తిచేశాయని మరో వారం రోజుల్లో సర్వే పూర్తవుతుందఅన్నారు. సర్వే కోసం ఇతర గ్రామాలు పట్టణాల్లో ఉంటున్న కుటుంబాల యజమానులు తమ సంత గ్రామాల్లోకి వచ్చి సర్వే కోసం రావాల్సిన అవసరం లేదని ఎక్కడున్నా అక్కడే సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పకడిబందిగా నిర్వహిస్తున్న ఈ సర్వేలో పొందుపరచిన అంశాలను ఆన్లైన్లో నమోదు చేసి భద్రంగా స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు.

నిరుపేదలకు మరిన్ని సంక్షేమ పరాల అందించేందుకు ప్రభుత్వంఈసర్వే నిర్వహిస్తున్నదని ఎవరి సంక్షేమ పథకాలను తొలగించకుండా మరిన్ని సంక్షేమ పథకాలను అందించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు సర్వేలఅందరూపాల్గొని సిబ్బందికి పూర్తి సమాచారాన్ని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందించడంసంతోషకరమన్నారుపిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

వ్యవసాయశాఖ అధికారులను ధాన్యం కొనుగోలును అడిగి తెలుసుకొని రైతులు ఆరబోసిన ధాన్యాన్ని మ్యాచర్ యంత్రం ద్వారా తేమ శాతాన్ని పరిశీలించారు. ఇప్పటికే 50 శాతం దాన్యం కొనుగోలు పూర్తి అయిందని ఎప్పటికప్పుడు కొనుగోలుచేసిన ధాన్యాన్ని రైస్ మిల్లలుకు తరలిస్తున్నట్లు తెలిపారు రైస్ మిల్లులో ధాన్యం నిలువలుఎక్కువైతే వేరేమిలల్లకు తల్లిచేందుకు సుమారు 60మిల్లులనుఎంపిక చేసినట్లు తెలిపారువెల్దుర్తికి చెందిన వృద్ధురాలుకర్రే పోచమ్మ తన భర్త చనిపోయి ఎళ్లు గడుస్తున్నాత నకు పెన్షన్ రావడం లేదని కలెక్టర్ మొరపెట్టుకోగాఎంపీడీవోను పిలిచి పెన్షన్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు కొందరు రైతులు తాము ధాన్యం విక్రయించి డబ్బుల కోసం ప్రభుత్వం పెట్టిన నిబంధనల ప్రకారం ఐరిష్ యంత్రాల్లో కనుపాపలు సక్రమంగా ఐరిష్ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని జిల్లా కలెక్టర్ దృష్టికి వృద్ధ రైతులు తీసుకెళ్లారు.

రోజువారిగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి కనుపాపల ఐరిస్కోసం ఇబ్బందులుపడడంతో ఓటిపిరాకపోవడంతో డబ్బులు రావడంతో ఆల స్యం అవుతుందని రైతులు ఆవేదనవ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ,ఎంపీడీవో ఉమాదేవి, ఎస్సై రాజు,ఎంపీఓ విశ్వేశ్వర్, ఏపీవో రాజు తోపాట శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఆర్ఆర్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలి





నస్పూర్, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): సింగపూర్ ఓసి సిఆర్ఆర్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులను గత ఐదునెలల క్రితం తీసేసి వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం సిఆర్ఆర్ కంపెనీ మేనేజర్ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాబట్టి శనివారం సి ఆర్ఆర్ కంపెనీలో నిరసన కార్యక్రమానికి పూర్తి మద్దతు ఇవ్వడానికి వచ్చి కాంట్రాక్ట్ కార్మికులతో తమ ఉద్యోగాలు వచ్చేంతవరకు తమతో కలిసి పోరాటం చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి నస్పూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్రే చక్రవర్తి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల అధ్యక్షుడు సత్రం రమేష్ మాజీ ఎంపీటీసీ ఆగు మల్లేష్ బిజెపి నాయకులు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీకోదండ రామస్వామి సేవాసమితి సేవలు అభినందనీయం

**మునగాల–ప్రతినిధి, నవంబర్ 16, (తెలంగాణ పత్రిక)**శ్రీ కోదండరామ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ కోదండ రామ స్వామి సేవాసమితి సాంస్కృతిక, సామాజిక సేవలు అభినందనీయ మని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరు నర్సిరెడ్డి అన్నారు. మునగాల మండలం నరసింహపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వస్త్ర దాన కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో 14ఏళ్లుగా వివిధ గ్రామాలలో పేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు మహిళలకు వికలాంగులకు దాతల సహకారంతో వస్త్ర దాన కార్యక్రమం చేయడం అభినందనీయమని అన్నారు. ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో సామాజిక సేవాస్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం పాటుపడాల న్నారు. కోలాట బృందాలతో సాంప్రదాయ పద్ధతిలో ఊరేగింపుగా దేవాలయం వద్ద దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ, కసిరెడ్డి శేఖర్ రెడ్డి వస్త్రధానానికి సహకరించిన దాతలు విద్యాసంస్థల అధినేత నీలా సత్యనారాయణ,కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి, కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి,ప్రముఖ రంగస్థల కళాకారు లుగుంటి పిచ్చయ్య, విలాసకవిరమేష్ రాజు, సేకు శ్రీనివాసరా వు, బారి లక్ష్మయ్య, రేవూరి బాబు, అల్లి చిన్న రామయ్య, అల్లి చిన్న వెంకయ్య, మారేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సేద్యానికి అడ్డంకులు!

కరీంనగర్ :కరీంనగర్ గ్రామీణ మండలంలోని ఎస్సారెస్పీ డి–94 కాలువ ఆయకట్టు రైతులు వానకాలం, యాసంగి పంటలకు సరైన నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వలో నాచు పేరుకు పోవడంతో నీరుముందుకు కదలని పరిస్థితి నెలకొంది. దీంతో చివరి ఆయకట్టుకు నీరందడం లేదని రైతులు వాపోతున్నారు. నాలుగేళ్లుగా ఇదే సమస్య ఉత్పన్నమవుతోందని చెబుతున్నారు. కొత్తపల్లి మండలం మల్కాపూర్ నుంచి వచ్చే డి–94 కాలువ రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి మీదుగా వెళ్తోంది. కరీంనగర్ గ్రామీణ మండల పరిధిలో 5,293 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తోంది. అయితే రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి వద్ద మురుగు నీరు నేరుగా ఈ కాల్వలోకి చేరుతోంది. దీంతో పంటలు దెబ్బతింటున్నాయి. పైపెచ్చు కాల్వలో నాచు పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి. ఎక్కువ మోతాదులో నీటిని విడుదల చేస్తే సీతారాంపూర్, రేకుర్తి వద్ద కాల్వ కట్టలు తెగిపోతున్నాయి. రైతులు ఎస్సారెస్పీ అధికారులకు మొరపెట్టుకున్నా నగరపాలక సంస్థ తీరుతో సమస్య పరిష్కారం కనుచూ పుమేరలో కానరావటం లేదు. ప్రస్తుత వానకాలంలో కాల్వనీటి ఆధారంగా, వర్షాధారంగా పలు గ్రామాల్లో వరి,పత్తి, మొక్కజొన్న తదితర పంటలు వేశారు. బావులు, బోర్లు లేని పంటలు ఎడే పరిస్థితి పలు గ్రామాల్లో నెలకొంది. గతంలో కాల్వ నీటిని పరిశీలించిన ఎస్సారెస్పీ అధికారులు నగరపాలక సంస్థ మురుగు నీటిని ఎస్సారెస్పీ కాలువలోకి విడుదల చేయడంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు నగరపాలక సంస్థ అధికారులతో



మాట్లాడి సమస్య తాత్కాలిక పరిష్కారం కోసం కాల్వలో పేరుకుపోయిన నాచును తొలగించాలని సూచించారు.నాచును తొలగించటానికి నగర పాలక సంస్థ టెండర్లు పిలిచింది. రూ.4.85 లక్షలతో వ్యర్థాల తొలగింపు పనులు ప్రారంభించారు.వేరేశాఖ పనులను నగరపాలక సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఎలా చేస్తుందని విమర్శలు రావటంతో ప్రారంభించిన మరుసటి రోజే టెండర్ రద్దు చేసుకొని పనులను నిలిపివేశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో నగరపాలక సంస్థ మురుగునీటిని ఎస్సారెస్పీ కాలువలోకి విడవడం, వ్యర్థాలు తొలగిస్తామ ని చెప్పి మళ్లీ రద్దు చేసుకోవటంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగర పాలక సంస్థ కాల్వలో వ్యర్థాలు తొలగించటానికి టెండర్లు పిలిచి పనులు ప్రారం భించారు. మరుసటి రోజే టెండరు రద్దు చేసుకున్నట్లు తెలిసింది. కాలువ లోకి మురుగు నీరు విడుదల చేయడంతో ఆయకట్టు పంటలకు సక్రమంగా నీరందటం లేదు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

# ఫార్మా కంపెనీల పేరుతో

**అన్యాయంగా లంబాడీల భూములను లాక్కున్నారు**
**జైలులో ఉన్న లంబాడిలను తక్షణమే విడుదల చేయాలి**
**లంబాడి హక్కుల పోరాట సమితి**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్**

**నర్సంపేట నవంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**కొడంగల్ నియోజకవర్గం లోని లగచర్ల ఘటనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీల పేరుతో అన్యాయంగా లంబాడీల భూములను గుంచుకొని వారిపై నిర్బంధం ఏర్పాటు చేసి బలవంతంగా భూములను లాక్కొని కేసులు బనాయించి జైలుకు పంపించారు తక్షణమే ఎంతమంది లంబాడి గిరిజనుల కైతే జైలుకు పంపించారో తక్షణమే వారిని జైలు నుంచి విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్డిమాండ్ చేశారు. లంబాడీల ఓట్లతో గెలిచి ముఖ్యమంత్రి అయిన సంగతిని మరిచిపోయిన వారు రేవంత్ రెడ్డి ఇవాళ లంబాడీల పైనే కోరాడ దులిపిస్తున్నారు

ఇదినీకు తగున ఆ ప్రాంతాల్లో పోలీస్ మిలిటరీ ప్రహరాలను శిబిరాలను తక్షణమే తండాల నుండి ఖాళీచేయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జాటోత్ తిరుపతి నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి, భూక్య జగన్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి,బోడ మురళి నాయక్, రవి రాజు. పాల్గొనడం జరిగింది.

# బాలికలకు వరం.. మినీ గురుకులం

ధర్మారం: గిరిజన ఆవాసాల్లో బాలికల అక్షరాస్యతను పెంచేందుకు 1999–2000 విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గురుకులాలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు గిరిజన గురుకులాల్లో ధర్మారం పాఠశాల ఒకటి.

మండలంలో మూడు పంచాయతీలతో పాటు కొత్తూరు,కొత్తపల్లి గ్రామాల్లో ఎస్టీజనాభా ఎక్కువగాఉండటంతో మండల కేంద్రంలో మినీ గిరిజన గురుకులం ఏర్పాటు చేశారు.ఇక్కడ ఒక్కో తరగతికి 30 మంది చొప్పున అయిదు తరగతుల్లో 150 మంది చదువుకొనే వీలుంది.




Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# శ్రీ జ్ఞాన సరస్వతి సోమేశ్వర లింగేశ్వర స్వామి ఆలయాల్లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ధర్మసాగర్ నవంబర్ 16 ( తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాయగూడం గ్రామంలో వెలసి రెండవ బాసరగా ప్రసిద్ధికెక్కినటువంటి శ్రీ జ్ఞాన సరస్వతి సోమలింగేశ్వర స్వామి ఆలయాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఆలయధాతలు రామగిరి సోమలింగం ఆచార్యులు ధర్మపత్ని సోమలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎర్రోజు వీరన్నాచార్యులుచే రామగిరి సోమలింగమాచార్యులు కలసి సోమలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం అమ్మవారికి అభిషేకం దీపారాధన కార్యక్రమం నిర్వహించి ఏక హారతి జ్యోతుల హారతి ప్రజలకు అందించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలకు ప్రాప్తులయ్యారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఎర్రోజు విక్రమాచార్య ఎదులాపురం నరేంద్ర చారి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 19న పరేడ్ గ్రౌండ్ నందు దివ్యాంగుల ఆట పోటీల నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–16 (తెలంగాణ పత్రిక): సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్ నందు నవంబర్ 19న దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఆసక్తి గల దివ్యాంగులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులకు పరుగు పందెం,షార్ట్ పుట్, చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం,షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బదిరులకు పరుగు పందెం,షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.10 నుంచి 17 సంవత్సరాలలోపు వయసు గల దివ్యాంగులకు ఒక కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాలకు వయసు గల దివ్యాంగులకు మరో క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



ఆసక్తి గల దివ్యాంగులు నవంబర్ 19న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్ నందు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా రామోజీ రావు జయంతి

**-నివాళులు అర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–16 (తెలంగాణ పత్రిక): రామోజీ గ్రూప్, ఈనాడు సంస్థల వ్యవస్థాపకులు, అక్షర యోధుడు చెరుకూరి రామోజీ రావు జయంతిని పురస్కరించుకొని, పెద్దపల్లి ఎమ్మెల్యే వారి నివాసంలో శనివారం స్థానిక నాయకులతో కలిసి రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి – రాజమల్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక దామోదర్ రావు, బిరుదు కృష్ణ,మండల అధ్యక్షులు చిలుక సతీష్, సింగిల్ విండో చైర్మన్



సిరిగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్,పట్టణ అధ్యక్షులు అబ్బాయ్య గౌడ్, జానీ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్వత్ గద్వాల సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు ఘన సన్మానం

నవంబర్, 16 గద్వాల్ (తెలంగాణ పత్రిక న్యూస్) జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు నివిద్వద్గ ద్వాల సాహిత్య కళావేదిక సభ్యులు కలిసి శాలువా పూలదండతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కవులకు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపినారు.ఈ కార్యక్రమంలో బోరవెల్లి పవన్ కుమార్ గోసాయి వేణు వగ్గు నాగరాజు అనిమిరెడ్డి రాజేష్ పాల్గొన్నారు.



# గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం- సమాజాన్ని కాపాడుదాం

**- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డికోపుల మహేష్**

తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి భారత ప్రజాతంత్ర యువజన సమాక్య పాన్గల్ మండల కమిటీ, మండల కార్యదర్శి కమలాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై శ్రీనివాసులు యాదవ్ గారితో గంజాయి డ్రగ్స్ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం అనే కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి కోపుల మహేష్ మాట్లాడుతూ, విద్యార్థుల మేదస్సు ఆలోచనలు సమాజం అభివృద్ధి వైపు ఉండే విధంగా చదువులు కొనసాగాలని తెలిపారు. సమాజంలో విద్యార్థులు యువత చెడు మార్గం వైపు వ్యసనాలకు బానిస అవుతున్న పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు గంజాయి. మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదం అన్నారు. వాటికి అలవాటు పడినవారు తమ ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. విద్యార్థులు మంచి లక్షణాలను అలవర్చుకొని విజ్ఞానవంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నతంగా చదివి మంచి పేర్లు సంపాదించుకోవాలని సూచించారు. మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని వారి జీవితాలను అధ్యయనం చేయాలని అన్నారు. సకల అనర్థాలకు అరాచకాలకు హత్యలకు ప్రేరణంగా నిలిచే గంజాయి డ్రగ్స్ వాడకం వంటి మత్తు వ్యసనాలను దూరం చేయకుండా



సమాజం బాగుపడదు అని అన్నారు. డ్రగ్స్ మారుమూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయాలని అన్నారు. నేటి యువత గంజాయి కొనడానికి డబ్బులు ఇవ్వలేదని కన్నవారిని కడతెరిచిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వాలు అధికార యంత్రాంగం హడావిడి చేస్తున్నారే తప్ప నిరంతరం నిఘోకొరబడింది. మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం గా తీర్చిదిద్దామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్న ట్రక్స్ వినియోగం తగ్గడం లేదు. ఈ సమస్యకు స్వాస్థ పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మత్తు వదులు, యువత మేలుకో అంటూ డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు భీమయ్య . సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాములు పాల్గొన్నారు

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను ముందుగా ఆసుపత్రికి వచ్చేలా చూడాలి**
**- ఎన్.సి.డి సర్వే తీరును ఎం.ఎల్.హెచ్.పి లు పర్యవేక్షించాలి**
**- టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు**
**- వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–16 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే, డయాగ్నొస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టీబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు.102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి ముందస్తుగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎన్.సి.డి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని, ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ఎం.ఎల్.హెచ్.పిలు ఎన్.సి.డి సర్వే తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.రాష్ట్రంలోనే రోగులకు డయాగ్నొస్టిక్ హబ్, వైద్య పరీక్షలు నిర్వహించి తొలి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.పరీక్ష నమూనాలు టీ–హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఆస్పత్రులలో పాలేటివ్ కేర్ కింద అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందించాలని అన్నారు. టీబీ కేసుల నియంత్రణ అంశంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- జూలై నుంచి 36 మంది గుండె జబ్బులు గల చిన్నారుల గుర్తింపు**
**- 26 మంది చిన్నారులకు చికిత్స పూర్తి**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్ –16 (తెలంగాణ పత్రిక) : జిల్లాలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్.బి.ఎస్.కే ద్వారా జూలై నెల నుంచి జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహించిన మెడికల్ క్యాంపు ల ద్వారా 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు 19 మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ, 3 చిన్నారులకు మెడికల్ మేనేజ్మెంట్, 4 చిన్నారులకు రివ్యూ ద్వారా మొత్తం 26 మంది చిన్నారులకు వైద్య చికిత్స పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో మరో 4 చిన్నారులకు చికిత్స జరుగుతుందని, వారం రోజులలో 2 చిన్నారులకు అడ్మిట్ చేస్తామని,కార్డియాక్ క్యాంపు కోసం 1 చిన్నారి ని కూడా త్వరలోనే అడ్మిట్ చేస్తారని, మిగతా 3 రినీ ఆపరేషన్ కోరకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.గుండె జబ్బు గల చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తూ వారి ప్రాణాల సంరక్షణకు జిల్లా తరఫున సంపూర్ణంగా కృషి చేస్తున్నామని వీటికి కృషి చేసినా జిల్లా వైద్య అధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఆర్.బి.ఎస్. కె. ప్రోగ్రాం అధికారి డా. కిరణ్ కుమార్ నీ, ఆర్బి.ఎస్.కే. మొబైల్ హెల్త్ టీమ్స్ నీ అభినందిస్తున్నామనీ జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇదేనా.. ప్రజాపాలన..!?

**- ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలకు కేరాఫ్ పీడీఎస్యు**
**- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు చదువును దూరం చేస్తుంది**
**- పీడీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్**

దుబ్బాక ప్రతినిధి, నవంబర్16 (తెలంగాణ పత్రిక):ప్రజా పాలన అంటే ఇదేనా అని పీడీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ అన్నారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలకు కేరాఫ్ పీడీఎస్యు అని చెప్పారు. విద్యార్థి అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్ల సందర్భంగా శనివారం దుబ్బాకలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ముగింపు సభను నిర్వహించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహం నుండి శివాజీ వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాంత్ మాట్లాడుతూ యాభై ఏళ్ళ కాలంగా పీడీఎస్యు విద్యారంగ సమస్యల పై అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని ఉదరగొడుతూ పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తుందని మండిపడ్డారు. స్కాలర్షిప్స్ విడుదల చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు దుబ్బాక డివిజన్ అధ్యక్షుడు సాయి కుమార్, నాయకులు చెప్యాల యాదగిరి, భాను చందర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించే అన్ని రకాల పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**- సిపిఎం పార్టీ చిన్నంబావి మండల కమిటీ డిమాండ్**

వనపర్తి జిల్లా,చిన్నంబావి మండల ప్రతినిధి(తెలంగాణ పత్రిక)16చిన్నంబావి మండలం లోని మియాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరి మార్కెట్ ప్రారంభోత్సవం సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కే .రాజేందర్ గౌడ్ , బి.అనురాధ లు మాట్లాడుతూ వరితోపాటుగా గ్రామాల్లో పండించే రైతుల ప్రతి పంటకు గిట్టుబాటు ధర ప్రకటించి కొనాలని కోరుచున్నామనిఇప్పుడు వేరుశనగ పంటకు 4000 మాత్రమే మార్కెట్లో రైతులు అమ్ముకుంటున్నారు కాబట్టి దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతుకు పెట్టుబడి కూడా రావడం లేదు దీన్ని దృష్టిలో పెట్టుకొని వేరుశనగకు తక్షణమే మద్దతు ధర ప్రకటించి కొనాలని కోరుచున్నామని ప్రభుత్వం డి.పి.ఎం భాష నాయక్ తో మార్కెట్ లో రైతుల సమక్షంలో జిల్లా అధికారిని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యకు పరిష్కారం



చూపించాలని డిపిఎంను అడగడం జరిగింది వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ జిల్లా అధికారులకు తెలియజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు గోపాల స్వాములు ,మరాటి కుర్మయ్య ,మరాటి ఈశ్వరయ్య, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు ఇందిర, గ్రామ ఏవో బండారి శివుడు ఇతరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన సందర్శనలతో విద్యార్థులకు మేలు



## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## - భవిష్యత్తులో మరిన్ని విజ్ఞాన సందర్శనల నిర్వహణకు ప్రణాళిక

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–16 (తెలంగాణ పత్రిక): విజ్ఞాన సందర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని, కొత్త అంశాలను ఆలోచించడం నేర్చుకోవడం పట్ల పిల్లల ఆసక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి విజ్ఞాన సందర్శనకు వెళ్లిన పిల్లలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ–హబ్, టీ వర్క్స్ లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలని కోరికను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు.విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.సురేంద్ర ప్రసాద్, టీచర్లు లక్ష్మణ్,మంజుల రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ తో పోటీపడాలి.. వృద్ధిలోకి రావాలి

## - 66 లక్షల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ ఇస్తున్నాము..
## - నెరవేరిన 30 ఏండ్ల యార్న్ బ్యాంక్ కల







సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ –16రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీ పడాలి.. మరింత వృద్ధిలోకి రావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్థితిగతులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో యజమానులు, ఆసాములతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టెస్కో జీఎం అశోక్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్వీ ఎం కు సంబంధించి 66 లక్షల మీటర్ల క్లాత్ ఆర్డర్ ఇవ్వనున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలకు కావాల్సిన క్లాత్ ఆర్డర్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. మహిళా సంఘాల బాధ్యులకుఏడాదికి రెండు చీరలు ఇవ్వనున్నమని తెలిపారు. వీటికి సంబంధించిన డిజైన్లు పూర్తి అయ్యాయని, త్వరలో వాటికి అవసరమైన ఆర్డర్లు ఇస్తానని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం యార్న్ బ్యాంక్ ఏర్పాటుకు రూ. 50 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. 80 శాతం క్రెడిట్ పై యార్న్ అందజేస్తామని, టెస్కో ఆద్వర్యంలో క్లాత్ సేకరిస్తామని తెలిపారు. కాటన్ వస్త్ర పరిశ్రమకు సహకారం అందిస్తామని, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. విద్యుత్ సబ్సిడీ అంశం కూడా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి తో చర్చిస్తామని ప్రకటించారు. సిరిసిల్లలో నిలిచిపోయిన పద్మశాలి భవనం పూర్తి చేసే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని స్పష్టం చేశారు. అన్ని పనులు ముందుకు సాగుతాయని పేర్కొన్నారు.మనోధైర్యంతో ముందుకుసాగాలిసిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన కార్మికులు మనోధైర్యంతో ముందుకుసాగాలని విప్ పేర్కొన్నారు. పరిశ్రమను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ నెల 20 వ తేదీన సీఎం రాకఈ నెల 20 వ తేదీన మధ్యాహ్నం 12.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో సభ ఉంటుందని తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, పలు పనులు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆధునికత వైపు వెళ్లాలి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ లో వస్తున్న ఆధునికత వైపు ముందుకు వెళ్లాలని చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 6 నెలల వరకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. మిగితా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ లో ఉపాధి పొందేలా ఆలోచన చేయాలని కోరారు. త్వరలో హోల్ సేల్ వ్యాపారులతో మీటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. వారికి అవసరమైన క్లాత్ విషయమై చర్చిస్తామని ప్రకటించారు. యార్న్ బ్యాంక్ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వస్త్ర పరిశ్రమకు చెందిన రూ. 150 నుంచి 200 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేశామని, యార్న్ సబ్సిడీ కూడా విడుదల చేస్తున్నామని వివరించారు. మిగితా అన్ని సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, టెస్కో జీఎం అశోక్ రావు, హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

బెల్లంపల్లి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): బెల్లంపల్లి పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్తె గడ్డం వర్ష నెన్నెల మండల ప్రజల కోసం ఉచిత మెగా కంటి వైద్య శిభిరం శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు గడ్డం వినోద్, రమ లు విచ్చేసి ప్రారంభించారు. కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారిలో పురుషులకు, మహిళలకు విడివిడిగా కౌంటర్లను ఏర్పాటు చేశారు. వారందరికీ హైదారాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదట వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరానికి హాజరైన రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. సమస్య ఎక్కువ ఉన్నవారికి కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని, ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వినోద్ తెలిపారు. ఈ ఉచిత మెగా కంటి శిభిరం ఒక్క నెన్నెల మండల ప్రజల వరకే కాదని నియోజకవర్గంలోని అన్ని మండలాల, బెల్లంపల్లి పట్టణ ప్రజలకు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనికి నియోజకవర్గ ప్రజలు, డాక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే తెలిపారు. వైద్య పరీక్షలకు వచ్చిన వారికి భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్పర్సన్ శ్వేతా శ్రీధర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

బెల్లంపల్లి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): బెల్లంపల్లి,పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఎంసిపిఐ నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేశ్ లు వినతి పత్రం అందజేశారు. 1998లో బెల్లంపల్లిలో మంజూరైన మెడికల్ కళాశాల, కొంతమంది నాయకుల, అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్ధాంతరంగా నిలిచిపోయిందని తెలిపారు. రూ.62 కోట్లతో 75 శాతం పనులు పూర్తయినప్పటికీ అర్ధాంతరంగా నిలిపివేయడం వల్ల నిధులు నిరుపయోగంగా మారాయని అన్నారు. జాతీయ వైద్య కమిషన్ దేశవ్యాప్తంగా 72 మెడికల్ కళాశాలలను ప్రస్తావించిందని, ఇందులో తెలంగాణకు 8 కళాశాలు మంజూరయ్యాయని, ఈ కళాశాలల జాబితాలో బెల్లంపల్లి పేరును ప్రస్తావించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నీ బాధితున్ని ఆదుకున్న మున్సిపల్ చైర్ పర్సన్

## - గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16:కామారెడ్డి పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన,ఉట్ల నవీన్ కుమార్, తండ్రి, ఉట్ల రాములు, మంగమ్మ,ఎన్నో రోజుల నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న, విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, కలిసి 15 వేల, రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



# గుండెపోటుతో రాజన్న దర్శనానికి వచ్చిన వాహన డ్రైవర్ మృతి..

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 16: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం నుండి రాజన్న దర్శనానికి వచ్చిన ఓ కుటుంబ సభ్యులను తీసుకొచ్చిన డ్రైవర్ సూరయ్య రాత్రి సమయంలో యాత్రికులతో పాటు భోజనం ఆరగించి దేవాలయ పార్కింగ్ ప్లేస్ లో పార్క్ చేసిన వాహనంలో పడుకుంటాను అని వెళ్లాడనీ తెలిపారు. దర్శనం అనంతరం భక్తులు ఎంత ఫోన్ చేసినా డ్రైవర్ ఫోను లిఫ్ట్ చేయకపోవడంతో వాహనాన్ని వెతుక్కుంటూ వచ్చిన భక్తులకు డ్రైవర్ విగత జీవిగా కనబడ్డాడు. స్థానికులు, భక్తులు పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేయాలి..

## - సంఘం రాష్ట్ర నేత తిరుపతాచారి..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 16:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కుల గణనలో వృత్తులు వేరైనా విశ్వబ్రాహ్మణులుగానే నమోదు చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు పత్తిపాక తిరుపతా చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులు ఐదు రకాలైన కమ్మరం,వడ్రంగి, ఇత్తడి,శిల్ప,కంసాలి వృత్తులను కలిగి ఉంటారని వృత్తి ఆధారిత కులముగా కాకుండా అందరినీ విశ్వబ్రాహ్మణులు గా కుటుంబ సమగ్ర సర్వే ఫారం లో నమోదు చేసేలా ఎన్యుమరేటర్లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. సుమారు10శాతం ఉన్న విశ్వబ్రాహ్మణుల ను వేర్వేరుగా నమోదు చేస్తే తమ జనాభా తక్కువ ఉన్నట్లు భావించి రిజర్వేషన్లు తక్కువ కేటాయించడం వలన విద్యా ఉద్యోగ అవకాశాలలో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయా వృత్తిదారులందరూ విశ్వబ్రాహ్మణులుగా సర్వే ఫారం లో నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు



# రాంమూర్తి నాయుడు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 16): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సోదరుడు, సినీ నటుడు నారా రోహిత్ తండ్రి, రాంమూర్తి నాయుడు మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలియజేశారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం ఆయన తుది శ్వాస విడిచారు. ఈ విషాద వార్త తెలుసుకున్న నామ, రాంమూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.



# కులం మతాలకు అతీతమైనది క్రీడారంగం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):- కుల మతాలకు అతీతంగా సమిష్టిగా ఉండేది క్రీడారంగం మాత్రమే అని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల మైదానంలో జూనియర్ బాలికల ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడా మైదానంలో క్రీడాకారులు అన్ని మరిచి, తమ జట్టు గెలుపు కోసం పోరాడుతూ సమైక్యతను చాటుతారని, పరస్పర సహకారం నేర్పేది క్రీడా మైదానం అని తెలిపారు. భూమిని సైతం కులమత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్న నేటి సమాజంలో క్రీడారంగం మాత్రం ఒకటే ఉందన్నారు. అనంతరం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ మాట్లాడుతూ, ఎంపిక పోటీల్లో ప్రాబబుల్స్ 20 మంది క్రీడాకారులను ఎంపిక చేసి, వారికి నవంబర్ 19 నుండి 28 వరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో శిక్షణ శిబిరం నిర్వహించి, తుది జట్టును నవంబర్ 28న ప్రకటిస్తామని తెలిపారు. నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు నిజామాబాద్ జిల్లా ఆలూరు మండలం కల్లడి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో ఎంపిక చేసిన జట్టు పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి లు మమత, రాజేష్, విశాల, దీపిక, కోచ్ అరవింద్, సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్, కార్తీక్ లు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలో, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గుర్రం మల్లేష్ రెండవ కుమారుడు గుర్రం సంజయ్ కుటుంబానికి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. సంజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ.. బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్ మాట్లాడుతూ.. సంజయ్ కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ మాజీ సర్పంచ్ పూనం యాకయ్య, భూపతి శ్రీను, బొల్లి సారయ్య, జున్నూరి వెంకన్న, దొనికల కుమారస్వామి, కారింగుల శ్రీను, గడ్డం హరికృష్ణ, గోపగాని రవి, ధరావత్ కీరియ, దారావత్ దేవేందర్, దారావత్ రమేష్, పెనక రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈసం గణేష్, బుర్ర అజయ్, పొడుగు మధు, పూణెం సాయి, చంద్రం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంజన్నకు మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు





**- మొక్కులు చెల్లించుకున్న మంత్రి, ఎమ్మెల్యే సత్యం**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక) :ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ అంజయ్య, పర్యవేక్షకులు, ప్రధాన అర్చకులు, మల్యాల, కొడిమ్యాల మండల పార్టీ ముఖ్య నాయకులు, అర్చక, పరిపాలన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగి ట్రాన్స్?ఫార్మర్? పక్కన నిద్ర...మత్తు దిగేలోగా ఆస్పత్రిలో..



జగిత్యాల్ పట్టణం నవంబర్16( తెలంగాణ పత్రిక ) పీకల దాకా మద్యం తాగిన ఓ వ్యక్తి తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. మద్యం మత్తులో ట్రాన్స్?ఫార్మర్? గద్దె పైకి ఎక్కిన గుర్తు తెలియని వ్యక్తి దాని పక్కనే నిద్రించాడు.అయితే మత్తులో ట్రాన్స్?ఫార్మర్? తీగలు తాకడంతో కరెంట్ షాక్ తగిలి గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది కరెంట్ సప్లై నిలిపి వేయించి బాధితుడ్ని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ సమీపంలో చోటు చేసుకోగా ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా మద్యం మత్తులో ట్రాన్స్?ఫార్మర్? పక్కన పడుకున్న మందుబాబు వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

# ప్రిన్సిపల్ మేడంని ట్రాన్స్ఫర్ చేయాలి






జగిత్యాల గ్రామీణం నవంబర్16( తెలంగాణ పత్రిక) మాకు ఈ ప్రిన్సిపాల్ మేడం వద్దు అంటూ జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థినులు నిరసనకు దిగారు.శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో గేట్ లోపల నుండి పరిగెత్తుకుంటూ బయటకు వచ్చిన విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపాల్ మేడంని ట్రాన్స్?ఫర్? చేయాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో ఏ ఒక్క సమస్యను ప్రిన్సిపాల్ పట్టించుకోవడంలేదని అన్నారు.అంతే కాకుండా తమ తల్లిదండ్రులతో సరిగా మాట్లాడనివ్వదని, అడిగిన వారితో అసభ్య పదజాలంతో దురుసుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. హాస్టల్ కి ఆలస్యంగా వచ్చిన వారి నుండి వందల్లో ఫైన్లు వసూలు చేస్తూ అడిగితే పాఠశాల డెవలప్మెంట్ కి ఖర్చు చేస్తామని చెబుతున్నట్లు విద్యార్థులు వాపోయారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి తమకు వచ్చిన కాస్మోటిక్ చార్జీలు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. స్కూల్ లోని సమస్యలు టీచర్ల పరిధిలో ఉంటే వాటిని పరిష్కరించాలి కానీ పట్టించుకోవడం లేదన్నారు. వర్షాకాలం లోనికి నీళ్లు వచ్చి లగేజీలు తడుస్తున్నాయని, పడుకోవడానికి ఇబ్బందిగా ఉందని చెప్పినా వినలేదని, తన రూమ్ లో మాత్రం బెంచీలు వేసుకొని నిద్రపోతదని వివరించారు. మరోవైపు హాస్టల్ లో పనిచేసే సిబ్బందితో సైతం దురుసుగా ప్రవర్తిస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ ని వెంటనే ట్రాన్స్?ఫర్? చేయాలని డిమాండ్? చేశారు. అనంతరం పాఠశాలలో ఉన్న టీచర్లు వచ్చి పిల్లలకు సర్దిచెప్పడంతో తిరిగి హాస్టల్ కు వెళ్లారు. విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా ఎంజేపీ గురుకులాల కన్వీనర్ సుస్మిత హుటాహుటిన పాఠశాలకు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపండి

**- ఒక్కసారి ఆశీర్వదించండి ఆరు సంవత్సరాలు మీలో ఒకడిగా ఉంటా**

**- సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వాదిచండి**



జగిత్యాల/వెల్గటూర్: (తెలంగాణ పత్రిక) నవంబర్ 16 పట్టభద్రుల ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమం లో పాల్గొని వారికి ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరి వారి సమస్యలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే 317 జివో పై పోరాటం, కేంద్రీయ మోడల్ స్కూల్ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల జీతాలను సొసైటి ద్వారా కాకుండా ట్రెజరీ ద్వారా కృషి చేయాలనీ కోరారు . కొత్తగా ఉద్యోగంలో జాయినింగ్ వాళ్ళ పదవీకాలం సంవత్సరం కాకుండా ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసేవిధంగా చేయాలని కోరారు. జీతాలు ట్రెజరీ నుండి వచ్చేలా చూడాలని కోరారు.బీ.సీ వెల్ఫేర్ , మోడల్ స్కూల్ ఉద్యోగులను సొసైటీ ఉద్యోగుల కాకుండా గవర్నమెంట్ ఉద్యోగుల చూడాలని కోరారు.హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ లో మాకు కూడా వర్తింప చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు నేను ఎమ్మెల్సీ ఎన్నికైన వెంటనే ప్రభుత్వంతో కొట్లాడి హెల్త్ కార్డు, బీమా సదుపాయం కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు, ఎందుకంటే ఈరోజు లేబర్ కు బీమా కలదు, రైతుకు భీమా కలదు, మనం ప్రభుత్వంలో ఒక భాగం కాబట్టి కచ్చితంగా మనకు భీమా అవసరం, కాబట్టి మీకు బీమా వచ్చేదాకా కొట్లాడుతా అవసరమైతే ధర్నాకు వెనకాడను మీరందరు నాకు మద్దతు తెలపాలని కోరారు. వారందరూ మా సమస్యల మీద కొట్లాడుతాను అని మాకు హామీ ఇచ్చారు కాబట్టి తప్పకుండా మద్దతు తెలుపుతామని ఎమ్మెల్సీ అభ్యర్థికి యాదగిరి శేఖర్ రావుకు సంపూర్ణ మద్దతు తెలిపారు.తర్వాత ప్రభుత్వ కేజీబీ స్కూల్లో గేస్ట్ ఫ్యాకల్టీ ఇచ్చినట్టుగా 12 నెలల శాలరీలు ఇవ్వాలని వారి యొక్క సమస్యలను పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గెస్ట్ టీచర్లకు నేను ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంటనే అవసరమైతే ట్యాంక్ బండ్ దగ్గర ధర్నాకు దిగుతా నాకు ధర్నాలు కొత్త కాదు నాకు తెలంగాణ ఉద్యమం నుంచి అలవాటే అని తెలిపారు, వారు ఇచ్చిన హామీకి గెస్ట్ ఉపాధ్యాయులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో వెల్గటూర్, ఎండపెల్లి, మండలం లోని అక్షర పాఠశాల, తెలంగాణ మోడల్ పాఠశాల, విజ్ఞాన్ కిడ్స్ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,శ్రీ చైతన్య మోడల్ స్కూల్,సాయి మణికంఠ మోడరన్ పాఠశాల,ప్రయివేట్ పాఠశాల యజమానులు ఉపాధ్యాయులు ఆశీరెడ్డి,అనంతరెడ్డి హారిత,నందయ్య కృష్ణప్రసాద్, దొరిశెట్టి మల్లేశం ,బిడారి సతీష్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అధికారులతో కలిసి సీఎం పర్యటన ఏర్పాటను పరిశీలించిన ఆది శ్రీనివాస్

**- సీఎం పర్యటన సందర్భంగా వేములవాడలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 16:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో గుడి చెరువు ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలన చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ, జౌలి శాఖ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్, టూరిజం శాఖ ఎండి హనుమంతు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్.హెలిపాడ్, సభ ప్రాంగణం,పార్కింగ్ ఏర్పాట్లు ను పరిశీలించారు.రాన్న క్షేత్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర అభివృద్దే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన.సీఎంతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులు రానున్నారు.నూలు డిపో ఏర్పాటు నేతన్నల చిరకాల కోరిక..సీఎం రాకతో నేతన్నల 30ఏండ్ల కల నెరవేరనుంది.శృంగేరి పీఠం వారి ఆదేశాల మేరకు బ్రాహ్మణుత్సవములచే రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నాం.రాజన్న భక్తులకు సులువుగా శీఘ్రమైన దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.ఆనాడు పి.సి.సి అధ్యక్షుడి హొదాలో వచ్చిన రేవంత్ రెడ్డి నేడు సీఎం హొదాలో ఆలయానికి వచ్చి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని స్వామివారిని వేడుకుంటారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల ప్రకటించిన బడ్జెట్లో రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.50కోట్లు కేటాయించడం జరిగింది..సీఎం పర్యటనలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, యారన్ డిపోతో పాటు రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారు. సీఎం పర్యటనతో ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్న ప్రాజెక్టు పనులతో పాటు శ్రీపాద ప్రాజెక్టు పనులకు అడుగులు పడనున్నాయి.సీఎం పర్యటనకు సంబంధించి సభ వేదిక, హెలిప్యాడ్ వంటి ఏర్పాట్లను పరిశీలించాం.పర్యటనకు సంబంధించి అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సీఎం పర్యటనకు సంబంధించి మినిట్ టూ మినిట్ షెడ్యూల్ తయారవుతుంది ఈనెల 20వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు రాజన్న ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో సీఎం బహిరంగ సభ ఉంటుంది.రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగనున్న సీఎం సభకు జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చి విజయవంతం చేయాలి.వారి వెంట దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయగం, ఈవో వినోద్ రెడ్డి,ఇతర అధికారులు ఉన్నారు.





# బంగారు భవిష్యత్తును చేతులారా చేజార్చుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్

**- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం కొంతమందికైనా అందింది.**

**- రాష్ట్రానికి జరిగిన నష్టం ప్రజలకి సరిగ్గా అవగాహన కాలేదు.**

**- గత ప్రభుత్వం పై వ్యతిరేకత రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కి కలిసి రావడం ప్రభుత్వ ఏర్పాట్లు రేవంత్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించడం.**

**- బంగారు తెలంగాణ నుండి ప్రజా తెలంగాణ వైపు ప్రజలని మన్నించిన మేధావులు.**

**- పదేళ్ల నష్టాన్ని ప్రజాపాలనలో కాపాడుతారని నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారు.**

**- వచ్చినా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు కాంగ్రెస్ దే లేకుంటే చేజార్చుకున్నట్టే.**

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 16(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రం కోసం సబండవర్గాలు మహా ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణ కోటి ఆశలతో నిధులు నీళ్లు నియామకాలు సకల జనులకు అంది సుభిక్షంగా ఉంటుందని చివరి దశ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ. 1200 మంది ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఎజెండాగా ఆవిర్భవించిన పార్టీ, ప్రజల ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యంగా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేయించడం. ఇవన్నీ ఒక చరిత్ర , రాష్ట్రము ఏర్పాటైన తర్వాత రాష్ట్రం కోసం పోరాడిన పార్టీకి అవకాశం ఇచ్చి దేశానికి ఆదర్శంగా పాలన జరిగే విధంగా ఉంటుందని ప్రజలు నమ్మి ఆ విశ్వాసంతో గత ప్రభుత్వాన్ని అందలమెక్కిస్తే వారి కుటుంబ పాలన నియంత పాలనాలో ప్రజలను మరచిపోయి అవినీతి అక్రమాల్లో కూడుకుపోవడం జరిగింది ఉద్యమకారులను మరిచి ద్రోహులకు పెద్దపీట వేయడం ప్రజలు జీర్ణించుకోలేకపోయారు అభివృద్ధి పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వాంశం వైపు నడిపిస్తున్నారని మేధావులు ప్రజలను మేల్కొలుపు చేస్తే పదేళ్ల తర్వాత ఆ ప్రభుత్వానికి చరమగీతం పాడి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటుకు నాంది పలికారు. కోటి ఆశలతో కొత్త ప్రభుత్వాన్ని స్వాగతించిన ప్రజలకు నిరాశే మిగులుతుంది, అభివృద్ధి వెనుకకు పోయిందని తెలంగాణ జిడిపి తగ్గిందని అప్పుల్లో కూడుకుపోయిన తెలంగాణ సంక్షేమ పథకాలు అందించడం విఫలమవుతుందని పదే పదే ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. భవిష్యత్తును ఎంతో అందంగా ఊహించుకున్న ప్రజలు, తమ కలలు సాకారం అవుతాయి అనుకున్నారు కానీ కలలు కలలుగానే మిగులుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ వారి జీవితాల్లో మార్పు రావడం లేదు. ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజలకు ఇంతవరకు న్యాయం జరగలేదని జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాసం రాయడం వారు చేస్తున్న తప్పిదాలను సరి చేసుకొని మరోసారి అవకాశం కోసం ప్రజలకు దగ్గర కావాలనేదే నా అభిప్రాయం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అనివార్యం కావాలనేదే మా ఆలోచన అందుకు పునాది తెలంగాణ రాష్ట్రం నుండే మొదలు కావాలనేదే మా ఆలోచన ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే ప్రజలకు కావాల్సిన విషయాలపై అవగాహన చేస్తూ నిజంగా రాష్ట్రం అప్పులల్లో కూడుకుపోయి ఉంటే ప్రజలకు వివరించి పథకాల్లో ఇతర సంక్షేమ పథకాల్లో వారికి అందించే భృతి తగ్గించడమో, ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రులకు ముఖ్య మంత్రులకు ఇచ్చే జీతభత్యాల్లో కోత విధించడం ఇతర విధివిధానాలు ప్రభుత్వం ప్రజల కోసం చేయాల్సినటువంటి మంచి పనులను వివరిస్తూ ప్రజలను తమ వైపుకు ఆలోచింపజేసే విధంగా చైతన్యం చేయాల్సిన అవసరం ఉన్నది ఎందుకంటే ఇతర దేశాల్లో ఆర్థిక సంక్షోభం వల్ల ఎన్నో నష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ దేశాలు ఇప్పటివరకు కూడా ఆర్థిక సంక్షేమం నుండి బయటపడలేకపోతున్నాయి కాబట్టి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది , వారికి కొంత న్యాయం జరిగే విధంగా సంక్షేమ పథకాలు ఇస్తూ భవిష్యత్తు నిర్మాణంలో మంచి జరిగే విధంగా భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం కానీ కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు కొట్టే విధంగా చర్యలు తీస్తూ ఉద్యోగాల్లో నష్టం చేస్తూ సమ సమాజాన్ని నిర్మించే బాధ్యత కలిగి ఉన్న ప్రభుత్వాలే ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అది అంతిమంగా ప్రజా వ్యతిరేకతకు దారి తీసి ప్రభుత్వాలను కూల్చిపోయే విధంగా మరోసారి అవకాశం రాలేని స్థితికి తీసుకురావద్దనేది అభిప్రాయం వ్యక్తిగత లాభాల కోసం కుటుంబ స్వార్థ ప్రయోజనాల కోసం ఒక పదవిని ఉపయోగించుకోవద్దనేది ఈ ప్రభుత్వం లోని పెద్దలకు తెలియజేస్తున్నాం, తెలంగాణ రాష్ట్రంలో అన్ని తరాల వారు గుర్తు చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం పాలన ఉండాలని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని మా ఆకాంక్ష. కోటి ఆశలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటూ వస్తున్న ప్రజలు ప్రతిసారి మోసపోతూనే ఉన్నారు గోసపడుతూనే ఉన్నారు పార్టీల కోసం పని చేసినటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగడం లేదు. ఆ నాయకులకు అవకాశం రావడం లేదు తద్వారా సమ సమాజ నిర్మాణానికి ఆటంకాలు కలుగు తుంది ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా వ్యవస్థను మార్చే రాజకీయాల వైపు ఒక్కసారి అడుగులు వేసి చూడండి జనం నీరాజనం పడతారు తెలంగాణ ఉద్యమాన్ని 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినాడు ఒక్క రూపాయి కూడా ఆశించకుండా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం జరిగింది ఆ విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించి ప్రజలు మొన్నను పొందారు అదే విధంగా పాలన ఉండి ఉంటే వారికి నీరంతరం ప్రజలు నీరాజనం కట్టేవా, కాబట్టి గతంలో జరిగిన తప్పిదాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నేర్చుకొని ఆ తప్పిదాలు చేయకుండా బంగారు భవిష్యత్తు కాంగ్రెస్కు ఉండాలని వచ్చిన అవకాశాన్ని చేతులారా చేజార్చుకోకుండా చూసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆదర్శవంతమైన పాలన కోసం వేచి చూస్తూ మీ ఓటర్, తెలంగాణ వాది.




ఆర్టికల్ రాసింది:
తాడిశెట్టి క్రాంతి కుమార్
తెలంగాణ ఉద్యమకారుడు, రాజకీయ విశ్లేషకుడు,
హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్,
తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్,
వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్.

# మాలలంతా భారీ సంఖ్యలో పాదయాత్రను విజయవంతం చేయాలి



## - ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల అధ్యక్షులు గన్నె నాగరాజు...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల అధ్యక్షులు గన్నె నాగరాజు శనివారం రోజున మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 19వ తేదీన భద్రాచలంలో మొదలుపెట్టిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లిసుధాకర్ యొక్క పాదయాత్ర 19వ తేదీన నా రాజన్న సిరిసిల్ల జిల్లాలోకి రాబోతున్నందున వారికి ఘన స్వాగతం పలకడానికి వారితో పాటు కలిసి నడవడానికి మాల జాతి యొక్క సత్తా శక్తి సామర్థ్యాలను చూపించడానికి మండలంలోని ప్రతి గ్రామ ప్రతి ఇంటి నుంచి ఒకరు తరలి రావలసిందిగా పిలుపునివ్వడం జరిగింది పాదయాత్ర ముగింపు సభ డిసెంబర్ 01 తారీఖున తెలంగాణ రాష్ట్ర రాజధాని లో మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయడానికి కొద్దిరోజుల క్రితం రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ బహిరంగ సభ 24 తారీఖు నాడు నిర్వహిస్తాం అనుకున్నప్పటికీ రాష్ట్రస్థాయి ముఖ్య నేతలు మరియు జిల్లాలోని ప్రతి గ్రామాల్లో వ్యవసాయ పనుల నిమిత్తం అట్టి బహిరంగ సభను వాయిదా వేయడం జరిగింది డిసెంబర్ తర్వాత అందరి ఆలోచనతో నిర్వహించడం జరుగుతుందని కావున అనుమానాలకు అపోహలకు తావివ్వకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా సభ 19న మన జిల్లాలో కొనసాగే పాదయాత్ర కోసమే సంసిద్ధులై ఉండి డిసెంబర్ 1న భారీ బహిరంగ సభకు చేరుకునేలా చూడాలని మాల సోదరులకు పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బాధ్యులు మల్యాల రాజ్ వీర్ ఎడబోయిన రాజు ఎగదండి స్వామి బండ రమేష్ తోపాటు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు టేకుమల్ల బాలయ్య దోసల ఉపేందర్ దోశల శంకర్ గదం ఆదిత్య తోడేటి సుదర్శన్ టేకుమల రాజు దోసల రాజనర్సు టేకుమల చిన్న పిట్లశ్రీధర్ బరిగేల బిక్షపతి చింతకింది స్వామి పిట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ సభ్యత్వ నమోదుపై బూత్ స్థాయి సమావేశం...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం ఎల్లమ్మ దేవాలయం వద్ద భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుపై బూత్ స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శీలం రాజుగారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 44 బూత్ లులి ఉన్నాయని ప్రతి బూత్ లో ఇద్దరు సభ్యులు ఒక్కొక్కరూ 100 క్రియాశీల సభ్యత్వాలు చేయాలని సూచించారు. నవంబర్ 17వ తేదీతో సభ్యత్వ నమోదుకు గడువు ముగియనుందని ఆ లోపు ఎక్కువ సంఖ్యలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని పేర్కొన్నారు. తదుపరి బూత్ అధ్యక్షుల ఎంపిక ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని తెలిపారు ఈ సమావేశంలో నాయకులు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి ఎలేందర్ మాజీ ఎంపీటీసీ కోటయ్య రాజేందర్ రెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షుడు కోడే రమేష్ బీజేవైఎం మండల అధ్యక్షుడు విగ్నేష్ ఓబిసి మోర్చా అధ్యక్షుడు మురళీమోహన్ సీనియర్ నాయకులు సర్వోత్తమ్ పత్తి స్వామి మాజీ వార్డ్ మెంబర్ రాజేందర్ రెడ్డి నర్సింలు గాండ్ల రాజన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# శివయ్య క్షేత్రంలో కృతిప్రోత్సవం జ్వాల తోరణం...

## -అయ్యప్ప క్షేత్రంలో కోటి దీపోత్సవం లక్ష వత్తులతో దీపాలు

(తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా నవంబర్ 16) వైరాలోని పూర్వ శివాలయం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో జ్వాలాతోరణం జ్యోతిర్లింగార్చన శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప క్షేత్రంలో కోటి దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు క్షేత్రంలో 108 మంది మహిళలతో లక్ష వత్తులతో దీపోత్సవం నిర్వహించారు .కార్తీక పౌర్ణమి రోజు రాత్రి ఆలయాల్లో రెండు కర్రల నాటి వాటిపై అడ్డుగా మరో కర్ర పెట్టి దానిపై ఎండు గడ్డిని తోరణాల చేశారు .ఈ గడ్డి పై నెయ్యి పోసి మంట వెలిగించారు ఆ జ్వాల కింద నుంచి పల్లకిలో శివయ్యను మూడుసార్లు ఊరేగించారు ఆ తర్వాత జ్వాల కింద నుంచి దాటేందుకు భక్తులు పోటీ పడ్డారు జ్వాలాతోరణ విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు కార్తీక పౌర్ణమి రోజున జ్వాలాతోరణం కింద నడిచినప్పుడు పరమేశ్వర ఇప్పటివరకు చేసిన పాపాలు ఈ మంటలు దహనమై పోవాలి అని ఇకపై ఎలాంటి తప్పులు చేయకుండా అనుగ్రహించు అని మనస్ఫూర్తిగా నమస్కరించుకొని జ్వాలాతోరణం బస్మాని బొట్టుగా పెట్టుకుంటే భూతపేత పిశాచులు బాధలు తొలగిపోతాయని తెలిపారు అమృతం కోసం క్షీరసముద్రాన్ని మధించినప్పుడు ముందుగా హాలాహలం బయటకు వచ్చిందని సమస్త సృష్టి నాశనం



చేసే విషం నుంచి కాపాడమని దేవతలంతా పరమేశ్వరుని ప్రార్థించారని అప్పుడు పార్వతీ దేవి అనుమతితో శివుడు విషం సేవించాడని ఆ సమయంలో తన భర్తకు ఎలాంటి మృత్యువు దరిచేరకూడదని భావించి జ్వాలాతోరణాన్ని నమస్కరించిందని అందుకే జ్వాలాతోరణం దాటిన చూసిన పుణ్యమని జాలాతోరణం పూర్తిగా కాలిన తర్వాత గడ్డిని తీసుకువచ్చి ఇంట్లో ధాన్య గారాల్లో పెడతారని ఈ గడ్డి ఉన్నచోట భూతపిశాచాలు అడుగు పెట్టలేవని ఈ గడ్డిని చోట సుఖశాంతు లభిస్తాయని తెలిపారు అనంతరం సాయి



మందిరంలో జ్యోతిర్లింగార్చన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రంగా సత్యనారాయణ స్వామి వాసవి దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ స్వామి సాయి స్వామి మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోస్ సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు తల్లపరెడ్డి గోపాల కృష్ణారెడ్డి పిల్లలమర్రి శ్రీకాంత్ వెంకటేశ్వరరావు ఏడు నూతల బుచ్చి రామారావు అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ పెనుగొండ రామారావు రంగా జనార్దన్ రావు తదితరులు జ్వాలాతోరణం జ్యోతిర్లింగార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు

# కిట్స్ వరంగల్ క్యాంపస్ లోని ప్లే ఫీల్డ్స్‌లో ఘనంగా 41వ ఎన్యువల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 16 తెలంగాణ పత్రిక)స్వయం ప్రతిపత్తి 2020-2024 సంవత్సర బ్యాచ్ విద్యార్థుల 41వ వార్షిక గ్రాడ్యుయేషన్ డే ని ఉత్సహంగా విజయవంతమని ఫార్మర్ రాజ్యసభ యం పి. మరియు కిట్స్ వరంగల్ గవర్నింగ్ బాడీ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు సగర్వంగా వెల్లడించారు.అకడమిక్ అండ్ కో కరికులర్ ఆక్టివిటీ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థిని విద్యార్థుల కి బంగారు పతకాలు, అకడమిక్ మెరిట్ అవార్డులు మరియు డిగ్రీలు బి.టెక్., ఎం. టెక్ ఎంబీఏ గ్రాండ్ అంట్స్ అందజేసామని ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రస్ఫుటంగా వెల్లడించారు. కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్, (కిట్స్ వరంగల్) తెలంగాణ వారు 7వ అటానమస్ బ్యాచ్ (2020-24) 41వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు విజయవంతంగా నిర్వహించామని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సగర్వంగా తెలిపారు.కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్, (కిట్స్ వరంగల్) తెలంగాణ వారు 5వ మరియు 6వ అటానమస్ బ్యాచ్‌ల (2020-24) 41వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు, కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని ప్లే ఫీల్డ్స్‌లో విద్యార్థుల విజయాలు మరియు ప్రశంసల అద్భుతమైన రికార్డుతో ఘనంగా నిర్వహించామని ఫార్మర్ రాజ్యసభ యం పి., గవర్నింగ్ బాడీ చైర్మన్, కిట్స్ వరంగల్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, వరంగల్ కాకతీయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిథిగా కాకతీయ యూనివర్సిటీ, వరంగల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లా రెడ్డి కోశాధికారి పి. నారాయణరెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఫార్మర్ రాజ్యసభ యం పి., గవర్నింగ్ బాడీ చైర్మన్, కిట్స్ వరంగల్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు తెలిపారు. ఈ గ్రాడ్యుయేషన్ డే ఓపెన్' అనిఫార్మర్ రాజ్యసభ యం పి., గవర్నింగ్ బాడీ చైర్మన్, కిట్స్ వరంగల్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు ప్రకటించారు, ఆ తర్వాత ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఇన్స్టిట్యూట్ నివేదికను ఉత్సహంగా సమర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి, వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ఆగస్టు సమావేశమ్ లో విధ్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగించారు. ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్ ప్రకారం ఐటీ రంగానికి సంబంధించి భారత జీడీపీ 7.5 గా ఉందని, టెక్నాలజీ రంగంలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని వివరించారు. డేటా సైన్స్, ఏ ఐ, మెషిన్ లెర్నింగ్, ఐఒటి, శక్తి వనరులు, డిజిటల్ ప్రాంతాలు మరియు ఆటోమేషన్ పరిశ్రమలు వంటివి. తెలంగాణ హెరిటేజ్ హబ్, ఐటీ, బయోటెక్నాలజీ, ఫుడ్, ఫార్మా పరిశ్రమల కేంద్రం. విద్యార్థి ఇంజనీర్‌గా పరిశ్రమలో ఉత్తమంగా సరిపోయేలా క్రిటికల్ థింకింగ్, స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థలకు సంబంధించిన నైపుణ్యాల ద్వారా సమస్య పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలి. భారతదేశం ప్రతిష్టాత్మకమైన దేశం. విద్యార్థి లోకం ఉన్నతమైన గౌరవాన్ని సాధించేందుకు ఆకాశమే హద్దు. వారు సమాజ అభివృద్ధికి పెద్దపీట వేస్తారు. స్టార్టప్‌ల ద్వారా కార్పొరేట్ పారిశ్రామిక కార్యాలయాలను ప్రారంభించండి. మీ వినూత్న నైపుణ్యాల మెరుగుదల కోసం టీ-హబ్, వి - హబ్ ఉపయోగించండి. ఈ అత్యంత డిమాండ్ ఉన్న సంస్థ యొక్క వారసత్వం మరియు ఉత్సాహ పూరితమైన విద్యా వాతావరణం, భవిష్యత్తును ఆత్మ విశ్వాసంతో ఎదుర్కోవడం మరియు రాబోయే సవాళ్లను స్వీకరించడం ద్వారా నేను ఎంతో ఆకట్టుకున్నాను.ఫలవంతమైన జీవితాన్ని గడపడానికి విజయం వైపు సానుకూల తులనాత్మక మరియు ప్రగతి శీల మనస్సును ఎంచుకోండి అని తెలిపారు. “మీ అందరి భవిష్యత్తు విజయం, ఆవిష్కరణలు మరియు కనికరం లేని జ్ఞానంతో నిండి ఉండాలని కోరారు. ఈ ఆధునిక సాంకేతికత తో చాలా వేగవంతమైన అభివృద్ధి ద్వారా కార్పొరేట్ రంగాల నియంత్రణలు మరియు చలన శీలత



సులభతరం చేయబడ్డాయి. ఫలవంతమైన జీవితాన్ని గడపడానికి వ్యక్తిత్వం మరియు జ్ఞానం సరైన కలయిక అని, మీ అందరి భవిష్యత్తు విజయం, ఆవిష్కరణ మరియు నిరంతర జ్ఞానంతో నిండి ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో అతిథి, వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పురోగతి చాలా అవసరం అయితే, మనల్ని ముందుకు నడిపించే పునాదిని అంటే అకడమిక్ ఎక్సలెన్స్‌ను మనం మరచిపోకూడదు. నేర్చుకోవడం మరియు మేధో వృద్ధిపై మీ నిబద్ధత మీ భవిష్యత్తు ప్రయత్నాలకు పునాది. విద్యావేత్తలకు ప్రాధాన్యత ఇవ్వండి, కానీ విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు సమస్య-పరిష్కారాన్ని కలిగి ఉన్న విద్యకు సమగ్ర విధానాన్ని కూడా పెంపొందించుకోండి. దాదాపు పదిహేను మంది అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయంలో పి హెచ్. డి మార్గ దర్శకత్వం కలిగి ఉన్నారు మరియు కొంతమంది అధ్యాపకులు పి హెచ్.డి కోసం నమోదు చేయబడ్డారు. కాకతీయ విశ్వ విద్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో ప్రోగ్రామ్. వారు ఐ ఎఫ్, ఏస్ సి ఐ, ఈ ఐ, మరియు స్కోపస్ జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలను ప్రచురిస్తున్నారు. ఆ విధంగా, రెండు సంస్థలు వ్యక్తిగత స్థాయిలో మరియు సంస్థాగత స్థాయిలో పరస్పరం ప్రయోజనం పొందుతాయి. యువ గ్రాడ్యుయేట్‌ల విచారణ మీ భవిష్యత్ ప్రయత్నాలకు నైపుణ్యాలను పెంపొందించడానికి దారి తీస్తుందని రెడ్డి సలహా ఇచ్చారు. కిట్స్ వరంగల్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల పురోగతికి, ముఖ్యంగా క్యాంపస్ ప్లేస్ మెంట్‌ల కోసం పాఠ్యాంశాలు మరియు మూల్యాంకన పథకం గురించి ఖచ్చితమైనది. దాదాపు పదిహేను మంది అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ మార్గ దర్శకత్వం కలిగి ఉన్నారు మరియు కొంతమంది అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయం లోని ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్డీ ప్రోగ్రామ్ కోసం నమోదు చేసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో అద్భుతమైన విజయాలతో %×% 2 ఆర్ ఈ (ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్) మెథడాలజీతో యన్ ఐ టి లు, ఐ ఐఐ టీ లు మొదలైన సంస్థలు పరిశోధనలను ప్రోత్సహిస్తున్నందుకు కిట్స్ వరంగల్ ని కొనియాడారు. ప్రభుత్వంతో సమర్థవంతంగా రాష్ట్ర స్థాయి ప్రైవేట్ సంస్థలతో కన్సార్టియంలను ఏర్పాటు చేయడం ద్వారా అనువర్తిత పరిశోధనలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఆరోగ్యమే సంపద అని తెలిపారు. ఫార్మర్ రాజ్యసభ యం పి., కిట్స్ వరంగల్ గవర్నింగ్ బాడీ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంతా రావు అధ్యక్షోపన్యాసం చేశారు. ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ సౌకర్యాలను ఉపయోగించుకోండి మరియు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి మీ విమర్శనాత్మక ఆలోచనను అభివృద్ధి చేయండి. కిట్స్ వరంగల్‌లోని డైనమిక్ గ్రాడ్యుయేండ్‌లు తమ జీవితంలో నిరంతరం విజయాలు సాధిస్తూ, సమాజ నిర్మాణానికి నాంది పలికిన రోజు ఈరోజు అని అన్నారు. టెక్నాలజీలో వేగవంతమైన మార్పును ప్రారంభించండి. ఇప్పటి తరం టెక్నాలజీ ప్రపంచంలో పుట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం



తో సమానంగా వాటిని అభివృద్ధి చేయకపోతే చాలా మార్పు ఉంటుంది. మార్పులు రోజూ జరుగుతూనే ఉన్నాయి. ఇంజనీర్లు వాస్తవ ప్రపంచ సమస్యలపై పని చేయాలి కానీ గ్రామీణ మరియు పట్టణ డిమాండ్ల మధ్య అసమానతలను దృష్టిలో ఉంచుకుని డబ్బు కోసం పని చేయకూడదని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఇటీవల, నలుగు (4) ఎంటెక్ ప్రోగ్రామ్‌లు మొదటిసారిగా నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ ( యన్ బి ఎ ) ద్వారా మూడు సంవత్సరాల కాలానికి గుర్తింపు పొందాయి. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 28 మందికి బంగారు పతకాలు అందజేశామన్నారు యం బి ఎ న్యూఢిల్లీచే గుర్తింపు పొందిన టైర్-1 మొత్తం తొమ్మిది విభాగాలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మరియు అధిక అర్హత కలిగిన ఫ్యాకల్టీని అందించడం ద్వారా విద్యార్థులను సాంకేతికంగా ఉన్నతంగా మరియు నైతికంగా బలంగా చేస్తున్నా మని పేర్కొన్నారు. కిట్స్ వరంగల్ బహుళజాతి కంపెనీలతో మరియు ప్రభుత్వ. పరిశోధనా కేంద్రాలతో మొత్తం 35 యం ఓ యు లను కలిగి ఉంది. ఇన్‌స్టిట్యూట్ గత కొన్ని సంవత్సరాలుగా మంచి ప్లేస్‌మెంట్ సీజన్‌లను బహుళజాతి కంపెనీలలో 2022-23లో 82% మరియు 2023-24లో 61% సాధించారు.. ఈ సంస్థ 27,150 మంది పూర్వ విద్యార్థులను కలిగి ఉంది, వారు ప్రపంచవ్యాప్తంగా మంచి స్థానంలో ఉన్నారు మరియు పరిశ్రమ, విద్యారంగం మరియు పరిశోధనలలో బాధ్యతాయుతమైన స్థానాలను కలిగి ఉన్నారు. మా మేనేజ్‌మెంట్ విద్యార్థులు మరియు అధ్యాపకుల ప్రయోజనం కోసం వారి పరిశోధన పని కోసం అందుబాటులో ఉన్న సరికొత్త సాఫ్ట్‌వేర్ మరియు చక్కగా అమర్చబడిన ప్రయోగశాలలను అందిస్తోంది. లైబ్రరీ లో రిమోట్ యాక్సెస్ విధానం ద్వార విధ్యార్థులు, అధ్యాపకులు సులభ రీతి లో పరిశోధనా పని కోసం ఉపయోగించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి పి నారాయణ రెడ్డి, కిట్స్ యాజమాన్య కమిటీ సభ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, వి.సతీష్ కుమార్, శ్రీ. వి. కిషన్ రావు, శ్రీ. ఇ. వెంకట్రామ్ రెడ్డి, శ్రీ. కె. దేవి ప్రసాద్, శ్రీ. ఎ. సత్యనారాయణ రాజు, డా. వి.పవన్, శ్రీ. కె. ప్రతాప్ రెడ్డి, శ్రీ. ఎ. హరీష్ మరియు శ్రీ. వి. శ్రీరామ్ రావు కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, పరీక్షల నియంత్రణఅధికారి ప్రో. వి రాజగోపాల్, అకడమిక్ అఫైర్స్ డీన్, ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, సిఒఇ ప్రొఫెసర్ వి. రాజగోపాల్, అదనపు పరీక్షల నియంత్రణఅధికారి, డా బి కిరణ్ కుమార్, డాక్టర్.ఎస్.ఉమామహేశ్వర్ డాక్టర్.డి.రాజయ్య, యుజి కోర్సుల ఇన్‌చార్జి ఫ్యాకల్టీ డాక్టర్ పి. ప్రభాకర్ రావు, పిజి కోర్సుల ఇన్‌ఛార్జ్ ఫ్యాకల్టీ డాక్టర్ ఆర్. శ్రీకాంత్, వివిధ విభాగాల డీన్లు మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు, అసోసియేట్ ప్రొఫెసర్, డా. డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు, సిబ్బంది, 1200 కు పైగా విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జీరో టిల్లైజ్ మొక్కజొన్న పంట పై అవగాహన కార్యక్రమం

కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలో గౌరపూర్ గ్రామంలో పూడూరు సొసైటీ చైర్మెన్ బండ రవీందర్ రెడ్డి పొలంలో జీరో టిల్లైజ్ మొక్కజొన్న పంట విత్తే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ అవగాహన కల్పించడం జరిగినది.ఇందులో భాగంగా విత్తనాలను వరసల మధ్య దూరం 60.సీ మీ. వరుసలోని విత్తనాల మధ్య దూరం 20-25 .సీ మీ.ఉండే విధంగా విత్తుకోవాలని సూచించడం జరిగింది.కలుపు నివారణకు విత్తిన 3.రోజుల లోపు 800-1000.గ్రాముల అట్రాజిన్ మరియు 1 లీటర్ పారాక్వాట్ ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించడం జరిగింది జీరో టిల్లైజ్ వలన దున్ను ఖర్చులను తగ్గించడమే కాకుండా మొదటి 2 తడులని కూడా ఆదా చేయవచ్చని



చెప్పడం జరిగింది.

# రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16: తెలంగాణ పత్రిక పాపన్నపేట మండలం ఎల్లాపూర్ లో ఉన్న సత్య సాయి రైస్ మిల్ ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం సేకరించిన అనంతరం రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. లారీలు ట్రాక్టర్లు రోడ్డు ఇరువైపులా నిలవడం వల్ల వాహనా దారులకు ఇబ్బందులు పడుతున్నారు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని లారీలను బయట నిలపకుండా చూడాలని రైస్ మిల్లర్ యాజమాన్యానికి సూచించారు. లారీల లోడింగ్- అన్లోడింగ్ ప్రక్రియ త్వరితగతులు చేపట్టాలని, రైస్ మిల్లులో కూలీలను



పెంచుకోవాలని లారీలను పెంచుకోవాలని మిల్లుల యజమానులకు వారు తెలిపారు.

# పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16: తెలంగాణ పత్రిక తెలంగాణ పారా మెడికల్ బోర్డు సెక్రటరీ నోటిఫికేషన్ అనుగుణంగా మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్తీసియా టెక్నీషియన్ కోర్సులకు ప్రవేశానికి గాను అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల సమర్పనకు ఈ నెల 20న చివరి తేదీ అని తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ వైద్య కళాశాల మెదక్ నందు సంప్రదించాలని ఆయన కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పెబ్బేరు బిఆర్ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక నవంబర్ 16 శనివారం నాడు వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పెబ్బేరు పట్టణ%ఁ%మండల బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పదిరోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి వరిధాన్యం కొనుగోలు జరగలేదని పైగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామన్నారు కానీ ఇప్పటివరకు ఇలాంటి ఆచరణ లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం నోటి మాటలకు తప్ప చేతల్లో చూపడం లేదని విమర్శించారు అనంతరం పెబ్బేరు పట్టణ మండలం బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో పెబ్బేరు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కేవలం బడబడా కంపెనీలకు, కాంట్రాక్టర్లకు రాష్ట్రాన్ని దోచిపెడుతున్నారని అన్నం పెట్టే రైతన్న విషయంలో చులకనగా ప్రవర్తిస్తుందని ఇకనైనా ఇలాంటి వికృత చర్యలను విరమించుకోవాలని హెచ్చరించారు రైతుల పక్షాన పోరాడేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడు ముందుంటారని రైతులు అధైర్యపడొద్దని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మండల నాయకులు, యువకులు, రైతులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో నందిగామ మండలం అయ్యప్ప దేవాలయం సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురుస్వామి ఆశీస్సులు తీసుకొని భిక్షలో భాగమయ్యారు.సన్మానం:అన్నదానం నిర్వహించిన జంగారి రాములు ను విష్ణువర్ధన్ రెడ్డి శాలువాతో సన్మానించారు.సందేశం:ఈ కార్యక్రమం పట్ల ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, భక్తుల సేవలో పాల్గొనడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. అన్నదాన సేవ మన సంప్రదాయంలో ఎంతో పవిత్రమని, దీనివల్ల సర్వులకు మేలుకలుగుతుందని అన్నారు.గురుస్వామి ఆశీస్సులు:ఈ కార్యక్రమంలో ఆయన్ని ఆశీర్వదించిన గురుస్వాములు, భక్తుల ఆత్మసంతృప్తి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అనేది ఆధ్యాత్మిక దిశగా మంచి పరిణామమని అన్నారు.అన్నదానం భక్తి భావానికి ప్రతీక అని పునరుద్ఘాటించారు.

# విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు**

**- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం (నవంబర్ 16)ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ , కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి , టి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు వేణు, సిపిఐ నాయకులు రైమన్ ,కాజుద్దీన్, మాట్లాడుతూ లులి సంగారెడ్డి మండలంలో కోత్లాపూర్ శివారులో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న తన్సూరి స్వాతి ఈరోజు పాఠశాలలోని తరగతి గదిలో ఉదయం ఉరే సుకొని చనిపోయిందని హాస్టల్ అధికారులు తెలుపుతున్నారని స్వాతి మృతిపై సమగ్ర విచారణ జరిపి ఘటనకు బాధ్యులైన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకురావడం విద్యార్థి ఎస్ఎఫ్ఐ నాయకులకు ఫోన్ చేయడంతో ప్రజాసంఘాలుగా విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని మార్చురీ గది వద్ద నిరసన చేయడం ద్వారా విద్యార్థి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగం ఒకరికి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు,రవి,సాయి,గణేష్, తదితరులు పాల్గొన్నారు





# గ్రూప్ 3 పరీక్షలను పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16: తెలంగాణ పత్రిక మెదక్ డిగ్రీ కాలేజ్ గ్రూప్ ఎగ్జామ్నేషన్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్ ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్ ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ డిగ్రీ కాలేజ్ గ్రూప్ -03 ఎగ్జామ్ ఎగ్జామ్ హాల్ సీసీ కెమెరాస్ పరిశీలిస్తున్న కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గ్రూప్ -3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం స్థానిక మెదక్ డిగ్రీ కళాశాల లో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కు గ్రూప్ -3 శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రూప్ -3 పరీక్షలను సమన్వయంతో సజావుగా నిర్వహించాలని ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా సమన్వయంతో ఈ నెల 17,18 తేదీలలో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షలను సజావుగా నిర్వహించాలని తెలిపారు.19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు మెదక్ సబ్ డివిజన్- 12 పరీక్షా కేంద్రాలు నిర్వహించగా తూప్రాన్ సబ్ డివిజన్లో -07 సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధన ప్రకారం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, విమర్శలకు తావివ్వకుండా అభ్యర్థులను పరీక్ష హాలులోకి తనిఖీ చేసి పంపించాలని తెలిపారు.అభ్యర్థుల అటెండెన్స్ ఆరోపణలకు తావివ్వకుండా చూడాలని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్, ఆన్లైన్ అటెండెన్స్ లో వ్యత్యాసం రాకుండా నిర్వహించాలని అన్నారు. అభ్యర్థుల వెంట సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ లను పరీక్ష కేంద్రాలకు తీసుకురాకూడదని తెలిపారు. ప్రతీ సెంటర్ ముందు సెంటర్ పేరు, సెంటర్ కోడ్, లు తెలిపేవిధంగా ఫ్లెక్సీ లను ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, మెడికల్ కిట్ తో పాటు వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2 గంటలకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజ్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు





# శంషాబాద్‌లో రెండవ ఏఎన్ఎంల మొదటి మహాసభ విజయవంతం చేదాం

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు,**

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో శంషాబాద్‌లో రెండవ ఏఎన్ఎంల మహాసభ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి పిలుపునిచ్చారు. శనివారం శంషాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సమస్యలను చర్చించేందుకు మహాసభ నిర్వహించారు.ముఖ్య అంశాలు,పానుగంటి పర్వతాలు రాష్ట్రంలో 7000 మంది రెండవ ఏఎన్ఎంలు ఉన్నారని పేర్కొన్నారు.గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ వీరి సేవలను రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయమని విమర్శించారు.ఈ ఏఎన్ఎంలు తమ కృషి ద్వారా ప్రభుత్వాలకు అనేక అవార్డులు సాధించిపెట్టారని, కానీ తగిన గుర్తింపు మాత్రం పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మహాసభ ఉద్దేశం:1. రెండవ ఏఎన్ఎంల సమస్యలను వివరంగా చర్చించడం.2. భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం.3. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం. ప్రముఖ పాల్గొనేవారు:పామిడి శేఖర్ రెడ్డి - జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు నాయక్ - జిల్లా కార్యదర్శి,జే పద్మ - రాష్ట్ర నాయకురాలు,సక్కుర నాయక్ - జిల్లా కార్యవర్గ సభ్యుడు,ఎండి యూసుఫ్ - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు,పాలమాకుల జంగయ్య - సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎం నరసింహ - రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి,రామాంజనేయులు - రాష్ట్ర,నాయకుడు,పిలుపు:పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ప్రతినిధులు మహాసభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ ఐకమత్యంతో పనిచేయాలని తెలిపారు.సందేశం:ఈ మహాసభ ద్వారా రెండవ ఏఎన్ఎంలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభావవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.



# రైతులను రారాజును చేయడమే నూజివీడు సీడ్స్ వారి లక్ష్యం

**- నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం తోనే రైతులకు అధిక దిగుబడి**

**- నూజివీడు సీడ్స్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- కొత్తగూడ మండలంలో రైతులను రారాజు గా తీర్చిదిద్దడమే నూజివీడు సీడ్స్ లక్ష్యం అని, నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడంతోనే రైతులకు దిగుబడి ఎక్కువ వస్తుందని, నూజివీడు సీడ్స్ వరంగల్ ఏ ఎస్ ఎమ్. మురళీ మోహన్ అన్నారు. శనివారం రోజున మండలంలోని గుంజేడు గ్రామానికి చెందిన, భూక్య భద్రు అనే రైతు పొలం లో వేసిన నూజివీడు సీడ్స్ వారి, సంధ్య వరి వంగడం పై నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన ఏ ఎస్ ఎం. మురళీమోహన్ మాట్లాడుతూ.. రైతులు అన్ని విధాల తక్కువ పెట్టుబడితో, అధిక దిగుబడి లాభాలను పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి, వరి వంగడంతోనే సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రైతు వేసిన సంధ్య వరి వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ యొక్క సంధ్య వరి వంగడం ఎటువంటి తెగుళ్ళకైనా తట్టుకుంటుందని, ఇతర రకాలతో పోల్చుకుంటే ఈ సంధ్య వరి వంగడం అధిక గింజలను, అధిక బరువు ను కలిగి ఉంటుందని అన్నారు. నూజివీడు సీడ్స్ కంపెనీ గత 50 సంవత్సరాల నుండి రైతులకు మేలైన విత్తనాలను అందిస్తున్నదని, ఈ విత్తనాలను వేసిన రైతులు అధిక లాభాలను పొందుతున్నారని అన్నారు. కావున రైతులు అంత కూడా అధిక దిగుబడి పొందాలంటే, నూజివీడు సీడ్స్ వారి నాణ్యమైన మేలైన విత్తనాలతోనే సాధ్యమని అన్నారు. ఈ యొక్క రైతు క్షేత్ర ప్రదర్శనకు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సేల్స్ ఆఫీసర్ పి.నాగరాజు, కొత్తగూడ టీ ఎఫ్ ఏ. రాజ్ కుమార్, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మాట నిలబెట్టుకున్న మంత్రి దామోదర...

తెలంగాణ పత్రిక నవంబర్(16) వట్టిపల్లి సంగారెడ్డి-వట్ పల్లి మేడికుంద తాండా నుండి మేడికుంద గ్రామం వరకు బి టీ రోడ్డు పనులకు భూమి పూజ చేయడం జరిగింది ఎన్నికల ముందు మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా ఇచ్చిన హామీ మేరకు తాండావాసుల కల నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఆదివాసుల కష్టాలకు స్పందించి, రవాణా సదుపాయం కల్పించినందుకు మేడికుంద గ్రామ ప్రజలు, తాండ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ పట్లోళ్ల రాజశేఖర్ రెడ్డి , తాండ మాజీ సర్పంచ్ చందర్ నాయక్, మేడికుంద మాజీ యం, పి,టి, సి, శంకరప్ప మేడికుంద గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కహార్ రావు, యూత్ విష్ణురావు పాటిల్, సొమ్లానాయక్ , శంకర్ నాయక్, అమ్రే నాయక్, గోప్యా నాయక్, సర్పన్, నాగేష్, రనజా నాయక్ , చందర్ భూమిపూజలో పాల్గొన్నారు.

# ఇండ్లు ఇచ్చారు సౌకర్యాలు మరిచారు...

రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక నవంబర్ 16 . రాజన్న సిరిసిల్ల పెద్దూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న సమస్యలు ఇంత అంత కాదు శానిటేషన్ ఊసే లేదు, చెత్త ట్రాక్టర్ 10 రోజులకు కానీ రాదు , డ్రైనేజీ ని పట్టించుకునే నాథుడే లేడు ,ఇగ నీటి కష్టాలు ఆ దేవుడికే తెలియాలి మిషన్ భగీరథ నీరు ట్యాప్ లో ఎప్పుడు వస్తాయో కూడా తెలీదు భవనాల్లో ఉండే నిరుపేద వికలాంగులు , పక్షవాతం వచ్చిన వారికి తోటి వారు వారి బాధ చూడలేక ఒక్కొక్కరిగా తలో కొన్ని నీరు మోసి పైకి చేరవేస్తున్నారు ఇండ్లు వచ్చాయి అని సంతోషం లో బ్రతకాల లేదా సమస్యలలో బ్రతకాలో తెలియని పరిస్థితి లో అక్కడి ప్రజలు వారి వారి బాధలు చెప్పుకుంటూ ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఐ న్యూస్ జర్నలిస్టు తండ్రి మరణం తోటి మిత్రులు ఆర్థిక సాయం

పాలకుర్తి నవంబర్16(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో తోటి ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుడు ఐ న్యూస్ రిపోర్టర్ సట్ల మహేందర్ తండ్రి ఉప్పలయ్య నిన్న సాయంత్రం పరమ పదించి నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తు, ఈరవెన్ను గ్రామంలో భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎలక్ట్రానిక్ మీడియా ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా(ఏబీఎన్), జిల్లా కమిటీ సభ్యులు భూమ రూపెందర్(బిగ్ టీవీ),కొండపర్తి విష్ణు మూర్తి(సాక్షి టీవీ),గజ్జి రాజు(మహా న్యూస్),సోమేశ్వర చారి(ఎన్టీవీ), ఏండి జమలుద్దీన్( ఇండియా నౌ),బాలరాజు(డిడి న్యూస్) మానవతా దృక్పథంతో మిత్రునికి పదివేల రూపాయలు ఆర్థికంగా అందజేయడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన" ఐ" న్యూస్ రిపోర్టర్ సట్ల మహేందర్ తండ్రి మరణ వార్త విన్న వెంటనే స్పందించిన తోటి



ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సట్ల మహేందర్ తన తోటి ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞత తెలియజేయడం జరిగింది.

# ములుగు జిల్లాలో ప్రభుత్వ అధికారులను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారా జిల్లా కలెక్టర్ చెప్పాలిడా, జాడి రామరాజు నేత.

తెలంగాణపత్రికనవంబర్ 16,కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేతమాట్లాడితూ... ములుగుజిల్లాలోకన్నాయిగూడెం మండలం గుర్రవుల కేంద్రం లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రాభించడానికి ఏమైనా అర్హతలు ఉన్నాయో జిల్లా కలెక్టర్ చెప్పాలని అన్నారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్రములో ములుగు జిల్లాలో ఉన్నారా లేక ప్రభుత్వ అధికారులు ఉన్నారా లేక కాంగ్రెస్ పార్టీ లో ప్రభుత్వ అధికారలు విలీనం అయ్యారో జిల్లా కలెక్టర్ చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార్ల విధానం మారక పోతే ప్రజల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం లు చేపడుతామని, బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి డా, జాడి రామరాజు నేత పేర్కొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల మధ్య"రంజిత్ రెడ్డి"బర్త్ డే..

( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు నవంబర్ 16: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత కాసం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు నెల్లికుదురు అమూల్య గార్డెన్ లో పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య శనివారం ఘనంగా జరిగాయి.రంజిత్ రెడ్డి తో కలిసి నాయకులు కేకు కట్ చేశారు. మిఠాయిలు తినిపించుకొని పంచిపెట్టారు.బొకేలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..అత్యంత ప్రజాదరణ కలిగిన రంజిత్ రెడ్డి రాబోయే రోజుల్లో మరింత ఎదిగి ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంతాన్ని ఏలి మండలాన్ని అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తమతమ ఆకాంక్షల కనుగుణంగా నడుచుకుంటానని మీ ఆకాంక్ష నాపై మరింత బాధ్యత పెంచాయన్నారు. అనంతరం భోజన వితరణ స్వీకరించారు.కార్యక్రమంలో సీనియర్ నేత సత్యపాల్ రెడ్డి, డిసిసి



ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,ఏఎంసి డైరెక్టర్లు,వివిధ గ్రామాల నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

కొంరంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 16,తెలంగాణ పత్రిక :జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరగనున్న గ్రూప్ 3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ఫాతిమా కాన్వెంట్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి సందర్శించి పరీక్షా కేంద్రంలో గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్ష కొరకు జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పాఠశాలలో 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష గదులలో ఫర్నిచర్, ఫ్యాన్లు, వెలుతురు సరిగా ఉండేలా చూసుకోవాలని ముఖ్య పర్యవేక్షకులను ఆదేశించారు. సి. సి. కెమెరాలు పని చేసేలా పర్యవేక్షించాలని, కాగజ్ నగర్ పట్టణంలో 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం



కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరికి దళిత దొర పేరు పెట్టింది పీపుల్స్ వార్ ఎన్కౌంటర్ పదం పుట్టిందే శ్రీహరితోనే



**-బి ఆర్ ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ కమలేష్**

ధర్మసాగర్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక): మండల కేంద్రంలోనీ బి ఆర్ ఎస్ కార్యాలయంలో శనివారం నారాయణగిరి మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి అధ్యక్షతన పత్రికా సమావేశం జరిగింది ఈ సమావేశంలో కర్ర సోమిరెడ్డి జిల్లా నాయకులు బొడ్డు ప్రభుదాస్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో నెలకొని ఉన్న ఇనపరాతి గట్ల అటవీ విస్తీర్ణం 3950 ఎకరాలు అటవీ శాఖకు కేటాయించి అటవీ భూమి ఆక్రమణకు అన్యాక్రాంతం కాకుండా చూడాలనే పిలుపుతో డాక్టర్ రాజయ్య ఇటీవల పత్రికా సమావేశంలో అటవీ భూముల వివరాలను గురించి వివరించాడని అది గిట్టని కొందరు కాంగ్రెస్ నాయకులు చిన్న పెద్ద అనే మర్యాద లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ ఉన్నారని రాజయ్య రాష్ట్ర మొదటి ఉప మంత్రిగా పనిచేశారని ఆయన గొప్ప నాయకుడని అన్నారు. యువజన నాయకుడు కమలేష్ మాట్లాడుతూ అటవీ భూమి అన్యాక్రాంతం కాకుండా డి మార్కేషన్ చేసి ఆక్రమణకు గురికాకుండా ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడకుండా చూడాలని ఉద్దేశంతో అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య సమస్యను తీసుకెళ్లి మాట్లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు మాటలతో దాడి చేస్తున్నారని అన్నారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లి న చరిత్ర కడియం శ్రీహరిది అని కడియం శ్రీహరికి దళిత దొర అనే పేరు నియోజకవర్గ ప్రజలు ఇచ్చింది కాదని అది పీపుల్స్ వార్ పెట్టిన పేరని ఇటీవల అసెంబ్లీ ఎలక్షన్స్ కు ముందు బిజెపి ఎంపీ రఘునందన్ రావు స్టేషన్ఘన్పూర్ కు సమీక్ష సమావేశం కు వచ్చి అసలు ఎన్కౌంటర్ అనే పదం పుట్టింది కడియం శ్రీహరి తోని అని చెప్పాడని అన్నారు.అన్యాక్రాంతం అవుతున్న భూములను కాపాడాలని చూసే రాజయ్య మీదికి ఎదురుదాడికి దిగడం సమంజసం కాదని అన్నారు. ఏది ఏమైనా ఇనుపరాతి గుట్టల అటవీ భూములను రక్షించే పని బిఆర్ఎస్ పార్టీ తన భుజాల పైన వేసుకుంటుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పల్ల రాజేశ్వర్ రెడ్డి బి ఆర్ఎస్ కార్యకర్తల సహకారం వల్లే ఈ ఎమ్మెల్యే పదవి కడియం శ్రీహరి ఇప్పుడు అనుభవిస్తున్నారని ఈ విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొడ్డు ప్రభుదాస్ మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి మాజీ కో ఆప్షన్ నెంబర్ జుబేదాలాల్ లక్ష్మి శాత బోయిన రమేష్ బొడ్డు ప్రతాప్ సుధాకర్ దంతూరి బాలరాజు కొత్త శ్రీనివాస్ మాచర్ల సుదర్శన్ తోట శ్రీను బొక్క దయాకర్ అజయ్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో వడ్డీల కుభేరుడు...

**- రైతులను పంటల పేరుతో దివాలా తీపిస్తున్న వైనం**

**- వడ్డీలు తీరక పంట రాబడి లేక వెట్టిచాకిరితో జీవనం**

**- ఆంధ్ర నుంచి నకిలీ మందులతో భారీగా వ్యాపారం**

**- ఏజెన్సీ చట్టాలను పాకెట్ మనీ గా వాడుతున్న బడా బాబు**



అశ్వారావుపేట ఆర్ సి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)ఏజెన్సీలో ఆయన ఒక కుబేరుడు అటువంటి వారి వద్ద నుండి నిరుపేద కుటుంబంలో అయినా గిరిజన బిడ్డలు వడ్డీలకి ధనాన్ని తీసుకొని వ్యవసాయానికి కొనసాగిస్తే పంట పండగ పండిన గిట్టుబాటు ధర లేకపోయినా తన వడ్డీ మాత్రం అక్షరాలగా వెంకటేశ్వర స్వామి వసూళ్లు మాదిరిగా నిరుపేద గిరిజన నుండి అంతే వారు వసూలు చేస్తూ ఉంటారు వారి వద్ద వడ్డీకి పడిన పద్దు జీవితకాలం మొత్తం సైతం జమ కాదన్న నిజం జరమెరిగిన సత్యం వివరాలకు అశ్వరావుపేట మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన బచ్చువారిగూడెం అనంతరం కాండ్లగూడెం ఆస్పాకా పండు వారి గూడెం రామన్నగూడెం సత్తుపల్లి అశ్వరావుపేట వంటి గ్రామ పట్టణాలలో అధిక మొత్తంలో ఆ కుబేరుడు నిత్యం వడ్డీల వ్యాపారాలు కొనసాగిస్తుంటారు అటువంటివారు వ్యాపారాలు అనగా ఆంధ్ర నుంచి వ్యవసాయానికి సంబంధించిన ఎరువులను క్రిమి సమహార రసాయనాల పదార్థాలు వంటివి వివిధ రకాల కంపెనీ కానీ మందులను దిగుమతులు చేసుకొని నిరుపేద గిరిజన బిడ్డలకు అంటగట్టి వారి వద్ద నుంచి అధిక మొత్తంలో వడ్డీ వ్యాపారాలు కొనసాగిస్తుంటారు వ్యవసాయ ప్రారంభ దిశ నుండి పంటచేతుకు వచ్చే సమయం వరకు వారు వడ్డీ ఎంత అంటారు ఎంత రాస్తారో ఎవరికీ తెలియని రహస్యం వీరి వడ్డీ వ్యాపారమే కోట్ల నడుస్తుందన్నమాట ఏజెన్సీలో ప్రతి ఒక్కరు నోట వచ్చే మాట ఏది ఏమైనా ఏజెన్సీ ప్రాంతాల్లో కుబేరులు నడుపుతున్న వడ్డీ వ్యాపారాలు గురించి గానీ వ్యవసాయ సంబంధించిన క్రిమిసంహార మందులు గాని ఏ ఒక్కరూ తనిఖీలు చేసి ఉండరు దీనికి ప్రధాన కారణం పై స్థాయి అధికారులు అటువంటి గ్రామాలను సందర్శిస్తున్నారన్న విషయాన్ని కుబేరులకు ముందుగానే తెలుస్తుంది వారు అటువంటి నెట్వర్క్ నడిపిస్తుంటారు వారి చేతిలో వివిధ రకాల నెట్వర్కులకు సంబంధించిన చరవాణి పరికరాలు సైతం వారికి అందుబాటులో ఉంటాయన్నది నగ్నసత్యమే ఏజెన్సీ ప్రాంతాల్లో రహస్యంగా నడుపుతున్న కుబేరుడు వ్యాపారాన్ని ఎవరు పసిగట్టిన దాఖలాలు ఉండవు ఏది ఏమైనా ఏజెన్సీ ప్రాంతాల్లో పిసా చట్టం 1/70 యాక్ట్ వంటి చట్టాలు మాత్రం వారి జోబిలో పర్సులో ఉన్నంత జాగ్రత్తగా ఉంటాయన్నది నగ్న సత్యం ఇటువంటి వడ్డీల వ్యాపారుల ని అరికట్టే అధికారులు జిల్లాలో లేరన్న భీమ ఆ కుబేరుడులో ఉందని నియోజకవర్గం మొత్తం నానుతున్న మాట ఇట్టి వ్యాపారస్తులపై ప్రభుత్వ అధికారులు స్పందించి ఏజెన్సీ గ్రామంలో గిరిజనులకు విముక్తి కలిగే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయగలరని అశ్వరావుపేట ప్రజలు కోరుకుంటున్నారు.ఇట్టి విషయంపై అగ్రికల్చర్ ఏవో శివరాం ప్రసాద్ చరవాణి ద్వారా సమాచారం కోరగా బదిలీ నిమిత్తం అశ్వరావుపేట కి కొద్ది రోజుల క్రితమే రావడం జరిగిందని ఇట్టి విషయం తమ దృష్టికి రాలేదని షాపు ఉన్నది ఆంధ్ర కలిగి ఉండటం క్రిమి సమహార మందులు వినియోగించేది తెలంగాణ లోని అయినప్పటికీ చర్యలు తీసుకుంటామని ఇట్టి విషయాన్ని మా దృష్టికి తీసుకురావటం ప్రస్తుతం కాబట్టి కొంచెం సమయం పడుతుందని తెలపడం జరిగింది

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

కొంరం భీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 16, తెలంగాణ పత్రిక ప్రభుత్వం రైతు సంక్షేమం దృష్ట్యా జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎత్తకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం సీతానగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని, రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. తూకం, తేమ యంత్రాలను వినియోగించి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున సన్న రకం దాన్యం అధికంగా వచ్చే అవకాశం ఉందని, కొనుగోలు సమయంలో దాన్యాన్ని పరిశీలించాలని తెలిపారు. తేమ 17 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని, చెత్త, తాలు, మట్టి గడ్డలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో పాటించవలసిన నిబంధనలను రైతులకు అవగాహన కల్పించాలని



తెలిపారు. రైతులకు వరుస క్రమంలో టోకెన్లు జారీ చేయాలని, టోకెన్ల ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. తూకం పూర్తి అయిన వెంటనే ధాన్యాన్ని జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా తరలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రబ్బాని, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి మనోహర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసిల్దార్ కిరణ్ కుమార్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

కొంరంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 16,తెలంగాణ పత్రిక :ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఈద్గా కాలనీ లో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలోని ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశానికి సంబంధించి సేకరించి స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా



పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో భాగంగా నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కొరకు నిర్దేశించిన నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 3, 9, 15 వార్డులలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియ మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్లలోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలను పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోని ప్రతి అంశానికి సంబంధించి వివరాలు సేకరించాలని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని తెలిపారు. సర్వే



నిర్వహించే ప్రాంతంలో ముందు రోజు సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.